


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

అందని ద్రాక్ష పుల్లనన్నట్టు.. విజయసాయి వ్యాఖ్యలపై మండిపడ్డ షరీఫ్ 13

మోసాలు బయటపడతాయనే చంద్రబాబు సవాల్‌పై తోకముడిచిన జగన్: జవహర్ 15

పెళ్లికానుక పేరుతో జగన్‌రెడ్డి ఎన్నికల స్టంట్ - వంగలపూడి అనిత 15

**Voice of the leader**

ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలిసే జగన్ తన అనుచరులను రెచ్చగొడుతున్నారు. ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదం ప్రజల్ని భయపెట్టే చివరి ప్రయత్నమే మీడియాపై దాడి. కర్నూలులో ఈనాడు కార్యాలయంపై నీలిమూకల దాడి హేయం. ఏపీలో మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయి. పత్రికా స్వేచ్ఛకు ఎపుడు ప్రమాదం వాటిల్లినా ముందుండి పోరాడిన పార్టీ టీడీపీ. హింసాత్మక చర్యలకు మరో 50 రోజుల్లో ముగింపు పలుకుతాం.

- నారా చంద్రబాబునాయుడు

# ప్రతిధ్వనించిన ఉత్తరాంధ్ర

- అప్రతిహతంగా సాగిన లోకేష్ శంఖారావం
- 10 రోజులు.. 31 సెగ్మెంట్లు.. 1225 కి.మీ. యాత్ర
- వచ్చే ఎన్నికలపై క్యాడర్‌కు దిశా నిర్దేశం
- ఖాయంగా తెదేపాదే గెలుపన్న ధీమా
- పార్టీ క్యాడర్‌లో వెల్లివెరిసిన ఉత్సాహం
- ఉత్తరాంధ్రపై యువనేత హామీల వర్షం
- అడుగడుగునా నారా లోకేష్‌కు జన నీరాజనం
- వైసీపీ బాధితులనుంచి భారీఎత్తున అర్జీలు

2

యువనేత నారా లోకేష్ ఉత్తరాంధ్ర శంఖారావం యాత్ర అప్రతిహతంగా సాగింది. వైసీపీ అరాచక పాలనపై సమరశంఖం పూరించిన యువనేత -10రోజుల పర్యటనలో 31 అసెంబ్లీ నియోజకవరాల్లో 1225 కిలోమీటర్ల పర్యటన పూర్తి చేశారు. రోజుకు 3 నియోజకవర్గాలను కవర్ చేస్తూ సాగిన శంఖారావం సభలతో క్యాదర్‌లో ఉత్సాహం వెల్లువుకుతోంది. పార్టీ శ్రేణులతోపాటు జనసేన సైనికులను కలుపుకుని సాగించిన యాత్ర -ప్రత్యర్థుల గుండెల్లో గుబులుపుట్టించినట్టయ్యింది. తన ప్రసంగాల్లో వైసీపీ పాలనను దుమ్మెత్తిపోసిన లోకేష్ -సమయస్ఫూర్తిగా చెణుకులు వదులుతూ ఉత్తరాంధ్ర ప్రజలకు పర్తిగా ఆకట్టుకున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో అడుగడుగునా యువనేతకు జనం నీరాజనాలు పట్టారు. శంఖారావం సభా ప్రాంగణాల్లో భారీఎత్తున వైసీపీ బాధితులు యువనేతను కలిసి సమస్యలు చెప్పుకున్నారు. మరో రెండునెలల్లో రాబోయే ప్రజా ప్రభుత్వం అన్నివర్గాలకూ అండగా నిలుస్తుందని లోకేష్ భరోసానిచ్చారు. శంఖారావం సభలతో -మరో రెండునెలల్లో జరగనున్న ఎన్నికలను ఎదుర్కోవడంపై కేడర్‌కు దిశానిర్దేశం చేశారు. లోకేష్ పర్యటనతో తెదేపా, జనసేన శ్రేణులు సమరోత్సాహంతో కనిపిస్తున్నాయి.



38

## కౌంట్‌డౌన్ కామెంట్రీ



వైసీపీ పాలనా శ్వేతపత్రంపై చర్చకు సిద్ధమంటూ -అనూహ్యంగా చంద్రబాబు విసిరిన సవాల్ వైకాపాలో గుబులు రేపింది. విపక్ష నేత వేసిన యార్కర్‌కు -వైసీపీ వందిమాగధులు వణకుడు గొంతులు విప్పారు తప్ప, జగన్ మాత్రం మౌనమేదాల్చారు.

పోయినోళ్లు పోతున్నరు
పోయినోళ్లె వస్తున్నరు!
రాజకీయ పిల్లాటలో
కాలం వెళ్లదీస్తున్నరు!!

యే మంత్రం వేసినావొ
చెప్పరాదె.. జ.మో.రె!
చెత్తనంత పోగేసుట
నీకు భలే ఈజీ రే..!!

చమ్మక్కులు.. జిమ్మిక్కులు
భరించలేరు రాష్ట్రజనం
దుమ్ముదులిపి వదులుతారు
ఓటుతోటి.. నేటితరం..!!

కట్టింగులు.. ఫిట్టింగుల
స్పెషలిస్టువి జ.మో.రె
బాబు,పవను బలంముందు
వైసీపీ.. పరారే!!

-మహాదేవ

## పేదలు పస్తులుండకూడదనే..

### చంద్రబాబు అన్న క్యాంటీన్లు పెట్టారన్న భువనమ్మ

- అన్న క్యాంటీన్లు నిలిపేసి పేదవాడి పొట్ట కొట్టిన జగన్
- కుప్పంలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన భువనమ్మ

5



అండగా ఉంటాం, ఆదుకుంటాం

6

## బచ్చావి.. బాబుతో పోటీనా!?

8

## లక్ష కోట్లున్నా జగన్ పేదవాడే

9

## మా ముగ్గుర్నీ తిడితేనే వైసీపీలో టిక్కెట్లు

10

మాడుగుల, నర్సీపట్నం, పాయకరావుపేట శంఖారావం సభల్లో లోకేష్

# సందేహ సందోహం!!

ఒక్క సభతో 'సిద్ధం'గతి మారుతుందా?
జాకీలెన్నిపెట్టినా.. సినిమా అట్టర్ ఫ్లాపే

13

తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు

## మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డిపై హత్యాయత్నం

- ఐసీయూలో చికిత్స
- ఆరోగ్య పరిస్థితిపై చంద్రబాబు ఆరా

2

## ఓటమి ఖాయమని తేలడంతోనే దాడులు

- కర్నూలు ఈనాడు కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండించిన చంద్రబాబు
- కేంద్ర హోంమంత్రి, గవర్నర్‌లను ట్యాగ్ చేస్తూ ట్వీట్

14

చైతన్యరథం

# ప్రతిధ్వనించిన ఉత్తరాంధ్ర

- అప్రతిహతంగా సాగిన లోకేష్ శంఖారావం
- 10 రోజులు.. 31 సెగ్మెంట్లు.. 1225 కి.మీ. యాత్ర
- వచ్చే ఎన్నికలపై క్యాడర్‌కు దిశా నిర్దేశం
- ఖాయంగా తెదేపాదే గెలుపన్న ధీమా
- పార్టీ క్యాడర్‌లో వెల్లివెరిసిన ఉత్సాహం
- ఉత్తరాంధ్రపై యువనేత హామీల వర్షం
- అడుగడుగునా నారా లోకేష్‌కు జన నీరాజనం
- వైసీపీ బాధితులనుంచి భారీఎత్తున అర్జీలు



విశాఖపట్నం: రాష్ట్రంలో అరాచకపాలనను అంత మొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేప ట్టిన తొలివిడత శంఖారావం యాత్ర ఉత్తరాంధ్ర పార్టీ కేడర్‌లో నూతనోత్సాహాన్ని నింపింది. ఈ నెల 11వ తేదీన ఇచ్ఛాపురం నుంచి ప్రారంభమైన యాత్ర... ఉమ్మడి శ్రీకాకుళం,విజయనగరం, విశాఖపట్నం జిల్లా ల్లో 31 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 10 రోజులపాటు 1225 కి.మీ.లు నిర్విరామంగా సాగింది. ప్రతిరోజూ 3 అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం సభల్లో పాల్గొన్న యువనేత... 19వ తేదీన నాలుగు సభలకు హాజ రయ్యారు.రాబోయే ఎన్నికలకు పార్టీ కేడర్‌ను సంసిద్ధం చేయడంతోపాటు బాబు సూపర్-6 కార్య క్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై కేడర్‌కు దిశా నిర్దేశం చేస్తూ సాగిన శంఖారావం యాత్రకు జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. కేవలం పార్టీకే డర్‌లో మనోస్థయిర్యం నింపేందుకు ఉద్దేశించిన సభల వద్దకు ప్రతిరోజూ వివిధ వర్గాల ప్రజలు తరలివచ్చి జగన్ రాక్షసపాలనలో తాముపడు తున్న అవస్థలపై పెద్దఎత్తున వినతిపత్రాలు సమర్పిం చారు. మరో రెండు నెలలు ఓపికపడితే రాబోయే ప్రజా ప్రభుత్వం అన్నివర్గాలకు న్యాయం చేస్తుందంటూ లోకేష్ భరోసా ఇచ్చారు.ఆయా నియోజకవర్గాల్లో అధి కారపార్టీ శాసనసభ్యులు చేసిన అవినీతి, అక్రమాలపై ఆధారాలతో సహా తూర్పా రబడుతూ యువనేత చేసిన ప్రసంగాలకు పెద్దఎత్తున స్పందన లభించింది. నియో జకవర్గాల్లో నెలకొన్న సమ స్యలపై లోతైన అధ్యయనం చేసిన లోకేష్ తాము అధికారంలోకి వచ్చాక ఏం చేయ బోతున్నామో సభాముఖంగా తెలియజేశారు. ఉత్సా హంగా సాగిన యువనేత శంఖారావం యాత్రతో ఉత్త రాంధ్ర పార్టీ కేడర్‌లో జోష్ నెలకొంది.

### కీలక సమస్యలపై విస్పష్టమైన ప్రకటన

ఉత్తరాంధ్రలో శంఖారావం సందర్భంగా పలుకీలక మైన సమస్యలపై యువనేత లోకేష్ విస్పష్టమైన ప్రక టన చేశారు. ముఖ్యంగా తెలుగుప్రజల ఆత్మగౌరవంతో ముడిపడివున్న ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కును ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ చేయనీయబోమని తెలిపారు. అవరమైతే రాష్ట్రప్రభుత్వమే స్టీల్ ప్లాంట్ కొనుగోలు చేస్తుందని చెప్పి ఉద్యోగులు, కార్మికుల్లో మనోధైర్యాన్ని కలిగించారు. విశాఖపట్నాన్ని హైదరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేస్తామని, ఇందుకు అవసరమైన ప్రణాళికలు తమవద్ద ఉన్నాయని చెప్పారు. అదేవిధంగా విశాఖ రుషికొండపై రూ. 500 కోట్లతో జగన్మోహన్ రెడ్డి కట్టుకున్న ప్యాలెస్‌ను ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజోపయోగ కార్యక్రమాలకు వినియోగిస్తామని సంచలనాత్మక ప్రకటన చేశారు. భోగాపురం ఎయిర్ పోర్టును పూర్తిచేస్తామన్నారు. ఉత్త రాంధ్రలో 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సుజల స్రవంతిని అధికారంలోకి వచ్చాక పూర్తిచేస్తా మని తెలిపారు. గోస్తనీ-చంపావతి నదుల అనుసంధా నం, రామతీర్థసాగర్, తోటపల్లి కాల్వల ఆధునీకరణ పనులు చేపడతామని చెప్పారు. పెందుర్తి నియోజక వర్గంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పంచగ్రామాల సమస్యను అధికారంలోకి వచ్చాక పరిష్కరిస్తామన్నారు. కీలకమైన సమస్యల పరిష్కార మార్గాలపై యువనేత లోకేష్ తమ అంతరంగాన్ని ఆవిష్కరించారు.

### వైసీపీ బాధిత ప్రజలకు భరోసా

జగన్మోహన్ రెడ్డి పాలనలో తీవ్రంగా నష్టపోయిన వివిధవర్గాల ప్రజలకు యువనేత లోకేష్ నేనున్నానని భరోసా ఇచ్చారు. జగన్మోసానికి బలైన డీఎస్సీ అభ్యర్థు లు యువనేత లోకేష్‌ను కలిసి తమ గోడు విన్పించారు. రెండునెలల్లో రాబోయే ప్రజాప్రభుత్వం ప్రతిఏటా జాబ్ క్యాలెండర్, డీఎస్సీ నిర్వహించడంతో పాటు అవసరైతే వయోపరిమితిని కూడా సడలించి న్యాయం చేస్తుందని భరోసా ఇచ్చారు.అడ్డగోలు పన్నులతో కుదేలైన రవాణా రంగాన్ని ఆదుకునే విషయంలో కూడా విస్పష్టమైన ప్రకటన చేశారు. దేశం మొత్తమ్మీద తక్కువ పన్నులు ఉండే విధంగా రవాణారంగ పన్నుల విధానాన్ని సవరిస్తామని చెప్పారు. గోపాలమిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలని జగన్ ప్రభుత్వంలో ఉద్యోగాలు కోల్పోయిన బాధితులు విన్నవించారు. రాష్ట్రంలో 40 వేల మందికి పైగా ఉన్న ఆర్ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆర్ఎంపీ డాక్టర్లు కోరారు. ఎక్స్ సర్వీస్ మెన్లను అన్ని విధాలుగా ఆదుకోవాలని మాజీ సైనికులు వినతిపత్రం ఇవ్వగా, మాజీ సైనికులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని యువనేత లోకేష్ హామీ ఇచ్చారు.

### పనిచేసే కార్యకర్తలకు కొండంత అండ

గత నాలుగేళ్ల పది నెలల జగన్మోహన్‌రెడ్డి అరా చక పాలనలో తాముపడిన ఇబ్బందులను నాయకు లు, కార్యకర్తలు యువనేతకు చెప్పుకున్నారు. మరో రెండునెలల్లో రాబోయే ప్రజాప్రభుత్వంలో పార్టీ కేడర్ ను వేధించిన ఏ ఒక్కరినీ వదిలేదని చెప్పడంతో పాటు ఆయా నియోజకవర్గాల్లో ఇబ్బందిపెట్టిన వారి పేర్లను రెడ్‌బుక్‌లో లోకేష్ రాసుకున్నారు.కార్యకర్తలు పార్టీ కార్యాలయాల చుట్టూ, తన చుట్టూ కాకుండా ప్రజల వద్దకు వెళ్లాలని, అటువంటి వారిని తానే వెదుక్కుంటూ వస్తానని చెప్పడంతో పాటు బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాల్లో మెరుగైన పనితీరు కనబర్చిన వారికి ప్రశంసా పత్రాలు అందజేసి భుజం తట్టారు.

ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను పలువురు కార్యకర్తలు వ్యక్తిగతంగా యువనేతకు చెప్పుకున్నారు. శంఖా రావం కేవలం పార్టీకేడర్‌ను చైతన్యవంతం చేయడానికి ఉద్దేశించిన కార్యక్రమమైనప్పటికీ ప్రతిరోజూ ఆయా సభా ప్రాంగణాలకు వద్దకు చేరుకున్న అభిమానులు పెద్దఎత్తున ఫోటోలు దిగేందుకు పోటీపడటం లోకేష్‌పై ప్రజల్లో నెలకొన్న క్రేజ్‌కు అద్దం పడుతోంది.

# పరాకాష్టకు జగన్‌రెడ్డి అరాచకం

- ఈనాడు కార్యాలయంపై దాడి దుర్మార్గం
- వైసీపీ పాలనలో పత్రికా స్వేచ్ఛకు సమాధి
- విలేకరులపై దాడులు, దౌర్జన్యాలు నిత్యకృత్యం
- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



అమరావతి: రాష్ట్రంలో జగన్‌రెడ్డి అరాచకం పరాకాష్టకు చేరిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్నూలులో ఈనాడు కార్యాలయంపై దాడిని అచ్చెన్నాయుడు తీవ్రంగా ఖండించారు. వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛకు సమాధి కట్టారని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. సామాన్య పౌరుల నుంచి జర్నలిస్టుల వరకు ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలను ప్రశ్నించడానికి వీలు లేదు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు, దాడులు, దౌర్జన్యాలతో వేధింపులకు పాల్పడుతున్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తనలోని అరాచకాన్ని తన పెంపుడు కుక్కలకు అంటించి వారిని పిచ్చి కుక్కలుగా మార్చి రోడ్లపైకి వదులుతున్నాడు. జగన్ మోహన్ రెడ్డి అరాచకాలు, అక్రమాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న పత్రికా విలేకరులపై, సంస్థలపై దాడులు చేసే నీచ సంస్కృతిని జగన్‌రెడ్డి అనుసరిస్తున్నాడు. నిజాన్ని నిప్పులా ప్రజలకు తెలియజేస్తున్న మీడియా కార్యాలయంపై దాడి జరిగిందంటే ప్రజాస్వామ్యంపై జరిగినట్లే. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఎంతవాడిపైనైనా దాడి చేయడమే అధికార పార్టీ అనుసరిస్తున్న మార్గం. ప్రముఖ పత్రికా కార్యాలయంపై దాడి జరిగిందంటే రాష్ట్రంలో సామాన్య ప్రజలకు ఏం రక్షణ ఉంటుంది. దాడి జరుగుతున్నప్పుడు పోలీసు వ్యవస్థ ఏం చేస్తోంది? జగన్‌రెడ్డి చేస్తున్న అరాచకాలకు అంతకంతకు వడ్డీతో సహా బదులు చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. పత్రికా కార్యాలయంపై దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

### మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై హత్యాయత్నం దుర్మార్గం

**- ఖండించిన అచ్చెన్నాయుడు**

అమరావతి: తెలుగు రైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డిపై హత్యాయత్నం బాధాకరం, దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈ ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. వైసీపీ పాలనలో శాంతిభద్రతలు అదుపుతప్పాయి. ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలి. మర్రెడ్డిపై హత్యాయత్నం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డిపై

# హత్యాయత్నం

- ఐసీయూలో చికిత్స
- ఆరోగ్య పరిస్థితిపై చంద్రబాబు ఆరా



ఒంగోలు: తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డిపై ప్రకాశం జిల్లా ఒంగోలులో హత్యాయత్నం జరిగింది. తీవ్రంగా గాయపడిన అయనను ఒంగోలులోని రమేష్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. జయరాం సెంటర్ లోని జిమ్స్ ఆసుపత్రిలో డాక్టర్ రామచంద్రారెడ్డితో ఆర్థిక లావాదేవీలపై చర్చిస్తుండగా.. అయన అనుచరులు ఒక్కసారిగా శ్రీనివాస్‌రెడ్డిపై దాడికి దిగారు. కత్తులతో దాడి చేయడంతో శ్రీనివాసరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం అయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్టు తెలుస్తోంది. చర్చల కోసం పిలిచి పథకం ప్రకారం దాడిచేసినట్టు అనుమానిస్తున్నారు. మర్రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై టీడీపీ అధినేత చంద్రబాబు ఆరాతీశారు. ఘటనకు సంబంధించి వివరాలు తెలుసుకున్నారు.

### ఆటవిక పాలనలో మీడియాపై కాలకేయ సైన్యం దాడులు

**- ఈనాడు కార్యాలయంపై దాడిని ఖండించిన లోకేష్**

అమరావతి: సైకో జగన్ కాలకేయ సైన్యం మీడియా లక్ష్యంగా దాడులకు తెగబడుతోందని టీడీపీ జాతీయ ప్రధా న కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా రాప్తాడు సభలో ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్‌ని అంతం చేయడానికి ప్రయ త్నించారు. ఇప్పుడు ఏకంగా ఈనాడు కర్నూలు కార్యాలయంపైకి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి వైకాపా రౌడీమూకల్ని వదిలాడని ఒక ప్రకటనలో లోకేష్ మండిపడ్డారు. నిష్పాక్షిక సమాచారం అందించే ఈనాడు వంటి అగ్రశ్రేణి దినపత్రిక కార్యాలయంపై వైకాపా దాడులకు తెగబడడం రాష్ట్రంలో పరాకాష్టకు చేరిన ఆటవిక పాలనకి నిదర్శనం. ప్రజాస్వామ్యానికి మూలస్తంభంలాంటి మీడియాపై సైకో జగన్ ఫ్యాక్షన్ దాడుల్ని లోకేష్ తీవ్రంగా ఖండించారు.

## సంపాదకీయం

# నీరుగారిన హక్కు..!!

విశాఖ ఉక్కు. ఆంధ్రుల హక్కు ఆ నినాదమే ఓ పోరాటం. పరిశ్రమ ప్రయివేటీకరణతో -పోరాట ప్రభ క్రమంగా మసకబారుతుంది. తన నిర్ణయం మీద ఉక్కుపట్టుతోవున్న కేంద్రం -రాష్ట్ర సర్కారు ఇచ్చిన అలుసుతో.. ప్రయివేటీకరణను వేగవంతం చేసింది. నిజానికి ఉక్కు పోరాటం వెనుక -32మంది ప్రాణాల బలిదానముంది. 52మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎంపీల రాజీనామా తెగింపుంది. 68 గ్రామాల ప్రజలు.. 20 వేల ఎకరాలను వదులుకున్న త్యాగముంది. ఉక్కు ఉత్పత్తిని పెంచేందుకు ప్రాణాలు ఫణంగా పెట్టిన కార్మికుల కష్టముంది. ఆనాడు -కేంద్రం 5వేల కోట్ల పెట్టుబడి పెడితే.. ఈరోజు 3 లక్షల కోట్లకు చేరిన ఎదుగుదలుంది. ఏళ్ల తరబడి పరిశ్రమ కార్మికులు, పరిసరాల ప్రజల అకుంఠిత దీక్షా పోరాటముంది. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీగా ఏర్పడి 1100 రోజులుగా ఉద్యమాన్ని సాగిస్తున్న పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులు, ఆఫీసర్ల ఐక్యతుంది. ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచిన రాజకీయ పార్టీలు, ప్రజలు, వివిధ సంఘాల మద్దతుంది. ఇన్నివుండీ -అధికార వైసీపీ కపట నాటకానికి 'ఉక్కు-హక్కు' బలైపోతుంది. అందుకు -విశాఖ ఉక్కును ప్రవేటుపరంకాకుండా అడ్డుకోవాలన్న చిత్తశుద్ధి సర్కారుకు లేకపోవడమే. తాజాగా -విశాఖ నడిబొడ్డునున్న అత్యంత విలువైన స్థలాలను ప్లాట్లుగా విభజించి రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ బ్రోచర్లు విడుదల చేసింది. పరిశ్రమకు ప్రత్యేకంగా గనులు కేటాయించి, ఆర్థిక భరోసా కల్పించి కష్టాలనుంచి కాపాడవచ్చు. సెయిల్‌లో విలీనం మరో పరిష్కారం. అయినా -కేంద్రం ఆ నిర్ణయం చెయ్యకుండా.. ఆస్తుల అమ్మకానికే సిద్ధమవుతుంది.

ఇరవై ఐదుమంది ఎంపీలనిస్తే కేంద్రం మెడలు వంచుతానని బీరాలు పలికిన జగన్, ఉక్కు విషయంలో కేంద్రంపై ఒక్కసారీ వత్తిడి తేలేదు. కేంద్రాన్ని గట్టిగా నిలదీయడానికి సొంత అవసరాలు, కేసులు అడ్డొచ్చాయనుకుంటే.. కనీసం రాష్ట్ర తరఫున చేయాల్సిన సాయమూ లేదు. కేంద్ర ఉక్కు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలోని ఎన్ఎండీసీ పదేళ్ల కిందట జగదల్‌పూర్ దగ్గర నిర్మించిన నార్ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు అడుగులేసింది. ఎన్నికల సమయంలో ప్రైవేటీకరణపై తీవ్ర వ్యతిరేకత రావడంతో కేంద్రం వెనక్కి తగ్గక తప్పలేదు. ఛత్తీస్‌ఘడ్ పర్యటనలో హోంమంత్రి అమిత్ షా -నగర్ నార్ స్టీల్ ప్లాంట్ ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరించేది లేదని, దీనిపై హక్కులు గిరిజనులవేనని ప్రకటించారు. తమిళనాడులో సేలం స్టెయిన్ లెస్ స్టీలును అమ్మేయాలని 2002లో కేంద్రం నిర్ణయించింది. తమిళనాడు పాలక, ప్రతిపక్షాలు ముక్తకంఠంతో వ్యతిరేకించడంతో -సేలం కర్మాగారం ప్రభుత్వ రంగంలోనే ఉంది. పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్ ఎల్లాయ్ స్టీల్ కర్మాగారం మూసివేతకూ ఉక్కు శాఖ నిర్ణయిస్తే -తృణమూల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. కేంద్రం తన ప్రయత్నాన్ని విరమించుకోక తప్పలేదు. ఇటీవల మోక్షగుండం విశ్వేశ్వరయ్య భద్రావతి ఉక్కు కర్మాగారం మూసివేతకూ సెయిల్ బోర్డు నిర్ణయించినా, కన్నడిగుల వ్యతిరేకతతో -పెండింగ్‌లో పడింది. గతంలో రెండుసార్లు విశాఖ ఉక్కు గడ్డు పరిస్థితి ఎదుర్కొన్నప్పుడు, అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం, ఎంపీలు అన్ని పార్టీల నేతలతో, కార్మిక సంఘాలతో కలిసి అఖిలపక్షంగా అప్పటి ప్రధానులను కలిసి ఆదుకోవడం ఇక్కడ ప్రస్తావనార్హం. ఇప్పుడు కూడా జగన్ ప్రభుత్వం విశాఖ ఉక్కును అమ్మడానికి వీల్లేదని గట్టి వత్తిడితెస్తే -కేంద్రం వెనక్కితగ్గే అవకాశం లేకపోలేదు. కానీ ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తే, ఉక్కు హక్కును కాలరాయడానికి కేంద్రంకంటే రాష్ట్రమే ఎక్కువ ఉత్సాహం చూపుతున్నట్టుంది. ఫ్యాక్టరీ ఆధీనంలోని ఏడు వేల ఎకరాలను ప్లాట్లుగా అభివృద్ధి చేసి అమ్మేస్తే సమస్య పరిష్కారమవుతుందని చిట్కా చెప్పింది జగన్‌రెడ్డే. స్టీలు అండ్ కోల్ పార్లమెంటరీ కమిటీలో ప్రస్తుతం ఇద్దరు వైకాపా ఎంపీలున్నా.. ప్లాంటును సందర్శించ లేదు. ముడిసరకు సరఫరాలో అడ్డంకులపైనా పరిష్కారానికి చొరవ చూపలేదు. ప్లాంట్‌నుంచి నెలకు రూ.500 కోట్లు చొప్పున రూ.2 వేల కోట్లు ఆర్థిక సాయమందించి, ప్రభుత్వ పథకాలకు అవసరమైన ఉక్కు తీసుకోమన్న వినతులనూ పట్టించుకున్న పాపాన పోలేదు. అధికారంలోకి రాగానే పరిశ్రమకు అవసరమైన ముడిసరకు విషయంలో ఒడిశా, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని పాదయాత్ర సమయంలో జగన్‌రెడ్డి హామీ ఇచ్చారు. పార్టీ అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు ఆ దిశగా ఒక్క అడుగూ పడలేదు. జీవీఎంసీ ఎన్నికల సమయంలో ఎంపీ విజయసాయిరెడ్డి ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ స్టీల్ ప్లాంట్ గేటు వరకు పాదయాత్ర చేయడం తప్ప రాష్ట్రం నుంచి వీసమెత్తు స్పందన లేదు. రాష్ట్ర ప్రభుత్వ బలహీనతను ఆసరా చేసుకొని కేంద్రం అటు రాష్ట్రంతోనూ, ఇటు ఆంధ్రుల హక్కుతోనూ ఆటలాడుతోందన్నది కాదనలేని వాస్తవం.

## మాటకు మాట



**పవన్ కల్యాణ్**
**ఆటలో అరటిపండు: అంబటి రాంబాబు**



నాలోజులాగు, గొంతులో పచ్చి వెలక్కాయవుతాడు. అయినా టైంసెన్స్‌లేని కామెడీ పీస్‌వి. నువ్వుకూడా హీరోలమీద సెటైర్లు వేసెయ్యడమే! తలకిందులుగా తపస్సు చేసినా పగటి వేషగాడ్ని దాటి ముందుకెళ్లలేవు. ఐటెమ్ రాజా నీకెందుకు చెప్పు పెద్ద పెద్ద మాటలు, నూట్‌కాని సవాళ్లూను. నువ్వు వాగుతూనే ఉంటావ్.. జనాన్ని వాయిస్తూనే ఉంటావ్. అందుకే రివర్స్‌లో కామ్'బాబు అని ముద్దుగా పిలుచుకుంటునట్టున్నారు. పార్టీకి పనీ, పాలనా ఎలాగూ లేదు కనుక, రికామీలందరినీ ఎంటర్‌టైన్ చేసే రెస్పాన్సిబిలిటీ నీకిచ్చార్టగా. 'సరదా'గా అది చూసుకో. జలవనరులకు నువ్వు చేసేదేమీ లేదుగానీ, సోకుల శాఖ, ఇస్త్రీ శాఖలాంటివేవైనా మీ బాసుని ఏర్పాటు చేయమని.. అక్కడకు షిఫ్ట్ అయిపో. ఈమధ్య గుక్కతిప్పకుండా మాట్లాడటం, పద్యాల పాడటంలాంటి కొత్త పాఠాలు, పాటవాలు ప్రాక్టీస్ చేస్తున్నావటగా. ఫర్లేదు, ఎన్నికలైన తరువాత పిట్టలదొర వేషానికి పార్ట్ టైమర్‌గా వెళ్లొచ్చు!

# నేతలే స్మగ్లర్లయితే..!

**శేషాచలం అడవులకే ప్రత్యేకమైన ఎర్ర చందనం రాష్ట్ర సరిహద్దులు దాటేస్తోంది. ఈ అడవుల్లో 2.5 లక్షల హెక్టార్లలో ఎర్రచందనం విస్తరించి ఉన్నాయి. కడప, చిత్తూరు జిల్లాలలో 90శాతముంటే, నెల్లూరు, కర్నూలు జిల్లా అహోబిలం పరిసర అడవుల్లో పదిశాతం ఉన్నాయి. ఈ ఎర్రచందనం చెట్లను టీడీపీ ప్రభుత్వ హయాంలో కంటికి రెప్పలా కాపాడితే నేడు కంటికి కనిపించకుండా వైసీపీ నేతలు దోచేస్తున్నారు. అడ్డొచ్చిన వారిని అంతమొందిస్తున్నారు.**



అన్నమయ్య జిల్లా కేవీ పల్లి మండలంలో గుండ్రేవారి పల్లి దగ్గర తనిఖీలు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ గణేష్‌ని స్మగ్లర్లు కారుతో గుద్ది చంపారు. వైసీపీ నేతల అక్రమాలకు ఎవరడ్డొచ్చినా.. విచక్షణారహితంగా చంపేస్తున్నారు. మాఫియాకు అడ్డొచ్చిన పోలీసుల్నే చంపేస్తున్నారంటే ఇక వీళ్ల మాఫియాను అడ్డుకునేదెవరు? ప్రకృతి సంపదకు, ప్రజల ఆస్తులకు రక్షణేది? సీఎం జగన్ రెడ్డి అండతోనే వైసీపీ నేతలు పట్టపగలే ఇంతటి నేరాలు, ఘోరాలకు పాల్పడుతున్నారు.

చిత్తూరు శాసనసభ నియోజకవర్గ వైకాపా అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయానందరెడ్డి పేరు మోసిన ఎర్రచందనం స్మగ్లర్. సాధారణ కారు డ్రైవర్‌గా జీవితాన్ని ప్రారంభించి ఎర్రచందనం స్మగ్లింగ్ ద్వారా తక్కువ కాలంలోనే రూ.వందల కోట్లకు పడగెత్తారు. ఆ అక్రమార్జనను అడ్డం పెట్టుకుని రాజకీయ నాయకుడిగా అవతారమెత్తారు. ఈయనపై అనేక స్మగ్లింగ్ కేసులున్నాయి. 2014లో అప్పటి ప్రభుత్వం పీడీ యాక్ట్ ప్రయోగించటంతో కొన్నాళ్ల పాటు జైల్లో గడిపారు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో కొంతమంది వైకాపా అభ్యర్థులకు ఈయనే పెట్టుబడి పెట్టారన్న లేకపోలేదు. వైకాపా అధికారం చేపట్టిన వెంటనే విజయానందరెడ్డికి ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పదవి కట్టబెట్టింది. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డికి అత్యంత సన్నిహితుడు. అధికారం చేతుల్లో ఉండటంతో తన అనుచరుల ద్వారా అడ్డూ అదుపూ లేకుండా స్మగ్లింగ్ నడిపిస్తున్నారన్న తీవ్ర ఆరోపణలున్నాయి. తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండల వైకాపా జెడ్పీటీసీ భర్త మహేంద్రరెడ్డి వైకాపాలో క్రియాశీలకంగా ఉన్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ప్రధాన అనుచరుడు. ఎర్రచందనం స్మగ్లింగ్‌కి సంబంధించి ఈయనపై పలు కేసులున్నాయి. పీలేరులో ఎర్రచందనం దుంగల్ని తరలిస్తూ పట్టుబడ్డారు. చీకంపల్లి నాగేశ్వరరెడ్డి పేరుమోసిన ఎర్రచందనం స్మగ్లర్. మైదుకూరు నియోజకవర్గంలో వైకాపా ముఖ్య నాయకుడిగా వ్యవహరిస్తున్నారు. వైకాపా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు. బ్రహ్మంగారి మఠం మండల పరిషత్ అధ్యక్షుడు వీరనారాయణరెడ్డికి సోదరుడు. గత ప్రభుత్వ హయాంలో ఈయనపై పీడీ యాక్ట్ తెరిచారు. వైకాపా అధికారంలోకి వచ్చాక ఈయన స్మగ్లింగ్ దందా మరింత పెరిగింది. ఎర్రచందనం స్మగ్లింగ్ ద్వారా రూ.వందల కోట్లు ఆర్జించారు. పీలేరు నియోజకవర్గం కంభంవారిపల్లె మండల వైకాపా జెడ్పీటీసీ భర్త గజ్జల శ్రీనివాసరెడ్డి పేరుమోసిన ఎర్రచందనం స్మగ్లర్. గత ప్రభుత్వ హయాంలో ఈయనపై పీడీ యాక్ట్ తెరిచారు. వైకాపా అధికారం చేపట్టాక ఎర్రచందనం స్మగ్లింగ్ దందా మరింత పెంచారు. వీరే కాదు.. ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాల పరిధిలో పలువురు వైకాపా నాయకులు గత నాలుగున్నరేళ్లలో ఎర్రచందనం స్మగ్లింగ్ కార్యకలాపాలు విస్తృతం చేశారు. గతంలో చిన్నాచితకా స్మగ్లర్లుగా ఉన్నవారు సైతం వైకాపా అధికారం చేపట్టాక బడా స్మగ్లర్లయ్యారు. స్మగ్లింగ్ ద్వారా సంపాదించిన డబ్బుతో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులుగా కొందరు మారితే -మరికొందరు నామినేటెడ్ పదవులు దక్కించుకున్నారు. వీరికి "పెద్ద" నాయకుల అండదండలు తోడవ్వటంతో పట్టపగ్గాలేవు. పోలీసులు, ఆటవీ, ఇతర శాఖల అధికారులు, సిబ్బందిని తమ కనుసన్నల్లో పెట్టుకుని నిత్యం వేల టన్నుల ఎర్రచందనం దుంగల్ని తరలించుకెళ్లిపోతున్నారు. గతంలో తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాలనుంచి వచ్చి ఇక్కడ స్మగ్లింగ్ చేసేవారు. ఇప్పుడు స్థానిక నాయకులే బడా స్మగ్లర్లుగా మారి దోచుకుంటున్నారు.

టీడీపీ హయాంలో స్మగ్లర్లపై ఉక్కుపాదం:

టీడీపీ హయాంలో ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కు పాదం మోపారు. 2002-2019 మధ్య కాలంలో ఎర్రచందనం స్మగ్లర్లపై 16,300 కేసులు నమోదు అవ్వగా ఇందులో అధికశాతం తెలుగుదేశం ప్రభుత్వాల హయాంలో నమోదైనవే. దీన్ని బట్టి ఎర్రచందనం దొంగలపై టీడీపీ ప్రభుత్వం ఎంతలా ఉక్కుపాదం మోపిందో అర్థం చేసుకోవచ్చు. గత ప్రభుత్వంలో 12,863 మెట్రిక్ టన్నుల కలప, 7220 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. అలాగే 18,703 మందిని అరెస్టు చేయడంతో పాటు 40 మందిపై పీడీ యాక్ట్ ప్రయోగించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో స్మగ్లింగ్ నివారణకు 84 బేస్ క్యాంపులు, 37 మెరుపు దళాలు, 51 చెక్‌పోస్టులు, 12 సాయుధ దళాలు, 2 జాగిలాల దళాలను ఏర్పాటు చేయడం జరిగింది. అడవుల్లో స్మగ్లర్లు, మేస్త్రీలు, కూలీలను అడ్డుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని అటవీ భద్రత, గోడౌన్ల రక్షణ చర్యలు తీసుకున్నారు. జీపీఎస్ పరికరాల ద్వారా శేషాచలం అడవులలో సమస్యాత్మక ప్రదేశాలపై నిఘా పెట్టారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం గల సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. స్మగ్లర్ల వివరాలను కంప్యూటర్లలో నిక్షిప్తం చేశారు. సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ వ్యవస్థను నెలకొల్పారు. అటవీశాఖ ఆధ్వర్యంలో ఉన్న వీటి పర్యవేక్షణను ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ పరిధిలోకి తెచ్చారు. అదనపు బలగాలను రప్పించడం, సాయుధ బలగాలను మోహరించడం, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కు అనుసంధానం చేశారు. క్షేత్రస్థాయిలో అనుభవం ఉన్న అటవీ సిబ్బందిని ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ నిఘా బృందాలలో భాగస్వాములను చేశారు. కానీ నేడు అధికార పార్టీ అండదండలతో వైసీపీ నేతలు అడవుల్ని ఖాళీ చేస్తున్నారు. ఎర్రచందనం డబ్బులను పెట్టుబడిగా పెట్టి వచ్చే ఎన్నికల్లో గెలవాలని వైసీపీ ప్రయత్నిస్తోంది. రాష్ట్ర భవిష్యత్ కోసం ఎర్రచందనం దొంగల్ని తరిమికొట్టి వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారు.

-ప్రకాష్

**కడప, చిత్తూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాల్లోని వైసీపీ నేతలు ఎర్ర చందనం స్మగ్లింగ్‌తో వేల కోట్లు దోచుకుంటున్నారు. సీఎం జగన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి అండదండలతో ఎర్రచందనం మాఫియా రెచ్చిపోతోంది. మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిదున్ రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి బాస్కర్ రెడ్డి కనుసన్నల్లో చిత్తూరు జిల్లా శేషాచలం అడవుల్లో ఎర్రచందనాన్ని సముద్ర మార్గాన విదేశాలకు తరలిస్తున్నారు. ఎర్రచందనం స్మగ్లర్లకు, వైకాపాకు మధ్య గాఢమైన బంధం పెనవేసుకుంది. వారే అక్కడ వైకాపాకు చోదకశక్తులు. అంగ, అర్థ బలం మొదలు అన్ని రకాల వనరులు సమకూర్చేదీ వారే. వైకాపా తరపున ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాల్లోని పలు శాసనసభ నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎర్రచందనం స్మగ్లింగ్ సొమ్మే ఇంధనం.**

### బెంగళూరు విమానాశ్రయంలో

# భువనేశ్వరికి ఘనస్వాగతం

కుప్పం వెళ్లేందుకు బెంగళూరు విమానా శ్రయానికి చేరుకున్న భువనేశ్వరికి మంగళవారం పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, పంచుమర్తి అనురాధ, చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి పులివర్తి నాని ఆధ్వర్యంలో భువనేశ్వరికి ఘనస్వాగతం లభించింది. అక్కడి నుండి రోడ్డు మార్గంలో భువనేశ్వరి కుప్పం బయలుదేరారు.



# నంది గోశాలను సందర్శించిన భువనేశ్వరి

కర్ణాటక రాష్ట్రం, కోలార్ జిల్లా బేట రాయణహళ్లి గ్రామంలో నంది గోశాలను టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరి మంగళవారం సందర్శించారు. బెంగళూరు నుంచి కుప్పం వస్తున్న భువనేశ్వరి మార్గమధ్యంలో బేటరాయణ హళ్లి గ్రామంలోని గోశాలను సందర్శించి, అక్కడి గోమాతలకు పూజలు, సేవలు చేశారు. గోశాల నిర్వహణపై నిర్వాహకు లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గోమాతలకు అందుతున్న ఆహారం, సౌక ర్యాలను అడిగి తెలుసుకున్నారు. గోవులకు సేవ చేస్తున్న నిర్వాహకులను భువనేశ్వరి అభినందించారు.





# కుక్క కాటు... చెప్పు దెబ్బ

**నీలివార్త**

## జగన్‌కు సవాలు విసిరే అర్హత నీకు ఎక్కడిది?: సజ్జల

- సాక్షి వార్త



## నిప్పులాంటి నిజం

- తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని లక్షల కోట్ల ప్రజాధానాన్ని దోచుకుని 16 నెలలు పాటు జైల్లో చిప్పకూడు తిన్న జగన్ లాంటి ఆర్థిక ఉగ్రవాదికి చంద్రబాబే కాదు... రాష్ట్రంలోని ఐదు కోట్ల ప్రజలకు సవాల్ విసిరే అర్హత ఉందన్న సంగతి తాడేపల్లి ప్యాలెస్ బంట్రోత్ సజ్జల తెలుసుకోవాలి. వేల మంది పోలీసుల మధ్యలో, పరదాల చాటున ప్రజల్లోకి వచ్చి అబద్దాల ప్రసంగాలు చేయడం కాదు... సూటీగా ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పి మీ అర్హత ఏంటో నిరూపించుకోవాలి.
- మద్య నిషేధం చేసి ఓట్లు అడుగుతానని, వారంలో సిపిఎస్ రద్దు చేస్తామని, విద్యుత్ ఛార్జీలు పెంచనని, అంగన్వాడీలకు తెలంగాణ రాష్ట్రానికన్నా రూ.1,000 అదనంగా ఇస్తానని, జాబ్ క్యాలెండర్ ద్వారా 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని, కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా తెస్తానని, రాజధానిగా అమరావతిని మార్చమని, పోలవరం నిర్మాణం పూర్తి చేస్తామని, ధరలు అదుపులో పెడతామని, ఇద్దర బిడ్డలకు అమ్మఒడి ఇస్తామని ఇలా జగన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో 85% అమలు చేయకుండా మాట తప్పి మడమ తిప్పిదమే కాకుండా 99% హామీలు అమలు చేశామని జగన్‌రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నాడు.
- సంక్షేమంపై జగన్ రెడ్డి చెప్పేవి పచ్చి అబద్దాలే. రూ.10 ఇచ్చి వంద కొట్టేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాడు. వాహనమిత్రకు రూ.10 వేలు ఇచ్చి, రెండో వైపు పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచి, గ్రీన్ టాక్స్, పోలీస్ జరిమానాలు,మద్యం రేట్లు పెంచి డ్రైవర్ నుండి ఏడాదికి లక్ష కొట్టేస్తున్నారు. ధరలు,పన్నులు, ఛార్జీలు, అప్పులు పెంచి ఒక్కో కుటుంబంపై రూ.8లక్షల భారం మోపారు. డీబీటీ ద్వారా ఇచ్చానం టున్న రూ.2.50 లక్షల కోట్లు సరే, తెచ్చిన రూ.12లక్షల కోట్ల అప్పులు ఎటుపోయాయి? పన్నులు పెంచిన ఛార్జీల నుండి వచ్చిన లక్షల కోట్లు ఎవరు మింగారు?
- 2004లో హైదరాబాద్లో ఉన్న ఇల్లు అమ్ముకొనే స్థితిలో ఉన్న జగన్ రెడ్డి నేడు రూ.6 లక్షల కోట్ల ఆస్తులకు అధిపతి ఎలా అయ్యాడు? ఆ విద్య ఏంటో పేదలకు కూడా చెబితే వారి జీవితాలు కూడా బాగుపడతాయి కదా? 50 కంపెనీలు, 5 ప్యాలెస్లు, వేలాది ఎకరాలు, సాక్షి మీడియా ఎలా వచ్చాయి? పేరుగాంచిన ఇతర సిమెంటు కంపెనీల కన్నా భారతి సిమెంట్స్ కు వందల రెట్ల లాభాలు ఎలా వచ్చాయి.? పేరు ప్రతిష్ఠలు కలిగిన ఇతర పత్రికల కన్నా సాక్షి మీడియాకు అధిక లాభాలు ఎలా వచ్చాయి.? అధికార దుర్వినియోగం, ప్రజాధనం లూటీ వల్ల కాదా ఈ లాభాలు.?
- నాసిరకం మద్యం అమ్మకాల ద్వారా రూ.2లక్షల కోట్ల పేదల సంపాదనను కొల్లగొట్టారు. నాసిరకం మద్యం వలన 35 లక్షల మంది ఆరోగ్యాన్ని పాడు చేశారు. 30వేల మంది ప్రాణాలు కోల్పోయి వారి భార్యల మాంగళ్యాలు మంట కలిపారు.దీనికి నాశిరకం మద్యంలో లక్షల కోట్ల అవినీతి సొమ్ము తాడేపల్లి ప్యాలెస్ కొట్టేయడమే కారణం కాదా! తొమ్మిది సార్లు కరెంటు ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.64 వేల కోట్ల భారం మోపారు.
- ఇసుక ధరలు నాలుగు రెట్లు పెంచి 40 లక్షల భవన నిర్మాణ కార్మికుల ఉపాధిపై దెబ్బకొట్టారు. పంటలకు మద్దతు ధర ఇవ్వకపోవడంతో రైతులు రూ.60వేలకోట్లు నష్టపోయారు. రుణభారంలో ఏపీ రైతులు దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారు. పీఆర్సీ 43 శాతం నుండి 23 శాతానికి కోత కోసి ఉద్యోగులకు మోసం చేశారు. చంద్రన్న బీమా రద్దు చేసి కోటి 30 లక్షల మంది కార్మికుల పొట్ట కొట్టారు. పంచాయతీలు, మున్సిపాలిటీలకు కేంద్రం ఇచ్చిన రూ.12 వేల కోట్లు లూటీ చేశారు. ల్యాండ్,శాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం దోపిడీ ద్వారా రూ.6 లక్షల కోట్లు కొల్లగొట్టారు. మాఫియాలతో పొత్తులో ఉంటూ ఒంటరి వాడినంటూ టక్కరి మాటలు చెప్తావా?ఈ మాఫియాల వల్లే పాలనలో మహిళలపై 2లక్షలకు పైగా నేరాలు జరిగాయి.
- అన్న క్యాంటీన్లు, చంద్రన్న భీమా, నిరుద్యోగ భృతి, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్,పండుగ కానుకలు, ఆదరణ లాంటి 120సంక్షేమ పథకాలు రద్దు చేసిన నిజమైన పెత్తందారుడు జగన్‌రెడ్డి. ఎస్సీ,ఎస్టీ, బీస,మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు రూ.1.14 లక్షల కోట్లు దారి మళ్ళించడం పెత్తం దారీ తనం కాదా!బహుజనులకు చెందిన 14 లక్షల ఎకరాలు కొట్టేయ్యడం పెత్తందారి తనం కాదా! 1.4లక్షల బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయక పోవడం పెత్తందారీ తనం కాదా!
- ప్రశ్నించిన ప్రజలపైన, ప్రతిపక్షాల పైన, మీడియాపైనా దాడులు చేయడం, ఆస్తులు విధ్వసం చేయడం పెత్తందారీ తనం కాదా! బాబాయిని గొడ్డలితో కిరాతకంగా నరికి చంపిన హంతకుల్ని కాపాడడం పెత్తందారీ తనం కాదా? ప్రశ్నించిన తల్లి, చెల్లి, పిన్నమ్మ, సోదరి వ్యక్తిత్వాలను హననం చేస్తున్న పెత్తందారు జగన్‌రెడ్డి. జగన్ పెత్తందారీ తనాన్ని చంద్రబాబుకు అంటకట్టి.. చెప్పిన అబద్ధమే పందసార్లు చెప్పడం జగన్‌రెడ్డి నైజం. పేదల ద్రోహి జగన్ - పేదల పెన్నిది చంద్రన్న. ఈ నిజాల నిగ్గు తేల్చుకోవాలంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసురుతున్నాం.

చైతన్యరథం

# ఆకలితో పేదలు పస్తులుండకూడదనే..

## చంద్రబాబు అన్న క్యాంటీన్లు పెట్టారన్న భువనమ్మ

- పేదవాళ్ల ఆకలి తీర్చేందుకు నాడు ఎన్టీఆర్ రూ.2కే కేజీ బియ్యం ఇచ్చారు
- అన్న క్యాంటీన్లు నిలిపేసి పేదవాడి పొట్ట కొట్టిన జగన్ సర్కార్
- జగన్ సర్కార్ ఎన్ని ఇబ్బందులు పెట్టినా అన్న క్యాంటీన్లు నడిపిస్తున్న టీడీపీ కార్యకర్తలు
- కుప్పంలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన భువనమ్మ





కుప్పం: అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌లో ఆకలి అనే పదం వినబడకూడదనే మహోన్నత లక్ష్యంతో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు 2018లో అన్న క్యాంటీన్లను ప్రారంభించారని ఆయన సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటన సందర్భంగా గుడిపల్లి గ్రామంలో అన్న క్యాంటీన్‌ను భువనమ్మ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భువనమ్మ మాట్లాడుతూ... కుప్పం కుటుంబ సభ్యుల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పేదవాడికి మూడుపూటలా అతి తక్కువ ఖర్చుతో కడుపునిండా అన్నం పెట్టాలనే ఉద్దేశంతో చంద్రబాబు నాడు అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 2018లో 364 క్యాంటీన్లను ఏర్పాటు చేశారు. ఒక్క రోజులో ఈ క్యాంటీన్లలో 2.25లక్షల మంది భోజనం చేసేవారు. ఒక్క సంవత్సరంలో అన్న క్యాంటీన్లలో 7.50కోట్ల మంది తమ ఆకలిని తీర్చుకున్నారు. అన్న క్యాంటీన్ల వంటి గొప్ప కార్యక్రమాన్ని గతంలో ఏ ప్రభుత్వమూ నిర్వహించలేదు.



జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక పేదవాడి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను కూల్చేశారు... నిలిపేశారు. తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు అన్న క్యాంటీ న్లను నిర్వహిస్తే వారిపై నిర్బంధాలు, దాడులకు వైసీపీ సర్కార్ దిగింది. జగన్ సర్కార్ ఎన్ని ఇబ్బందులు పెట్టినా తెలుగు దేశం కార్యకర్తలు ఎక్కడా వెన కడుగు వేయకుండా రాష్ట్రంలో నేడు 150క్యాంటీన్లను నడుపుతున్నారు. వారందరికీ నా కృతజ్ఞతలు, అభినందనలు. మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ 4 అన్న క్యాంటీన్లను నిర్వహిస్తున్నారు. కుప్పం కుటుంబసభ్యుల ఆకలి తీర్చా లనే ఉద్దేశంతో 3 అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తున్నాం. వీటితో కలిపి కుప్పం కుటుంబ సభ్యులకు మొత్తం 4 అన్నా క్యాంటీన్లు అందుబాటులో ఉంటాయని భువనేశ్వరి చెప్పారు.

### మీ అభిమానాన్ని, విశ్వాసాన్ని ఎప్పటికీ మరువలేం...




కుప్పం కుటుంబ సభ్యులు చంద్రబాబుపై పెట్టు కున్న నమ్మకం, విశ్వాసం, అభిమానాన్ని మా కుటుంబం ఎప్పటికీ మరచిపోదని భువనేశ్వరి అన్నారు. ఎలాంటి పరిస్థితు లు వచ్చినా చంద్రబాబుతోనే కుప్పం నియోజకవర్గ ప్రజలు నిలుస్తున్నారు. రాష్ట్ర భవిష్యత్తు, కుప్పం ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబే సరైనవ్యక్తి అనిచెబుతున్న కుప్పం ప్రజల నమ్మకానికి నా ధన్యవాదాలు. చంద్రబాబు జైల్లో ఉన్న 53రోజులు కుప్పం కుటుంబ సభ్యులు పడిన బాధ, ఆవేదన వర్ణిం చలేనిది. వైసీపీ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా చంద్రబాబు కోసం నిరాహార దీక్షలు, మౌనదీక్షలను వెనక్కి తగ్గకుండా చేసిన ప్రతి ఒక్కరికీ నా కృతజ్ఞతలు. మా కుటుంబంపట్ల కుప్పం ప్రజల ప్రేమాభిమానాలకు భువనేశ్వరి ధన్యవాదాలు తెలిపారు.





### మల్లప్పకొండ శివాలయాన్ని దర్శించుకున్న భువనేశ్వరి





కుప్పం నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటనలో ఉన్న నారా భువనేశ్వరి మంగళవారం కుప్పం సమీపంలోని మల్లప్పకొండ శివాలయాన్ని దర్శించుకున్నారు. భువనేశ్వరికి ఆలయ అర్చకులు మంగళవాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో భువనేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆమెకు ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందించారు. దర్శనం అనంతరం కొండపై నుండి కుప్పం పరిసర ప్రాంతాలను పరిశీలించిన భువనేశ్వరి ఆ పరిసరాల ప్రకృతి సౌందర్యానికి ముగ్ధులయ్యారు.







చైతన్యరథం

# అండగా ఉంటాం, ఆదుకుంటాం

## కార్యకర్తల కుటుంబాలకు భువనమ్మ పరామర్శ - రూ. 3 లక్షల ఆర్థికసాయం అందజేత

కుప్పం: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుతో మనస్తాపానికి గురై మృతిచెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఆయన సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించారు. నిజం గెలవాలి పర్యటనలో భాగంగా చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో కార్యకర్తల కుటుంబాలను మంగళవారం భువనేశ్వరి పరామర్శించి, ఓదార్చారు. ఆర్థిక సాయం అందించారు. కుప్పం నియోజకవర్గం, గుడిపల్లి మండలం, కొడతన పల్లిలో చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో మృతిచెందిన పార్టీ కార్యకర్త వెంకటేష్(34) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. వృద్ధాప్యంలో ఉన్న వెంకటేష్ తల్లిదండ్రులు, చిన్న వయస్సులో భర్తను కోల్పోయిన వెంకటేష్ భార్య, తండ్రిని కోల్పోయిన ముగ్గురు చిన్నారులను చూసి భువనమ్మ చలించిపోయారు. వెంకటేష్ భార్య సౌమ్య(30), కుమారులు తులసీరామ్(7), మోక్షిత్(5), మౌర్య(3)లను దగ్గరకు తీసుకుని ఓదార్చారు. రూ. 3 లక్షల ఆర్థిక సాయం అందించారు. వెంకటేష్ భార్య, పిల్లలు, తల్లిదండ్రుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వెంకటేష్ ముగ్గురు పిల్లలను చదివించే పూర్తి బాధ్యతలు తాను తీసుకుంటానన్నారు. వెంకటేష్ కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉండాలని స్థానిక పార్టీ నాయకులు, ఎమ్మెల్సీ శ్రీకాంత్ కు సూచించారు. భువనమ్మ తమ ఇంటికి రావడం, తమ యోగక్షేమాలడిగి తెలుసుకోవడం పట్ల వెంకటేష్ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. తరువాత గుడిపల్లి మండలం, యమగానిపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్త జి.శ్రీనివాసులు కుటుంబాన్ని భువనమ్మ పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక శ్రీనివాసులు గత ఏడాది సెప్టెంబర్ 24న గుండెపోటుతో మృతిచెందారు. శ్రీనివాసులు చిత్రపటానికి భువనమ్మ నివాళులు అర్పించారు. శ్రీనివాసులు కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు.















## విభిన్న ప్రతిభావంతురాలికి భువనమ్మ భరోసా..

కుప్పం: విభిన్న ప్రతిభావంతురాలికి అండగా నిలుస్తామని నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు. కుప్పం నియోజకవర్గం, గుడిపల్లి మండలం, యమగానిపల్లిలో టీడీపీ కార్యకర్త జీ శ్రీనివాసులు కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన సందర్భంలో అక్కడ తన రాక కోసం ఆశగా ఎదురుచూస్తున్న పార్టీ అభిమాని అయిన విభిన్న ప్రతిభావంతురాలు పాంచాళమ్మను గమనించిన భువనమ్మ ఆమెతో మాట్లాడారు. పాంచాళమ్మకు షుగర్ వ్యాధి వల్ల వైద్యులు కాలు తొలగించారు. ఆదరించేవారు లేక ఆర్థిక సమస్యలతో విలవిల్లాడుతున్న పాంచాళమ్మను భువనేశ్వరి ఓదార్చారు. కృత్రిమ కాలు ఇప్పిస్తే ఏదైనా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తానని భువనమ్మకు పాంచాళమ్మ కోరింది. 10రోజుల్లో కృత్రిమ కాలు ఇప్పిస్తానని భువనమ్మ భరోసా ఇచ్చారు. దీంతో భువనమ్మకు పాంచాళమ్మ కృతజ్ఞతలు తెలిపింది.

### నిజం గెలవాలి, కుప్పం, పలమనేరు, పుంగనూరు షెడ్యూల్.. 21-02-2024

**ఉదయం**

**9:30** - ఆర్.అండ్.బి.గెస్ట్ హౌస్ వద్ద భువనేశ్వరి పర్యటన ప్రారంభం.

**10:10** - కుప్పం నియోజకవర్గం, శాంతిపురంలో మహిళలతో ముఖాముఖి కార్యక్రమం.

**11:20** - కుప్పం, ఎన్టీఆర్ సర్కిల్, శాంతిపురం వద్ద అన్న క్యాంటీన్ ప్రారంభం.

**మధ్యాహ్నం:**

**12:20** - కుప్పం నియోజకవర్గం, రామకుప్పం పోలీస్ స్టేషన్ పక్కన అన్న క్యాంటీన్ ప్రారంభం.

**3:05** - పలమనేరు నియోజకవర్గం, పెద్దపంజాణి మండలం, శివిడి గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

**సాయంత్రం**

**4:05** - పెద్దపంజాణి మండలం, కతర్లపల్లి గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

**04:45** - పుంగనూరు నియోజకవర్గం, పుంగనూరు మండలం, ఎస్.ఎస్. పేట గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

**05:15** - పుంగనూరు మండలం, మంగళం గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

**06:25** - పుంగనూరు మండలం, ఒంటిమిట్ట గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

**రాత్రి 7:20** - మదనపల్లె టి.కె.ఎన్ గ్రాండ్ సిటీలో రాత్రి బస.

# చంద్రబాబు వ్యక్తిగత సిబ్బందికి భువనమ్మ పరామర్శ

కుప్పం: చంద్రబాబు వద్ద సుదీర్ఘకాలంగా సేవలందించిన వ్యక్తిగత సిబ్బంది మనోహర్‌ను భువనమ్మ పరామర్శించారు. గత సంవత్సరకాలంగా అనారోగ్యానికి గురై మనోహర్ ఇబ్బందిపడుతున్నారు. కుప్పం నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటనకు వచ్చిన భువనేశ్వరి మనోహర్ ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మనోహర్ కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. మనోహర్ ఆరోగ్య పరిస్థితులపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. భువనేశ్వరి తమ ఇంటికి రావడం పట్ల మనోహర్, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.









# ఎన్టీఆర్ ట్రస్టు హాస్పిటల్‌ను సందర్శించిన భువనేశ్వరి

కుప్పం: కుప్పంలోని ఎన్టీఆర్ ట్రస్టు హాస్పిటల్‌ను టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరి సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్యసేవలను పరిశీలించారు. డాక్టర్లు, సిబ్బందిని ట్రస్టు హాస్పిటల్ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ ఫార్మసీ, కంప్యూటర్ రికార్డులను పరిశీలించారు. హాస్పిటల్‌లో ఉన్న రోగులను పరామర్శించి, అక్కడ అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్టు ఆసుపత్రి ద్వారా అందుతున్న సేవలపై రోగులు సంతోషం వ్యక్తం చేశారు. దీంతో సిబ్బందిని భువనమ్మ అభినందించారు. రోగులకు అవసరమైన వైద్యసేవలు సకాలంలో అందించాలని సూచించారు.



## డయేరియా బాధితులకు నేడు టీడీపీ నేతల పరామర్శ

అమరావతి: గుంటూరులోని డయేరియా బాధితులను బుధవారం టీడీపీ నేతల బృందం పరామర్శించనుంది. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశానుసారం మాజీ మంత్రులు నక్కా ఆనంద్‌బాబు, ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీనారాయణ, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మొహమ్మద్ నసీర్ గుంటూరు లోని డయేరియా బాధితులను పరామర్శించనున్నారు.











## చర్చిలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న భువనమ్మ

కుప్పం: టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కుప్పంలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. నిజం గెలవాలి పర్యటనలో భాగంగా కుప్పం వెళ్లిన భువనేశ్వరి మంగళవారం స్థానిక హెబ్రోను ప్రార్థనా మందిరానికి వెళ్లారు. ఆమెకు చర్చి పాస్టర్ దేవదాసు, సంఘస్తులు స్వాగతం పలికారు. పాస్టర్ దేవదాసు వాక్యం చదివి, ప్రార్థన చేసి, ఆశీర్వదించారు. భువనేశ్వరికి బైబిల్‌ను బహుమతిగా ఇచ్చారు.

# బచ్చావి.. బాబుతో పోటీనా!?

- చకచకా తిరుమల కొండెక్కగలవా జగన్
- రా.. ఎవరు ముసలాడో తేల్చేద్దాం
- నువ్వు బస్సు దిగాలంటే స్టూల్ వేయాలి
- కొబ్బరికాయ కొట్టాలంటే రాయి ఎత్తాలి
- సమీక్షలో గంట కూర్చోలేవు, కుర్రాడివా?
- జగన్ పెడసరంపై విరుచుకుపడిన లోకేష్
- మాడుగుల శంఖారావంలో యువనేత ప్రతిధ్వని



మాడుగుల: టీడీపీ అధినేత చంద్రబాబులోని శక్తి, సత్తువలో రవ్వంతైనా ముఖ్యమంత్రి జగన్‌లో లేదని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిప్పులు చెరిగారు. ఆయన వయసుతో చూసినా, అనుభవంలో చూసినా బచ్చావి.. ఆయనతో నీకు పోటీనా? అంటూ ఎద్దేవా చేశారు. జగన్‌రెడ్డి ప్రతి సభలోనూ తన తండ్రి వయసున్న చంద్రబాబును ముసలోడు, ముసలోడు అంటూ సంబోధించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మాడుగులలో మంగళవారం జరిగిన శంఖారావం సభలో లోకేష్ మాట్లాడుతూ జగన్ బస్సు దిగాలంటే స్టూలు వేయాలి.. జగన్ కొబ్బరికాయ కొట్టాలంటే ఇద్దరు రాయిని ఎత్తిపట్టు కుంటే జగన్ నడుం వంచకుండా కొబ్బరికాయ కొడతాడు. జగన్ బైకు నడపాలంటే ఇటు నలుగురు, అటు నలుగురు పట్టుకోవాలి. గత ఐదేళ్ల నుంచి చూస్తే పట్టుమని గంట పాటు ఒక్క సమీక్ష కూడా చేయలేదు. సాయంత్రం 6 అయితే ఇంట్లోకి పరిగెత్తుకుంటూ వెళ్లి పడుకుంటాడని ఎద్దేవా చేశారు. మై డియర్ జగన్... డేట్, టైమ్ నువ్వు ఫిక్స్ చేయ్... తిరుమల కొండనో, పక్కనే ఉన్న రామతీర్థం కొండనో చంద్రబాబు, మీరు కలిసి ఎక్కండి... ఎవరు ముందు ఎక్కుతారో, ఎవరు ఆయాసపడతారో తెలిపోతుంది. ఎవరు కుర్రాడో, ఎవడు ముసలోడో తేలిపోతుంది జగన్ అని లోకేష్ సవాల్ విసిరారు.

## చదువుకు దూరంగా పిల్లలు

ఎన్నికలకు ముందు నవరత్నాలు అన్నారు. ఇప్పుడు బూతులకు రత్నాలు ఇస్తున్నారు. మొదటి బూతు రత్నం సన్నబియ్యం సన్నాసి కొడాలి నాని. టెన్త్ క్లాస్ పేపర్ దొంగతనం కేసులో జగన్ హైదరాబాద్ లో దొరికాడు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో జగన్‌ను చితకబాదారు. ఇది చాలా మందికి తెలియదు. అలాంటి వ్యక్తి నాడు-నేడు అంటుంటే ఏదో చేస్తారని అనుకున్నారు. గత ఐదేళ్లుగా 32 వేల పాఠశాలల్లో ప్రారంభించిన పనులు ఎక్కడివి అక్కడే ఉన్నాయి. మనం కట్టిన భవనాలకు రంగులేసి తాను కట్టినట్లుగా చెప్పుకుంటున్నాడు. పిల్లలకు విద్యను దూరం చేస్తున్నారు. 117 జీవోతో పాఠశాలలు విలీనం చేసి విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారు. దీనివల్ల పిల్లలు చదువుకు దూరమవుతున్న రాష్ట్రాల్లో దక్షిణభారతంలోనే ఏపీ ఒకటో స్థానంలో ఉంది. దేశంలో 12.6 శాతం ఉంటే ఏపీలో 16.3శాతం డ్రాప్ అవుట్లు ఉన్నాయి. 2022-23లో లక్షా 93వేల మంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యలో చదువు ఆపేశారు. మేం వస్తే 117జీవో రద్దుచేసి..విద్యను ప్రతి గడపకు తీసుకెళ్తాం. ఆనాడు ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్లు, ప్రహరీ గోడలు డిజిటల్ క్లాస్ రూంలు చంద్రబాబు నిర్మించారు. అన్న ఎన్టీఆర్, చంద్రబాబు కలిసి లక్షా 75వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారని లోకేష్ అన్నారు.

## 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు

జగన్ అద్భుతమైన కటింగ్, ఫిట్టింగ్ మాస్టర్. ఆయనకు రెండు బటన్ లు ఉంటాయి. బల్ల పైన బులుగు బటన్ నొక్కి అకౌంట్ లో రూ.10 వేస్తాడు. అదే క్షణం ఎర్ర బటన్ నొక్కి వంద రూపాయలు లాగేస్తాడు. కరెంట్ ఛార్జీలు 9 సార్లు పెంచి బాదుడే బాదుడు. ఆర్టీసీ ఛార్జీలు 3 సార్లు పెంచి బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి బాదుడే బాదుడు. ఇంటిపన్ను పంచి, చెత్తపన్ను పెంచి, మద్యం ధరలు పెంచి బాదుడే బాదుడు. ఇక జగన్ కటింగ్ మాస్టర్ కూడా. అన్న క్యాంటీన్లు, పండుగ కానుకలు కట్, పెళ్లి కానుకలు కట్, విదేశీ విద్య కట్, పీజీ ఫీజు రీయింబర్స్‌మెంట్ కట్.. ఇలా చెప్పుకుంటూ పోతే భారతదేశంలోనే 100 సంక్షేమ కార్యక్రమాలు కట్ చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని లోకేష్ దుయ్యబట్టారు.

## టీడీపీతోనే సంక్షేమం

ఈ మధ్య వాలంటీర్ వాసు వచ్చి అబద్ధాలు చెబుతున్నాడు. అబద్ధం ప్రపంచం చుట్టూ తిరిగి వచ్చే లోగా నిజం గడప దాటదు. టీడీపీ అధికారంలోకి వస్తే సంక్షేమ కార్యక్రమాలు రద్దుచేస్తారని అబద్ధాలు చెబుతున్నారు. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్. ఆనాడు రూ.2కే కేజీ బియ్యం, మహిళలకు ఆస్తిలో సమానహక్కు రూ.50కే హార్స్ పవర్ మోటార్ అందించాం. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు దీపం పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు, డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశారు. పెళ్లికానుకలు, పండుగ కానుకలు, చంద్రన్న బీమా, పసుపు కుంకుమ, అన్న క్యాంటీన్లు, అన్నదాత సుఖీభవ లాంటి 100 సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని లోకేష్ చెప్పారు.

## ప్రజల కష్టాలు తీర్చేందుకే సూపర్-6

ప్రజలు పడుతున్న కష్టాలు చూసి బాబు-పవన్ కలిసి కూర్చొని అద్భుతమైన సూపర్-6 హామీలను ప్రకటించారు. మొదట హామీ.. ఐదేళ్లలో నిరుద్యోగ యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. అప్పటి వరకు 3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం. రెండో హామీ.. అమ్మకు వందనం కింద స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15వేలు వేస్తాం. ఇంట్లో ఒక్కరుంటే రూ.15వేలు, ఇద్దరుంటే రూ.30వేలు,ముగ్గురుంటే ఏడాదికి రూ.45 వేలు వేస్తాం. మూడో హామీ.. ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20వేలు ఆర్థిక సాయం చేస్తాం. నాలుగో హామీ.. ప్రతి ఇంటికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇవ్వబోతోంది మన ప్రభుత్వం. ఐదో హామీ.. 18 నుంచి 59 సంవత్సరాలు వయసున్న మహిళలకు ప్రతి నెల రూ.1,500 ఇస్తాం, సంవత్సరానికి రూ.18వేలు, ఐదు సంవత్సరాలకు రూ.90 వేలు మన ప్రభుత్వం ఇవ్వబోతోంది. ఆరో హామీ మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ చేసే హక్కు కూడా కల్పించబోతున్నామని లోకేష్ వివరించారు.

## జీవితాలతో మూడు ముక్కలాట

అసలు ఉత్తరాంధ్రకు పట్టినదరిద్రం జగన్. మూడు రాజధానులు పేరుతో మన జీవితాలతో మూడు ముక్కలాట ఆడుతున్నాడు. ఒక్క పరిశ్రమ, ఉద్యోగం తీసుకురాలేదు. ఆనాడు విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అని పోరాడారు. ఇప్పుడు ఏకంగా విశాఖ ఉక్కును ప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తు న్నారు. ప్రైవేటీకరణ జరగకుండా చేసే బాధ్యత మాది.

విశాఖజిల్లాకు జగన్ తన పాదయాత్రలో 50 హామీలు ఇచ్చారు. విశాఖ రైల్వే జోన్ పూర్తి చేస్తామన్నారు, చేయలేదు. విశాఖ మెట్రో ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు, పూర్తిచేయలేదు. మూత పడిన షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తామన్నారు, చేయలేదు. 8లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తామన్నారు. ఒక్క ఎకరాకు కూడా ఇవ్వలేదు. విశాఖ జిల్లాకు పెద్దఎత్తున పరిశ్రమలు, ఐటీ కంపెనీలు తీసుకువస్తామన్నారు. పక్కనున్న కోడిగుడ్డు మంత్రి దెబ్బకు ఆ పరిశ్రమలు కూడా పారిపోతున్నాయి. ప్రపంచంలోనే ఆంధ్ర రాష్ట్రం పరువు తీసినందుకు కోడిగుడ్డు మంత్రికి కోడిగుడ్డు బహుమతిగా పంపించామని లోకేష్ చెప్పారు.

## ఎమ్మెల్యేకు అన్నింటిలోనూ వాటాలే

మాడుగుల హల్వా అంటే నాకుబాగా ఇష్టం. టీడీపీ హయాంలో వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించి మాడుగుల నియోజకవర్గాన్ని అభివృద్ధిచేశాం.నేను పంచాయతీ రాజ్ మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో 202కి.మీ సీసీ రోడ్లు వేశాం. బీటీ రోడ్లు, సాగు, తాగు నీటి ప్రాజెక్టులు నిర్మించాం. పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలు పెద్దఎత్తున నిర్మించాం. చిన్న పరిశ్రమలను కూడా తీసుకువచ్చాం. రైతుల కోసం ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నామని లోకేష్ చెప్పారు.

అయినా 2019లో పాలిచ్చే ఆవును కాదని తన్నే దున్నపోతును తెచ్చుకున్నారు. ముత్యాలనాయుడుని ఎమ్మెల్యేగా గెలిపించారు. ఆయన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి. ఏపీ ఉపముఖ్యమంత్రి. అలాంటి వ్యక్తి నియోజకవర్గంలో పనులు ఎలా జరగాలి? ప్రతి గ్రామానికి రోడ్లు ఉండాలి. గత ఐదేళ్లలో ఒక్క రోడ్డు వేయలేదు, గుంత పూడ్చలేదు. ఉపముఖ్య మంత్రి చెబితే అధికారులు ఎవరైనా కదులుతారు. కానీ ఈయన అవినీతి కోసం ఫోన్లు చేస్తారు. అభివృద్ధి నిల్, అవినీతి ఫుల్.

పెద్దఎత్తున గ్రానైట్, ఇసుకను తవ్వేస్తున్నారు. కేంద్రం ప్రతి ఇంటికి తాగునీరు ఇవ్వాలి అంటే వాటాల కోసం నిధులు పక్కదారి పట్టించారు. ఏ అధికారిని ట్రాన్స్‌ఫర్ చేయాలన్నా డబ్బులు ఇవ్వాలి.ప్రతినెల మైన్ ఓనర్లు, క్వారీ ఓనర్ల దగ్గర నుంచి కోటి రూపాయలు వసూలు చేస్తున్నారు.ఏ కాంట్రాక్టు పనులు జరగాలన్నా సొంత కంపెనీచేయాల్సిందేనని లోకేష్ దుయ్యబట్టారు.

## గెలిపించకపోయినా మీతోనే ఉన్నాం

మీరు గెలిపించినా, గెలిపించకపోయినా మేం ఎప్పుడూ అండగా ఉన్నాం. పక్కనే ఉన్న అయ్యన్నపాత్రుడు, నేను నియోజకవర్గాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశాం. 2024లో టీడీపీ-జనసేన బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం. చంద్రబాబు ప్రారంభించిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తి చేస్తాం. తాళ్ళేరు-ఉరకగడ్డ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. డిగ్రీ కళాశాల కోసం శాశ్వత భవనాలు నిర్మిస్తాం. నల్ల రాయి క్వారీ పనులు ప్రారంభిస్తాం. మొదటి రెండేళ్లలో ప్రతి రోడ్డు వేస్తాం. కోలగట్ల-దేవరపల్లి బ్రిడ్జిలు కూడా పూర్తిచేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## గిరిజన గ్రామాలను అభివృద్ధి చేస్తాం

గిరిజన గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తాం. గిరిజనులకు రావాల్సిన 17సంక్షేమ కార్యక్రమాలను నేడు జగన్ రద్దు చేశారు. మేం అన్నింటినీ పునరుద్ధరిస్తాం. గోవాడ షుగర్ ఫ్యాక్టరీపై పవన్ చాలా స్పష్టంగా చెప్పారు. మద్దతు ధర కల్పిస్తామని పొత్తుకు ముందే ప్రకటించారు. పవన్ హామీ ఇస్తే అది టీడీపీ-జనసేన హామీ ఇచ్చినట్లే. వందకోట్లు కేటాయించి ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేస్తే రైతులకు మేలు జరుగుతుంది. తప్పనిసరిగా నిధులు కేటాయించి ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేస్తామని లోకేష్ చెప్పారు.

## ఎవరినీ వదిలిపెట్టను

టీడీపీ బలం టీడీపీ కార్యకర్తలు. నాయకులు పార్టీ మారినా కార్యకర్తలు అండగా నిలబట్టారు. అన్న ఎన్టీఆర్ ఏ ముహూర్తంలో పార్టీని స్థాపించారో.. ఆ పసుపు జెండాను చూస్తేనే మనకు నూతనఉత్సాహం వస్తుంది. వైకాపా నాయకులకు బూమ్ బూమ్,ప్రెసిడెంట్ మెడల్ కావాలి కానీ.. మనకు మాత్రం చంద్రబాబు రా.. కదలిరా... అంటే చాలు.

2014లో కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటుచేసి.. ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తల కుటుంబాలకు రూ.2 లక్షల బీమా ఇచ్చి ఆదుకున్నాం. ఇప్పటికే రూ.100 కోట్లు ఖర్చుచేశాం. వారి పిల్లలను చదివించలేకపోతే నా తల్లి భువనేశ్వరమ్మ దత్తత తీసుకుని చదివిస్తున్నారు. మిమ్మల్ని నా గుండెల్లో పెట్టుకుని కాపాడతాం. చట్టాలను ఉల్లంఘించి ఇబ్బంది పెట్టిన అధికారుల పేర్లు ఎర్రబుక్‌లో ఉన్నాయి. నేను ఎవరినీ వదిలిపెట్టను. వడ్డీతో సహా చెల్లిస్తాం. నాపైనా 22 కేసులు పెట్టారు.ఎవరెక్కువ కేసులు పెట్టించుకుంటారో వారికే నామినేటెడ్ పోస్టులు ఇస్తాం. నాపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారు, హత్యాయత్నం కేసులు పెట్టారు. 2019కి ముందు నేను ఏనాడూ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లలేదు. సైకో పాలనలో ఇప్పటికి 7సార్లు వెళ్లొచ్చాను. పోలీస్ స్టేషన్ అత్తగారిల్లులా ఉంది. ఇలా వేలాది మంది మన నాయకులపై కేసులు పెట్టారని లోకేష్ ధ్వజమెత్తారు.

## చిచ్చుకు పేటీఎం బ్యాచ్ కుట్రలు

అన్న ఎన్టీఆర్ దేవుడు.. చంద్రబాబు రాముడు.. వైకాపాకు ఈలోకేష్ మూర్ఖుడు. 14ఏళ్లు ముఖ్యమంత్రిగా, 15 ఏళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేసిన వ్యక్తి చంద్రబాబు. ఆయనపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారు. 53రోజులు రాజమండ్రి జైలులో నిర్బంధించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు మొదట రూ.3వేల కోట్ల కుంభకోణం అన్నారు... తర్వాత రూ.300 కోట్లన్నారు..ఇప్పుడు రూ.27 కోట్లు అంటున్నారు. ప్రజల కోసం పోరాడినందుకే చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టారు. బాంబులకే భయపడని మేము చిల్లర కేసులకు భయపడతామా? నాకు ఆనాడు మొదట ఫోన్ చేసిన వ్యక్తి పవనన్న. నాకు అండగా నిలబడతానని చెప్పారు. పవన్ ప్రత్యేక విమానంలో ఆంధ్రా రావాలంటే ఈ ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. రోడ్డు మార్గంలో రావాలంటే రాష్ట్ర సరిహద్దులో 3 గంటలు నిలిపివేశారు. ఆనాడే పవన్ నిర్ణయించారు..ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదు అని. టీడీపీ-జనసేన కలిసికట్టుగా తరిమితరిమి కొట్టే రోజులు త్వరలోనే వస్తాయి. మన మధ్య చిచ్చుపెట్టేందుకు వైకాపా పేటీఎం బ్యాచ్ కుట్రలు చేస్తున్నారు. వారికి రూ.5 ఇస్తే చాలు. పసుపు సైనికుల పేరుతో జనసైనికులను తిడతారు. జనసైనికుల పేరుతో పసుపుసైన్యాన్ని తిడతారు. మనం అందరం అప్రమత్తంగా ఉండాలి. పవనన్న ఇచ్చిన నినాదం హలో ఏపీ.. బైబై వైసీపీ.. నినాదానికి కట్టుబడి ఉండాలని లోకేష్ పిలుపు ఇచ్చారు.

## నేను ప్రజల్లో.. జగన్ పరదాల వెనుక

జగన్ నిజం చెబితే తల వెయ్యి వక్కలు అవుతుంది.జరగబోయే ఎన్నికలు జగన్ అహంకారానికి, ప్రజల ఆత్మగౌరవానికి మధ్య యుద్ధం. లోకేష్‌ను చూస్తే జగన్ కు భయం. పాదయాత్ర చేయకుండా జీవో 1 తీసుకువచ్చారు. అనేక ఇబ్బందులు పెట్టారు. మైక్, స్టూల్ లాక్కున్నారు. బండి ఎక్కితే అది కూడా లాక్కున్నారు. ఇప్పుడు ఎర్రబుక్ పైనా కేసులు పెడుతున్నారు. నాది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం. నీది రాజారెడ్డి రాజ్యాంగం. నేను ప్రజల్లో ఉంటే నువ్వు పరదాల చాటున ఉంటావు. నేను 25వేల కి.మీ సీసీ రోడ్లు వేస్తే కనీసం గుంత కూడా పూడ్చలేని దద్దమ్మవి నువ్వు. నేను స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీలో ఎంబీఏ చేస్తే నువ్వు టెన్త్ పేపర్ లీక్ లో పట్టుబడ్డావు. నేను టీసీఎల్, హెచ్ సీఎల్ లాంటి కంపెనీలు తీసుకువస్తే నువ్వు బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మెడల్, ఆంధ్రా మెడల్ బ్రాండ్లు తీసుకొచ్చావని లోకేష్ ఎద్దేవా చేశారు.

చైతన్యరథం

# లక్ష కోట్లున్నా జగన్ పేదవాడే

## నర్సీపట్నం శంఖారావంలో లోకేష్ వ్యంగ్యం

- నర్సీపట్నం పులి అయ్యన్నపాత్రుడు
- ప్రజల్లో ఉంటేనే పదవులు
- హలో ఏపీ.. బైబై వైసీపీ మన నినాదం
- పాలిచ్చే ఆవుని కాదని దున్నపోతును తెచ్చుకున్నారు



నర్సీపట్నం: టీడీపీ హయాంలో మంత్రులుగా ఉన్న అయ్యన్నపాత్రుడు, తాను కలిసి 25వేల కి.మీ సీసీ రోడ్లు వేస్తే.. జగన్ కనీసం రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేని దద్దమ్మలా తయారయ్యాడని టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. లక్ష కోట్లున్నా జగన్ పేదవాడేనని వ్యంగ్యం ప్రదర్శించారు. నర్సీపట్నం తెలుగుదేశం పార్టీకి కంచుకోట అన్నారు. నర్సీపట్నం నియోజకవర్గం బలిఘట్టంలో మంగళవారం జరిగిన శంఖారావం సభలో లోకేష్ మాట్లాడుతూ ఇక్కడో పులి ఉంది.

ఆయన పేరు అయ్యన్నపాత్రుడు అన్నా రు. 2019 నుంచి ప్రభుత్వంపై పోరాటం చేస్తున్న వ్యక్తి అయ్యన్నపాత్రుడు. అందుకే ఆయనపై 17 కేసులు పెట్టారు. రేప్ కేసు కూడా పెట్టారు. ఆయన్ను చూస్తే ఈ ప్రభుత్వానికి ఎంత భయమో. ఆయన ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న సమయంలో 2వేల కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం. సీసీ రోడ్లు, బీటీ రోడ్లు వేశాం. పంచాయతీ భవనాలు, అంగన్ వాడీ భవనాలు యుద్ధప్రాతిపదికన నిర్మించారు. పరిశ్రమల కోసం పార్క్ ఏర్పాటుచేసి చిన్న పరిశ్రమలు తీసుకు వచ్చాము. నియోజకవర్గంలో 185 కి.మీల సీసీ రోడ్లు వేశామని లోకేష్ చెప్పారు.

### లక్ష కోట్ల జగన్ పేదవాడే!

జగన్ పదేపదే పేదలకు-ధనవంతులకు యుద్ధం అంటున్నారు. లక్ష కోట్లు అక్రమంగా సంపాదించిన వాడు పేదవాడా? లక్ష రూపాయలు విలువైన చెప్పులు, లీటర్ వెయ్యి రూపాయల ఖరీదైన నీళ్లు తాగేవాడు పేదవాడే? అతి ఖరీదైన వాచ్ పెట్టుకుని తిరిగే పేదవాడు జగన్. తాడేపల్లి,పులివెందుల, హైదరాబాద్, బెంగళూరు, రిషికొండలో రూ.500 కోట్లతో విలాసవంతమైన బంగ్లాలు ఉన్నా పేదవాడినని చెబుతాడు. భారతి సిమెంట్స్, సండూర్ పవర్ ప్లాంట్లు ఉన్న జగన్ పేదవాడే? సాక్షి టీవీ, పేపర్ ఉన్నా.. జగన్ నిజంగా పేదవాడే అని లోకేష్ వ్యంగ్యంగా అన్నారు.

### పాలిచ్చే అవును కాదని..

2019లో పాలిచ్చే ఆవును కాదని తన్నే దున్నపోతును తెచ్చుకున్నారు. పాలిచ్చే ఆవు టీడీపీ. దున్నపోతు వైసీపీ. 2019లో గణేశుడిని గెలిపించారు. దేవుడిలా బాగా పరిపాలిస్తాడంటే.. గణేశుడికే చెడ్డపేరు తీసుకువచ్చారు. పెద్దఎత్తున ప్రజలపై పడి దోచుకుంటున్నారు. ఇసుక, లాటరైట్ ద్వారా ఐదేళ్లలో రూ.150కోట్లు దోచుకున్నారు. పేద ప్రజలకు ఇచ్చిన భూములను తక్కువ ధరకు కొని ప్రభుత్వానికి ఎక్కువ ధరకు అమ్ముకున్నాడు. పొరపాటున మీ ఇల్లు, మీ భూమి చూపిస్తే ఆయన పేరుపై రాసుకుంటారు. మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్‌ని పిచ్చోడిని చేసి చంపేశారు. అంతేకాదు.. అయ్యన్నపాత్రుడు ఇద్దరు కొడుకులపై కేసులు పెట్టారు. టీడీపీ సోషల్ మీడియా విభాగం చూస్తున్నారని.. విజయ్‌పై కేసులు పెట్టారు. ఏ పోస్ట్ పెట్టినా అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని లోకేష్ విమర్శించారు.

### ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటాం

టీడీపీ-జనసేన అభ్యర్థిని గెలిపిస్తే ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటాం. పెండింగ్ లో ఉన్న 2300 టిడ్కో ఇళ్లు వందరోజుల్లో పూర్తిచేసి గృహప్రవేశాలు చేపిస్తాం. మినీ ఐటీడీఏ ఏర్పాటుచేస్తాం. గిరిజన భవన్‌లు ఏర్పాటుచేస్తాం.నాతవరంవద్ద జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తాం. తాండవ రిజర్వాయర్ మరమ్మతుపనులు పూర్తి చేసి నీరు అందిస్తాం. రోడ్లు దారుణంగా ఉన్నాయి. గుంతల్లో రోడ్డు వెతుక్కోవాల్సిన పరిస్థితి. 35 కి.మీల ప్రయాణం రెండుగంటలు పట్టింది. మేం వచ్చిన రెండు ఏళ్లలోనే అన్ని రోడ్లు వేస్తాం. వరాహ నదిపై బ్రిడ్జి పూర్తి చేస్తాం. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. మెడికల్ కాలేజీ పనులు కూడా యుద్ధప్రాతి పదికన పూర్తిచేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### ప్రజల చుట్టూ తిరగాలి

ఈశంఖారావం కార్యక్రమం ద్వారా బాబు సూపర్-6 హామీలు ప్రతి గడపకు తీసుకెళ్లాలి. గతంలో బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాలు చేశాం. బాబు షూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ టెక్నాలజీతో కూడిన కార్యక్రమం మనం చేశాం. ఎవరు బాగా పనిచేశారో నాకు తెలుస్తుంది. బాగా పనిచేసిన వారికి ఉత్తమ కార్యకర్త అవార్డులు ఇచ్చాం. వారితో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసుకున్నాం. బాబు సూపర్-6 కార్యక్రమాలు కూడా బాగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. కార్యకర్తలు నా చుట్టూ కాకుండా ప్రజల చుట్టూ తిరగాలి. వారిని వెతుక్కుంటూ వచ్చి నామినేటెడ్ పదవులు ఇస్తామని లోకేష్ స్పష్టం చేశారు.

ఈశంఖారావం కార్యక్రమం ద్వారా క్లస్టర్,యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లకు కిట్లు ఇచ్చాం. బాబు సూపర్- 6 హామీలు ప్రతి గడపకు తీసుకెళ్లాలి. రేపు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి గడపకు వెళ్లి సూపర్-6 హామీలు నిలబెట్టుకున్నామని గర్వంగా చెప్పుకోవాలి. గతంలో బాదుడే బాదుడు, ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాలు చేశారు. లోకేష్ టెక్నాలజీ తీసుకువచ్చారని నన్ను తిట్టుకు న్నారు. దీనివల్ల ఎవరు పనిచేశారో, లేదో నాకు తెలు స్తుంది.బాగా పనిచేసిన వారికి ఉత్తమ కార్యకర్త అవార్డులు ఇస్తున్నాము. ప్రశంసా పత్రాలు ఇస్తున్నాము. వారితో కూర్చొని మాట్లాడాను కూడా. రేపు నన్ను, చంద్ర బాబుని కలవాలన్నా ఈ సర్టిఫికెట్ చాలు. నా చుట్టూ తిరగడం కాదు.. ప్రజల మధ్య తిరగాలి.బాగా పనిచేసి న వారికి నామినేటెడ్ పదవులు ఇస్తాం.బాబు సూపర్-6 హామీలు ప్రజల్లోకి తీసుకెళ్లి జయప్రదం చేయాలి. హలో ఏపీ.. బైబై వైసీపీ ఇదే మన నినాదం కావాలని లోకేష్ పిలుపు ఇచ్చారు.

















# మా ముగ్గుర్నీ తిడితేనే వైసీపీలో టిక్కెట్లు

- జగన్ లేవగానే, పడుకునేముందు వినేది బూతులే
- రాజాం చెత్త ఇక్కడ బంగారం అవుతుందా
- పాయకరావుపేట శంఖారావంలో లోకేష్



పాయకరావుపేట: ఉత్తరాంధ్ర సింహగర్జనతో తాడేపల్లి కొంపలో టీవీలు పగులుతున్నాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. పాయకరావుపేటలో మంగళవారం జరిగిన శంఖారావం సభలో లోకేష్ మాట్లాడుతూ ఇది తన 31వ సభ అన్నారు. ఉత్తరాంధ్ర గర్జన అదిరిపోయింది. ఈ గర్జన దెబ్బకు తాడేపల్లి ప్యాలెస్ పిల్లి భయపడిపోతున్నాడు. పోరాటాల, పౌరుషాల గడ్డ ఈ ఉత్తరాంధ్ర అన్నారు.

## మమ్మల్ని తిడితేనే టిక్కెట్లు

జగన్ బాగా ఇష్టమైంది బూతులు వినటం. నిద్రలేవగానే ఎవరన్నా సుప్రభాతాలు, భక్తి పాటలు వింటారు. కానీ జగన్ మాత్రం బూతులు వింటాడు. సాయంత్రం నిద్రకూడా బూతులు విన్నాకే పోతాడు. ఇక్కడి ఎమ్మెల్యేకు ఎందుకు టికెట్ ఇవ్వలేదో తెలుసా? నన్ను, పవన్, చంద్రబాబును బూతులు తిట్టలేదని.. బూతులు తిడితే టికెట్ ఇస్తానంటే నేను తిట్టలేనని చెప్పాడు. చంద్రబాబుని, పవనన్నను, నన్ను బూతులు తిట్టాలని కలెక్టర్లకు, నాయకులకు చెబుతున్నారు. ఇది నేను చెప్పడం కాదు.. ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలే చెబుతున్నారు. చంద్రబాబు, పవనన్నని తిట్టకపోతే వారికి టిక్కెట్లు ఇవ్వ రంటా. అందుకే చాలా మంది శాసనసభ్యులు తాము గౌరవంగా బతకాలని పారిపోతున్నారు. తమకు వారితో వ్యక్తిగతంగా ఎలాంటి విభేదాలు లేవని, బూతులు తిట్టే సంస్కారం తమకు లేదని చెప్పి ఓ నమస్కారం పెట్టి వారుబయటకు వెళ్లిపోతున్నారని లోకేష్ చెప్పారు.

## గంజాయి రాజధానిగా విశాఖ

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి విశాఖ జిల్లా జాబ్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా ఉండేది. నేడు గంజాయి కేపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చారు. చంద్రబాబు హయాంలో అనేక పరిశ్రమలు తీసుకు వచ్చి నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగాలు కల్పించాం. నెలకు రెండు సార్లు ఆయన విశాఖకు వచ్చేవారు. నేడు రోజుకో మర్డర్, కిడ్నాప్, భూకబ్జాలు చోటుచేసుకుంటున్నాయి. వైకాపా ఎంపీ కొడుకు, భార్యనే కిడ్నాప్ చేశారంటే సామాన్యుల పరిస్థితి ఏమిటో ఆలోచించాలి. వైకాపా భూకబ్జాలకు సహకరించలేదని ఎమ్మార్వో రమణయ్యను కొట్టి చంపారు. ఉత్తరాంధ్రను దోచుకునేందుకు బొత్స సత్యనారాయణ, విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డికి లైసెన్స్ ఇవ్వడంతో పందికొక్కుల్లా దోచుకు తింటున్నారని లోకేష్ ధ్వజమెత్తారు.

## టీడీపీకి కంచుకోట

పాయకరావుపేట నియోజకవర్గం టీడీపీకి కంచుకోట. రూ.1,500 కోట్లతో పాయకరావుపేటను అభివృద్ధి చేశాం. పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు కల్పించాం. ప్రత్యేక నిధులు కేటాయించి తాగునీటి పథకాలు ప్రారంభిస్తే, వాటిని కూడా ఈ ప్రభుత్వం పక్కదారి పట్టించింది. నియోజకవర్గంలో 192 కి.మీ సీసీ రోడ్లు వేశాం. తాగునీటి పథకాలు, బీటీ రోడ్లు వేశాం. పందూరు బ్రిడ్జి, జాలరు బ్రిడ్జి కూడా ఆనాడే మనం కట్టాం..కనీసం పెండింగ్ పనులు కూడా ఈ ప్రభుత్వం పూర్తిచేయడం లేదని లోకేష్ విమర్శించారు.

## రాజాం చెత్త ఇక్కడ బంగారం అవుతుందా

ఇక్కడ శాసనసభ్యుడి గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. ఇప్పుడు శ్రీకాకుళం జిల్లా అతన్ని తెచ్చి ఇక్కడ పెట్టాడు. రాజాంలో చెత్తను ఇక్కడ పెడితే బంగారం ఎలా అవుతుంది? నియోజకవర్గంలో ఏ ప్రాజెక్టు ఎక్కడ ఉందో ఆయనకు తెలీదు. డబ్బులు కొట్టేయడానికే ఇక్కడికి వస్తున్నాడు. ప్రజలకు పిలుపునిస్తున్నా.. టీడీపీ, జనసేన అభ్యర్థిని గెలిపించండి ఇచ్చిన హామీలను నేను అమలుచేస్తా. నా పాదయాత్రలో నేవల్ బేస్ వల్ల ఇబ్బంది పడుతున్నామని మత్స్యకారులు చెప్పారు. మన ప్రభుత్వం రాగానే సమస్యకు పరిష్కారం చూపిస్తాం. స్థానికులకే ఉద్యోగాలు కల్పిస్తాం. ప్రతి ఇంటికీ ఉచితంగా సురక్షిత నీరు అందించే బాధ్యత తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు.

షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తామని చెప్పిన జగన్, అధికారంలోకి వచ్చాక నిధులు పక్కదారి పట్టించారు. మన ప్రభుత్వం వచ్చాక చెరుకు రైతులు, కార్మికులను ఆదుకుంటాం.

ఉపమాక గుడిని రూ.10కోట్లతో అభివృద్ధి చేస్తే ఈ ప్రభుత్వం రూపాయి కూడా కేటాయించలేదు.. మన ప్రభుత్వం వచ్చాక నిధులు కేటాయించి మరింత అభివృద్ధి చేస్తాం. మత్స్యకారులకు వలలు, బోట్లు, ఐస్ బాక్సులు, మోపెడ్లు, పెన్షన్లు కూడా ఇచ్చాం. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక రావాల్సిన సంక్షేమ పథకాలను రద్దు చేసింది. దామాషా ప్రకారం నిధులు కేటాయించి ప్రోత్సహిస్తామని లోకేష్ చెప్పారు.



















# మద్యంపై అప్పు తెచ్చిన ముఖ్యమంత్రి జగన్ ఒక్కడే

## - నర్సీపట్నం శంఖారావం సభలో అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం: మద్యనిషేధం తర్వాతే ఓట్లు అడుగుతానని చెప్పిన జగన్ మాట తప్పి మడమ తిప్పారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, నర్సీపట్నం నియోజక వర్గ ఇన్‌ఛార్జి చింతకాయల అయ్యన్నపాత్రుడు ధ్వజ మెత్తారు. నర్సీపట్నం నియోజకవర్గం బలిఘట్టంలో మంగళవారం జరిగిన శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ నేను రాజకీయాల్లోకి వచ్చి 40 సంవత్సరాలైంది, మద్యంపై అప్పుతెచ్చిన ముఖ్యమంత్రిని ఇంత వరకు చూడలేదన్నారు. చివరకు చెత్తమీద పన్నేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి. నేను,లోకేష్ పంచాయితీరాజ్ మంత్రులుగా పనిచేసినపుడు రాష్ట్రంలో 25వేల కి.మీ.ల సీసీ రోడ్లు వేశాం. రాబోయే ఎన్నికల్లో పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఓట్లువేయాలి.

సుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తానని చెప్పిన జగన్ తాండవ, ఏటికొప్పాక, అనకాపల్లి సుగర్ ఫ్యాక్టరీలను తెగనమ్మేశాడు. నర్సీపట్నంలో టీడీపీ హయాంలో 2600 టిడ్కో ఇళ్లు నిర్మిస్తే వాటిని లబ్ధిదారులకు ఇవ్వకపోగా, కిస్తీలు కట్టాలంటూ లబ్ధిదారులకు నోటీసులు చేస్తున్నారు. పశువుల ఆసుపత్రిలో డాక్టర్లు లేరు, గడ్డి ఇవ్వడంలేదు,పశువులు చనిపోతున్నాయి. తాండవ రిజర్వాయర్ పరిధిలో 50వేల ఎకరాల ఉండగా, కనీసం గేట్లకు మరమ్మతులు చేసే దిక్కులేదు.ఏలేరు కాల్వమీద రూ.470 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ కడతానని ఇక్కడ ఎమ్మెల్యే. సీఎంను హెలీకాప్టర్‌లో తీసుకువచ్చి మరీ శంకుస్థాపన చేయించారు. దాని గతిఏమైంది? పాడేరు దగ్గర తమ అనుయాయులైన షిర్డీసాయి ఎలక్ట్రికల్స్‌కు జగన్ హైడల్ ప్రాజెక్టు ఇచ్చారు, అక్కడ నుంచి తాండవకు నీరు రాకపోతే రైతులు నష్ట పోతారు. మన హయాంలో పనిచేసిన గోపాలమిత్ర ఉద్యోగులను జగన్ రోడ్డున పడేశారు. అల్లూరి సీతారామరాజు నడయాడిన ప్రాంతం నర్సీ పట్నం. రాబోయే రోజులు మనవే...ఎవరూ మనల్ని ఆపలేరు.కొంతమంది వాలంటీర్లతో బెదిరిస్తున్నారని తెలిసింది, నాపై 15 కేసులు పెట్టారు... ఏం చేశారు, భయపడే ప్రసక్తేలేదు. నరనరాల్లో ఎన్టీఆర్ పౌరుషం ఉంది, నేను బతికి ఉండగా కార్యకర్తలపై ఈగ వాలనీయను. వైసీపీకి ఓటువేయక పోతే పథకాలు పోతాయంటున్నారు... తీసివేయడానికి వారెవరు? మేము అధికారంలోకి వచ్చాక అందరికీ ఇస్తాం. ఆడుదాం ఆంధ్ర పేరుతో రూ.800 కోట్లను దుర్వినియోగం చేశారు. ఇప్పుడు సిద్ధం అంటున్నారు... జైలుకు పోవడానికి సిద్ధమా? మన కోసం కాదు, రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించాలని అయ్యన్నపాత్రుడు పిలుపు ఇచ్చారు.

# రాష్ట్రంలో అరాచకపాలన

## - నర్సీపట్నం జనసేన సమన్వయకర్త సూర్యచంద్రరావు

నర్సీపట్నం: రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోంది, ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు, దీనికి విరుగుడు జనసేన-టీడీపీ ప్రభుత్వమే అని నర్సీపట్నం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త సూర్య చంద్రరావు అన్నారు. నర్సీపట్నం నియోజకవర్గం బలిఘట్టంలో మంగళవారం జరిగిన శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో నియోజక వర్గంలో రైతులు పలు ఇక్కట్లు పడుతున్నారన్నారు. గొలుగొండలో 500 ఎకరాల ఈనాం రైతులు పట్టాలు లేక ఇబ్బంది పడుతున్నారు. తాండవ రిజర్వాయర్ గేట్లకు మరమ్మతులు చేయాలని కోరితే, ఇప్పటివరకు పట్టించుకోకుండా ఇప్పుడు లోకేష్ వస్తున్నాడని తెలిసి రూ. 10లక్షలు విడుదల చేశారు. నర్సీపట్నంలో ప్రాంతీయ ఆసుపత్రి 11 మండలాలకు ఆధారం, అలాంటి ఆసుపత్రిలో సెల్‌ఫోన్ లైట్లలో ఆపరేషన్లు చేసే పరిస్థితి దాపురించింది. మున్సిపాలిటీ పరిధిలో కుళాయిలు ఇస్తామని గోతులు తవ్వేసి వదిలేసి వెళ్లారు. జనసేన-టీడీపీ కూటని ప్రజలంతా ఆదరించి, రాబోయే ఎన్నికల్లో ఘనవిజయం చేకూర్చాలని సూర్యచంద్రరావు పిలుపు ఇచ్చారు.

# జగన్‌ది రాక్షస పాలన

## - పాయకరావుపేట జనసేన సమన్వయకర్త గెడ్డం బుజ్జి



పాయకరావుపేట: ముఖ్యమంత్రి జగన్ రావణాసురుడిలా ప్రజలను వేధిస్తున్నారు, ఈ రాక్షస పాలననుండి ప్రజలకు విముక్తి కలగాలంటే టీడీపీ-జనసేన ప్రభుత్వం రావాలని పాయకరావుపేట నియోజకవర్గ జనసేన సమన్వయకర్త గెడ్డం బుజ్జి అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం కోటవురట్లలో మంగళవారం జరిగిన శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ ప్రజావేదిక కూల్చివేత విధ్వంసంతో జగన్‌పాలన ప్రారంభించారని విమర్శించారు. నియోజకవర్గంలో కొప్పాక, తాండవ సుగర్ ఫ్యాక్టరీలను మూసేసి, 15వేల మంది రైతులు, 2వేల మంది కార్మికులను రోడ్డున పడేశారు. ప్రభుత్వం ఒక్కొక ఫ్యాక్టరీకి రూ.10 కోట్లు బకాయిలు ఇవ్వాలి. మత్స్యకారుల జీవనోపాధిని కూడా జగన్ ప్రభుత్వం దెబ్బ తీసింది,రాబోయే రోజుల్లో ఓటుఅనే బటన్ నొక్కి జగన్‌ను ప్రజలంతా ఇంటికి పంపాలి. చిన్నవాడైనా లోకేష్ సహనం, ఓపికతో ముందుకు కదులుతున్నారు, ఇటువంటి నేత రాష్ట్రానికి అవసరం. జగన్ వచ్చాక పోలవరం ప్రాజెక్టు పనులు 2శాతం కూడా పూర్తిచేయలేదు. రాష్ట్రానికి పట్టిన పీడ వదలాలంటే సైకో జగన్ పోవాలి,సైకిల్-గ్లాసు రావాలని బుజ్జి పిలుపు ఇచ్చారు.

# నర్సీపట్నం కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు

నర్సీపట్నం నియోజకవర్గంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం అమలులో ప్రతిభ కనబర్చిన కార్యకర్తలకు యువనేత నారా లోకేష్ ప్రశంసాపత్రాలు అందజేశారు. బాబు సూపర్ -6 కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.



# లోకేష్ శంఖారావంతో వైసీపీ గుండెల్లో రైళ్లు

## - పాయకరావుపేట టీడీపీ ఇన్‌ఛార్జి వంగలపూడి అనిత



పాయకరావుపేట: తాత ఎన్టీఆర్ పౌరుషం, నాన్న చంద్రబాబు ఆశయాలు పుణికి పుచ్చుకున్న నేత, కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న దమ్మున్న నేత మన లోకేష్ అని తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు, పాయకరావుపేట టీడీపీ ఇన్‌ఛార్జి వంగలపూడి అనిత అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం కోటవురట్లలో మంగళవారం జరిగిన శంఖారావం సభలో ఆమె మాట్లాడుతూ లోకేష్ శంఖారావంతో వైసీపీ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. నాలుగున్నర సంవత్సరాలు పబ్జీ ఆడుకుంటూ గడిపేసిన జగన్... ఇప్పుడు కలుగులోనుంచి బయటకువచ్చి సిద్ధం అంటున్నారు. టీడీపీ వస్తే సంక్షేమం ఉండదని వాలంటీర్లతో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. పెన్షన్ రూ. 1000 పెంచడానికి జగన్‌కు అయిదేళ్లు పట్టింది, అయిదేళ్ల టీడీపీ హయాంలో రూ. 200 పెన్షన్‌ను రూ.2 వేలు చేసిన ఘనత చంద్రబాబుది. చంద్రబాబు సంక్షేమం పుట్టే బిడ్డ నుంచి శ్మశానానికి వెళ్లే వరకు దీర్ఘకాలంగా కొనసాగుతుంది. 2014-19 మధ్యలో రాష్ట్రానికి స్వర్ణయుగం.మనం శంకుస్థాపన చేసిన ఆక్వా పార్కు ప్రాజెక్టుకు మళ్లీ శంకుస్థాపన చేసి రూ.30కోట్లు కొట్టేశారు. ఇంటింటికీ కుళాయి ఇచ్చే వాటర్ ప్రాజెక్టుకు మన హయాంలో రూ.180 కోట్లు మంజూరు చేస్తే, వైసీపీ వచ్చాక అటకెక్కించారు. నియోజకవర్గానికి ఏదైనా పరిశ్రమ వచ్చిందంటే అది తెలుగుదేశంపార్టీ హయాంలోనే.సుమారు రూ.1500 కోట్లతో మేం అభివృద్ధి చేశాం,ఎవరేం చేశారో చర్చకు మేం సిద్ధం, మీరు సిద్ధమా?

రాబోయే ఎన్నికల్లో పాయకరావుపేటలో ఉమ్మడి అభ్యర్థిని 30వేల మెజారిటీతో గెలిపించడానికి పార్టీ కేడర్ సిద్ధంగా ఉన్నారు.రాబోయే 50రోజుల్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రాష్ట్ర రాజకీయ గతిని మార్చబోతున్నారు. చంద్రబాబు నాయుడు అనే నేను.. అనే ప్రమాణం వినేవరకు అందరూ అవిశ్రాంతంగా కృషిచేయాలని అనిత పిలుపు ఇచ్చారు.



### పాయకరావుపేట కార్యకర్తలకు

# ప్రశంసాపత్రాలు

పాయకరావుపేట నియోజకవర్గంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మెరుగైన పనితీరు కనబర్చిన కార్యకర్తలకు యువనేత నారా లోకేష్ ప్రశంసాపత్రాలు అందజేశారు. బాబు సూపర్ - 6 కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు.

# కాకినాడలో ఇష్టానుసారం పోలింగ్ బూత్‌లు మార్చేశారు

- **ఒకే కుటుంబంలోని ఓటర్లను చెల్లాచెదురు చేశారు**
- **వైసీపీ ఎమ్మెల్యేతో మున్సిపల్ కమిషనర్, టీపీఆర్ఓ కుమ్మక్కు**
- **తక్షణం చర్యలు తీసుకోవాలి**
- **రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి లేఖ రాసిన ఎంఏ షరీఫ్**

కాకినాడ: కాకినాడ నగరంలో అధికారులు వైసీపీతో కుమ్మక్కయి ఇష్టానుసారం ఓటర్ల పోలింగ్ బూత్‌లను చెల్లాచెదురు చేసి ఓటర్లను గందరగోళానికి గురిచేస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ ఆరోపించారు.

ఈ విషయంలో తక్షణం జోక్యం చేసుకుని తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి షరీఫ్ మంగళవారం ఒక లేఖ రాశారు. కాకినాడ మునిసిపల్ కమిషనర్ నాగ నరసింహారావ్, టీపీఆర్ఓ మానె కృష్ణ మోహన్‌లు అధికారపార్టీ తొత్తులుగా మారి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. వీరి వ్యవహారం శైలిపై టీడీపీ కాకినాడ సిటీ కో-ఆర్డినేటర్ తుమ్మల రమేష్ జిల్లా ఎన్నికల అధికారులకు ఫిర్యాదు కూడా చేశారు. అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కాకినాడలోని రాజీవ్ గృహకల్ప జీ ప్లస్ 2 బిల్డింగు పరిసరాలలోని 83, 91 పోలింగ్ బూతుల్లో నమోదు చేసుకున్న 10 వేల ఓట్లలో ఎవరి ఓటు ఏ పోలింగ్ బూత్‌లో ఉందో అర్థంకాని పరిస్థితి. ఒక కుటుంబానికి చెందిన ఓట్లు ఒకే పోలింగ్ బూత్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అనేకమార్లు వినతి పత్రాలు సమర్పించినా పట్టించుకోలేదు. ఒకే కుటుంబం లోని ఓటర్లను జంబుల్ చేసి ఎక్కడపడితే అక్కడ ఇష్టానుసారం పోలింగ్ బూత్‌లు మార్చేశారు. కాకినాడ వైకాపా ఎమ్మెల్యే ఆదేశాలతో నాగనరసింహారావు అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తూ ఓటర్ల బూత్‌లను మార్పు చేయించారు. దీంతో తమ ఓట్లు ఎక్కడున్నాయో వెతుక్కోలేక ఓటర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

ఈ నెల 12న నాగనరసింహారావు, మానె కృష్ణమోహన్‌లు కాకినాడ సిటీ ఎమ్మెల్యే ఆదేశాలతో వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. వీరు ఇటువంటి సమావేశాలు జరపకుండా కాకినాడ జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేయగలరు. ప్రతిపక్షాలపై వివక్ష చూపుతూ అధికారపార్టీకి తొత్తులుగా మారిన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని షరీఫ్ విజ్ఞప్తి చేశారు.

చైతన్యరథం

# సీపీఎస్ రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టండి

**- యువనేత లోకేష్‌కు సీపీఎస్ ఉద్యోగుల వినతిపత్రం**



మాడుగుల: రాష్ట్రంలో సీపీఎస్, జీపీఎస్ రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు.. యువనేత లోకేష్‌కు విజ్ఞప్తిచేశారు. మాడుగులలో సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం యువనేతకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో 3.80 లక్షలమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు సీపీఎస్ పరిధిలో ఉన్నారని, సీపీఎస్ ను రద్దుచేసి, ఓపీఎస్‌ను అమల్లోకి తెచ్చేలా ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు. గోపాలమిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలని అనకాపల్లి గోపాలమిత్ర సంఘం ప్రతినిధులు విజ్ఞప్తిచేశారు. 1999లో చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన గోపాలమిత్ర పథకాన్ని వైసీపీ ప్రభుత్వం వచ్చాక నిర్వీర్యం చేసిందని వాపోయారు. అధికారంలోకి వచ్చాక గోపాలమిత్రలకు న్యాయం చేయాలన్నారు. యువనేత లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రం విడిపోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నపుడు సైతం ఉద్యోగులకు 43శాతం ఫిట్‌మెంట్ ఇచ్చామని చెప్పారు. వారం రోజుల్లో సీపీఎస్ రద్దుచేస్తానన్న జగన్, అధికారంలోకి వచ్చాక అందరిలాగానే ఉద్యోగులను కూడా మోసగించారని తెలిపారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆయా సంఘాలతో చర్చించి సముచితమైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. గోపాలమిత్రల సేవలను సమర్థవంతంగా వినియోగించుకుంటామన్నారు.



## యువనేత లోకేష్‌ను కలిసిన దివ్యాంగులు

**అధికారంలోకి వచ్చాక ఆదుకోవాలని విన్నపం**



మాడుగుల: మాడుగల శంఖారావం సభకు హాజరైన యువనేత లోకేష్‌ను రావికమతం మండల దివ్యాంగుల సమాఖ్య సంక్షేమ సంఘం ప్రతినిధులు కలిసి వినతిపత్రం సమర్పించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తెలంగాణలో మాదిరి ఏపీలో కూడా రూ. 6 వేల పెన్షన్ ఇవ్వాలి. దివ్యాంగులకు సంక్షేమ శాఖ, సహకార సంస్థకు తగిన బడ్జెట్ కేటాయించాలి. దివ్యాంగులకు ఇంటిస్థలంతోపాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలి. అంత్యోదయ రేషన్ కార్డులు ఇచ్చి ఉచితంగా 35కిలోల బియ్యం ఇవ్వాలి. దివ్యాంగుల హక్కుల చట్టం 2016లో ఉన్న అన్ని జీఓలను అమలుచేయాలి. నామినేటెడ్ పోస్టుల్లో 5శాతం రిజర్వేషన్ కల్పించాలి. దివ్యాంగులకు అన్నిరకాల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి. దివ్యాంగులను సకలాంగులు వివాహం చేసుకుంటే రూ.3లక్షల ప్రోత్సాహకాన్ని అమలుచేయాలి. ప్రతి మండలంలో దివ్యాంగుల సామాజిక భవనం నిర్మించాలి. దివ్యాంగులకు మెరుగైన విద్య, వైద్యం, క్రీడా సదుపాయాలు కల్పించాలి. అన్ని ప్రభుత్వ శాఖల్లో దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీచేయాలి. 70శాతం పైబడి వైకల్యం కలిగిన దివ్యాంగులకు త్రీవీలర్ స్కూటర్లను ఇవ్వాలి. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ప్రతిఏటా డిసెంబర్ 3వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని దివ్యాంగులు కోరారు. యువనేత లోకేష్ స్పందిస్తూ... దివ్యాంగుల సమస్యలన్నింటినీ పరిశీలించి రాబోయే ప్రజాప్రభుత్వం న్యాయం చేస్తుందని హామీ ఇచ్చారు.

## జగన్ పాలనలో రాష్ట్రం అల్లకల్లోలం

**- మాడుగుల టీడీపీ ఇన్‌ఛార్జి పీవీజీ కుమార్**



మాడుగుల: దేశంలో ఏ పార్టీలోలేని విధంగా కార్యకర్తల సంక్షేమానికి యువనేత లోకేష్ కృషి చేస్తున్నారని మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పీవీజీ కుమార్ అన్నారు. మాడు గులలో మంగళవారం జరిగిన శంఖారా వం సభలో ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ ఇచ్చిన పాపానికి దుర్మార్గుడు జగన్ రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తున్నా డని విమర్శించారు. చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉన్నపుడు పండుగల సమ యంలో కానుకలు ఇచ్చి పేదల కడుపు నింపేవారు. 2014-19వరకు చంద్రబా బు అమలుచేసిన సంక్షేమ కార్యక్రమా లను జగన్ ఎందుకు అమలు చేయలేక పోయారు. సూపర్-6 కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలం తా ఉత్సాహంగా ముందుకుసాగాలి. గత నాలుగేళ్లుగా ఇసుక, మట్టి పేరుతో దోచుకోవడం తప్ప ఈ నియోజకవర్గం లో వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదు. మాడుగుల కోటలో రాబోయే ఎన్నికల్లో పసుపుజెండా ఎగురవేయడానికి అరుపా ర్టీల కార్యకర్తలు కృషిచేయాలి. మాడుగు ల నియోజకవర్గాన్ని చంద్రబాబునాయు డుకు కానుకగా ఇవ్వాలని పిలుపు ఇచ్చారు.

## వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

**- మాడుగుల జనసేన సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణ**



మాడుగుల: మాడుగుల నియోజక వర్గంలో గత రెండు ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించినా ఇక్కడ జరిగిన అభివృద్ధి శూన్యమని మాడుగుల జన సేన సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణ అన్నారు. మాడుగులలో మంగళవారం జరిగిన శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో కనీసం రవాణా సౌకర్యం కూడా లేదన్నారు. ఇక్కడ అన్ని వనరులు ఉన్నా అభివృద్ధి మాత్రంలేదు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కూడా నియోజక వర్గ పరిధిలోని రైవాడ నీళ్లువెళ్తున్నాయి. మాడుగుల నియోజకవర్గంలో పెద్దఎత్తు న కూరగాయలు పండుతాయి, ఇక్కడ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరే జిలు ఏర్పాటుచేయాలి. రానున్న ఎన్ని కల్లో టీడీపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థిని 30వేల మెజారిటీతో గెలిపిస్తాం. చోడవ రం సుగర్ ఫ్యాక్టరీ మూసివేయడం వల్ల రైతాంగం చెరకు పండించడం ఆపేశా రు, 2024లో ప్రజాప్రభుత్వం వచ్చాక చెరకుకు రూ.3,500 మద్దతు ధర అం దించాలని రాయపురెడ్డి కృష్ణ కోరారు.

## మాడుగుల కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు ఇచ్చిన యువనేత లోకేష్





*మాడుగుల నియోజకవర్గంలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మెరుగైన పనితీరు కనబర్చిన కార్యకర్తలకు యువనేత లోకేష్ ప్రశంసాపత్రాలను బహూకరించారు. అదే స్ఫూర్తితో బాబు సూపర్ - 6 కార్యక్రమాలను కూడా బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా కడుపులో పెట్టుకొని చూసుకుంటానని భరోసా ఇచ్చిన ఇచ్చారు. పార్టీ కార్యక్రమాలను చురుగ్గా ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యకర్తలకు రాబోయే ప్రభుత్వంలో రికమండేషన్లతో పనిలేకుండా నామినేటెడ్ పదవులు ఇస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.*



# అందని ద్రాక్ష పుల్లనన్నట్టు..

## విజయసాయి వ్యాఖ్యలపై మండిపడ్డ షరీఫ్

- మతతత్వ రాజకీయాలకు పెట్టింది పేరు జగన్‌రెడ్డి
- సీఏఏకు బేషరతుగా పార్లమెంటులో మద్దతు ఇచ్చింది వైసీపీ కాదా?
- ముస్లింల మనోభావాలను గుర్తించకుండా విప్ జారీ చేసి మరీ మద్దతు ఇవ్వలేదా?
- జగన్ పాలనలో మైనారిటీలకు అన్ని ఇబ్బందులే

అమరావతి: సెక్యులర్ భావాలకు అనుకూలంగా ఉన్న బిల్లులకు మాత్రమే పార్లమెంట్‌లో వైసీపీ మద్దత ఇచ్చిందని ఆ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి చెప్పటం పచ్చి అబద్ధమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ స్పష్టం చేశారు. మతతత్వ పార్టీతో పొత్తు పెట్టుకొనేది లేదని, టీడీపీని నమ్మొద్దు అని విజయసాయిరెడ్డి మాట్లాడటం అందని ద్రాక్ష పుల్లన చందంగా ఉందని ఒక ప్రకటనలో షరీఫ్ ఎద్దేవా చేశారు. బీజేపీతో పొత్తు కోసం జగన్ చేయని ప్రయత్నం లేదు. అవినీతిలో, నేరాల్లో పీకల్లోతు కూరుకుపోయిన వైకాపాతో పొత్తుకు బీజేపీతో సహా అన్ని పార్టీలు విముఖత చూపుతున్నాయనేది నిజం. బీజేపీ ఏ బిల్లు ప్రవేశపెట్టినా వ్యతిరేకించబోమని సాక్షాత్తు విజయసాయిరెడ్డి 2019, డిసెంబర్ 20న పార్లమెంట్‌లోనే చెప్పారు. గడిచిన 5 ఏళ్లుగా బీజేపీ ప్రవేశపెట్టిన అన్ని బిల్లులను జగన్ రెడ్డి సమర్థించారు. ఎన్డీఏ ప్రభుత్వం మైనారిటీలకు వ్యతిరేకంగా సీఏఏ (జాతీయ పౌరసత్వ సవరణ) బిల్లు ప్రవేశపెట్టినప్పుడు ముస్లింల మనోభావాలను పట్టించుకోకుండా స్వార్థ ప్రయోజనాల కోసం విప్ జారీ చేసి మరీ బేషరతుగా మద్దతు తెలిపారు. ఎన్నికల సమయంలో మైనారిటీ ఓట్ల కోసం మతతత్వ పార్టీలంటూ జగన్నాటకాలకు తెర తీస్తున్నారు.

గడిచిన 5 ఏళ్లుగా జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలోని మైనారిటీలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. మైనారిటీ సబ్‌ప్లాన్ ను నీరుగార్చారు. షాదీ తోఫా పథకాన్ని అటకెక్కించారు. రంజాన్ తోఫాను రద్దు చేశారు. హజ్‌హౌస్ ల నిర్మాణాలను నిలిపివేశారు. మసీదులు, షాదీఖానాలకు నిధులు విడుదల చేయలేదు. మైనారిటీలపై దాడులు పెరిగిపోయాయి. వైసీపీ నాయకులు ఒత్తిడితో నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకునేలా చేశారు. చిత్తూరు జిల్లా, పలమనేరులో పదవ తరగతి చదువుతున్న బాలిక మిస్బా ఆత్మహత్య చేసుకునేలా ఒత్తిడి తెచ్చారు. లౌకిక విధానంలో మత సామరస్యం, శాంతియుత సోదర భావంతో కూడుకున్న విధానాలతో, కులాలకు మతాలకు అతీతంగా శాంతిని కాపాడింది తెలుగుదేశం పార్టీ. 1983కు ముందు మత ఘర్షణలకు మారుపేరుగా నిలిచిన



హైదరాబాద్ పాత బస్తీలో శాంతియుత వాతావరణం నెలకొల్పి మత సామరస్యాన్ని కాపాడిన చరిత్ర తెలుగుదేశం పార్టీదే అని షరీఫ్ స్పష్టం చేశారు.

# సందేహ సందోహం!!

## ఒక్క సభతో 'సిద్ధం'గతి మారుతుందా? | జాకీలెన్నిపెట్టినా.. సినిమా అట్టర్ ఫ్లాపే

**కపట సాక్షి**

జగన్‌రెడ్డికి 'సందేహం' తీరిందట!

అదీ -రాప్తాడు సభకొచ్చిన జన సందోహాన్ని చూసి!!

గత ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడులో -ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి 'సిద్ధం' కవాతు సాగించారు. అంతకుముందు భీమిలీ, దెందులూరుల్లోనూ 'సిద్ధ'మంటూ వైసీపీ కవాతుకు దిగినా -గెలుపుమీద సందేహాలు ముసురుతూనే ఉన్నాయన్నది.. రెడ్డిగారి బృందం చెప్పకనే చెబుతున్న మాట. జగన్‌రెడ్డి అవినీతి మానస పుత్రిక 'సాక్షి'లో మంగళవారం పతాక శీర్షిక సారాంశమదే. తెలుగు రాష్ట్రాల చరిత్రలో మున్నెన్నడూ లేనివిధంగా ప్రభం'జన'మై.. జగన్‌కు కొట్టిన 'జై'లు చూశాకే -వైసీపీ మూక మనసుల్లో పాతుకున్న సందేహాలు దూదిపింజెల్లా ఎగిరిపోయాయంటూ మరోసారి పులిహోర కలిపింది. కపటాలనే వండి వార్చే 'సాక్షి' కథనానికి సంబంధించిన నేపథ్యాన్ని, వాస్తవాలను పరిశీలించటం సముచితం.

పాలనపట్ల రాష్ట్ర ప్రజానీకంలో వ్యక్తమౌతున్న తీవ్ర వ్యతిరేకతను -తాడేపల్లి గుదారానికి నిఘా విభాగాలు ముందే తీసుకెళ్లాయి. వేగుల సారాంశంతో ఓటమి అనివార్యమని గ్రహించాడు ముఖ్యమంతి జగన్. పార్టీ నాయకులు, శ్రేణుల్లో కదపటి ఆశను నింపడానికి 'సిద్ధం' కవాతుకు శ్రీకారం చుట్టాడు. మొదటి రెండు సభలు ఉత్తరాంధ్రలోని భీమిలి, ఉత్తర కోస్తాలోని దెందులూరులో నిర్వహించారు. అధికార యంత్రాంగాన్ని భారీగా దుర్వినియోగం చేసి, పథకాలు ఆగిపోతాయన్న బెదిరింపులతో లబ్ధిదారులను సభలకు ఈడ్చుకొచ్చినా.. తేబడినవారు జగన్‌రెడ్డి ప్రసంగాల ప్రారంభానికి ముందే రిటర్న్ బస్సులెక్కేశారు. ఖాళీ కుర్చీలతో సభా మైదానాల సొబగు -ఒక్క 'సాక్షి' వినా.. పత్రికలన్నిటిలో ప్రముఖంగా ప్రచురితమైంది. సందేహాలు అలముకున్న జగన్ బృందం బుర్రల్లో బెంబేలూ మొదలైంది. దిగులు దులుపుకుని, ధైర్యాన్ని చిక్కబట్టడానికి -రాయలసీమలోని రాప్తాడును టార్గెట్ చేసింది వైసీపీ టీమ్. సభను సక్సెస్ చేయడానికి -నానా గడ్డీ కరిచి, అడ్డదార్లు తొక్కి.. రాష్ట్రాన్ని నానా యాతన పెట్టి.. ఆనక ఫొటోల్లో కనిపించిన తలకాయలను లెక్కలేసుకుని సంబరాలు చేసుకుంది వైసీపీ బృందం. తెలుగు రాష్ట్రంలో సాగిన చారిత్రక సభలతో, ఆ సభలకు హాజరైన జనంతో, సభా మైదాన విస్తీర్ణ ఎకరాలతో లెక్కలు పోల్చుకుని చంకలు కొట్టేసింది సాక్షి

కాని -జగన్‌రెడ్డి రాప్తాడు సభకు అధికార మదంతో 5 వేల ఆర్టీసీ బస్సులను తరలించారు. మూడు రోజులపాటు సీమ ప్రజలను తిప్పలు పెట్టారు. కిలోమీటర్ల మేర జాతీయ రహదారి రూటే మార్చేశారు. మొక్కుబడి 'సిద్ధా'నికి తరలివచ్చిన బలవంతపు జనానికి మందు సీసాలు, బిరియానీ పాకెట్లు శక్తిమేరకు అందించబడ్డాయి. ఇంత యాగీ చేసి, బండ చాకిరికి దిగినప్పటికీ.. వేలల్లో హాజరైన జనాన్ని లక్షల్లో వచ్చినట్టు ప్రచారం చేసుకోక తప్పలేదు. ఆ అబద్ధాన్నే తానూ నమ్ముతూ -'హమ్మయ్య! మా అనుమానాలు తీరాయి. జనమింకా జగన్‌తోనే ఉన్నార'ని ఆత్మవంచన చేసుకుంటుంది వైసీపీ. దానికే కాస్త మసాలా అద్ది -జగన్‌పట్ల నమ్మకం కోల్పోతున్న పార్టీ శ్రేణుల్లో కదలిక తెచ్చే ప్రయత్నం చేస్తోంది కపట సాక్షి.



ఆంధ్ర జ్యోతి ఫొటోగ్రాఫర్‌పై వైసీపీ బ్యాచ్ మూకుమ్మడి దాడి (ఫైల్)

**మరి ఈ ప్రశ్నలకు సాక్షి సమాధానమేంటి?**

1. రాప్తాడు సభ ప్రభం'జనమే అయితే-ఖాళీ కుర్చీల ను, నిండని గ్యాలరీలను ఫొటోలు తీస్తున్న ఆంధ్ర జ్యోతి ఫొటోగ్రాఫర్‌పై వైసీపీ బ్యాచ్ మూకుమ్మడి దాడెందుకు?
2. ప్రజా మద్దతుపట్ల అంత నమ్మకముంటే.. ప్రజా స్వామ్యంపట్ల గౌరవముంటే.. ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభమైన మీడియాపై తన మూకలు పైశాచిక దాడికి పాల్పడినా -జగన్ ఉలకడెందుకు?
3. సందేహం లేదు.. రాప్తాడు సభ జగన్ గెలుపు ప్రభంజనానికి సంకేతమేనని వెంటనే 'బృంద' గానం అందుకున్నారంటే -సభ జరిగేదాక జగన్ టీంలో రానున్న ఎన్నికలపట్ల నమ్మకం లేనట్లేగా?
4. భీమిలి, దెందులూరుల్లో రెండు సిద్ధం సభలు జరిగిన తరువాతా - జగన్ బృందంలో గెలుపు సందేహాలు ముసిరినట్టేగా?
5. ఎన్నికల గెలుపుపట్ల జగన్‌రెడ్డిలో అంతవిశ్వాసమే ఉంటే-సిట్టింగులకు టిక్కెట్టు ఎందుకెగ్గొట్టినట్లు?
6. ఎన్నికలు ఎదుర్కోడానికి పార్టీ 'సిద్ధం' అనుకుంటే -పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు బరిలోకి దిగడా నికి విముఖత చూపడమెందుకు?
7. పలువురు వైసీపీ నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీ లు తెలుగుదేశంవైపు ఎందుకు మొగ్గుతున్నట్లు?
8. ప్రజా మద్దతు జగన్‌వైపే ఉంటే-వందల కోట్లు డిపాజిట్ చేయమని అభ్యర్థులను అడగటమెందు కు? ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబును అడ్డగో లుగా తిడితేనే టిక్కెట్ ఇస్తానని షరతులెందుకు?
9. గత ఐదేళ్లుగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నమ్మిన బంట్లుగా ఉండి, ఉచ్చనీచాలు మరచి చంద్రబాబుపై వ్యక్తిగతంగా దాడిచేసిన పలువురికి -చివరి క్షణంలో టిక్కెట్లు లేవని దగా చేయడ మెందుకు?
10. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి బలవంతంగా చేయించిన 'గడప గడపకు ప్రభుత్వం'లో -అధికార పార్టీ ఎమ్మెల్యేలను ప్రజలు ఎందుకు నిలదీసినట్లు? పలువురు ఎమ్మెల్యేలు కార్యక్రమానికి దూరంగా ఎందుకుంటున్నట్టు?
11. 'ఎవరూ నా వెంట్రుక కూడా పీకలేరు' అని అహంకారపూరితంగా మాట్లాడిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి.. నేను ప్రజల్నే నమ్ముకున్నాను... వాలం టీర్లే నా సైన్యం, వారే వైసీపీ భావి నాయకులని నాలుక మడతేయడమేంటి?
12. 'ఇచ్చిన హామీలన్నీ అమలుపరిచాను..ప్రతి కుటుం బానికి లబ్ధి చేకూర్చాను' అని పదేపదే అసత్యాలు వల్లించే జగన్ రెడ్డి.. 'నిజమో కాదో చర్చిద్దాం రా' అని విపక్ష నేత చంద్రబాబు సవాల్ చేస్తే.. దాక్కోవడమెందుకు?

నిజానికి ఇవి-ప్రశ్నలు కాని ప్రశ్నలు. జగన్ మన సులో-సమాధానం లేని సందేహాలు కూడా. దీన్నిబట్టి చూస్తే-రాప్తాడులో జరిపినసభ ద్వారా కపట సాక్షి అల్లి న కథనం మరో అసత్యాల కూర్పేనని పసిపిల్లా డిని అడి గినా చెప్తాడు.రానున్న ఎన్నికల్లో జగన్‌రెడ్డికి అంత సీన్ లేదని..అతని డ్రామాలకు తెర దించటానికి ప్రజానీకం 'సిద్ధం' అని పరిశీలకులు ముక్తకంఠంతో చెప్తోన్న మాట.

## జగన్ గెలిస్తే రాష్ట్రం అధోగతి

**టీడీపీతో పొత్తు రాష్ట్రానికి చాలా అవసరం: పవన్**



రాజమహేంద్రవరం: వైసీపీ మరోసారి గెలిస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ప్రతిపక్ష ఓటు చీలి వైసీపీకి లబ్ధి జరగకూడదనే టీడీపీతో పొత్తు పెట్టుకున్నట్లు వివరించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీతో పొత్తు అనేది రాష్ట్రానికి చాలా అవసరం. పొత్తులో భాగంగా జనసేనకు దక్కే స్థానాల్లో మన భాగస్వామ్య పార్టీ ఓట్లు పక్కాగా దక్కించుకోవాలి. భాగస్వామ్య పార్టీ పోటీ చేసిన చోట మన ఓటు బదిలీ అయ్యేలా చూసుకోవడం కీలకం. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో మన పార్టీకి ఓట్లు బాగా పోలయ్యాయి. అక్కడ తెలుగుదేశం వరుసగా గెలిచింది అని చెబుతున్నారు. ఆ పార్టీ నాయకులతో మాట్లాడదాం. కందుల దుర్గేష్‌ను వదులుకోం. జనసేన ఒంటరిగా పోటీ చేస్తే 40 స్థానాల్లో గెలుస్తుంది. కానీ జగన్‌ని ఎదుర్కోవడానికి ఎలక్షన్ ఇంజినీరింగ్ కీలకం. మనకు రావాల్సిన ప్రతి ఓటునూ పోలింగ్ బూత్ వరకూ తీసుకువెళ్లి.. మన గుర్తు మీద పడేలా చేయాలి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకపోతే వైసీపీకి లబ్ధి జరుగుతుంది. ఆ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని పవన్ అన్నారు.

## టీడీఆర్ బాండ్లలో భారీగా అవినీతి

**- టీడీపీ నాయకుడు ఆనం రమణారెడ్డి ఆరోపణ**

నెల్లూరు: తిరుపతిలో టీడీఆర& బాండ్ల జారీలో భారీగా అవినీతి జరిగిందని టీడీపీ నాయకుడు ఆనం వెంకట రమణారెడ్డి ఆరోపించారు. నెల్లూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ 18 మాస్టర్ ప్లాన్ల రోడ్లలో కాసుల వర్షం కురిసిందన్నారు. రోడ్ల విస్తరణలో పోతున్న 60 ఎకరాల్లో ఒక్కో ఎకరాకు రూ. 59.81 కోట్లు తీసుకున్నారు. భూమికి సంబంధం లేని వారికి బాండ్లు ఇచ్చారు. తిరుపతిలో దబ్బులిస్తే ఏదైనా చేసేస్తారన్న అనుమానం కలుగుతోంది. ప్రభుత్వ సొమ్ము లెక్కలేకుండా దోచేస్తున్నారు. ఆధారాలతో చూపించినా విచారణ కూడా చేయలేదు. తెదేపా అధికారంలోకి రాగానే టీడీఆర్ బాండ్లపై విచారణ చేపడతామని స్పష్టం చేశారు.

### నూజివీడు టీడీపీ ఇన్‌ఛార్జిగా కొలుసు పార్థసారథి

అమరావతి: ఏలూరు పార్లమెంట్ పరిధిలోని నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జిగా కొలుసు పార్థసారథిని నియమించారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

## మర్రెడ్డిపై హత్యాయత్నం దుర్మార్గం

**- ఖండించిన పాతర్ల రమేష్**



విజయవాడ: తెలుగు రైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై హత్యాయత్నం చేయడం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. మర్రెడ్డిపై ఒంగోలులో డాక్టర్ రామచంద్ర రెడ్డి ఆయన అనుచరులు ఒక పథకం ప్రకారం దాడి చేయడాన్ని రమేష్ తీవ్రంగా ఖండించారు. అదే విధంగా చంద్రబాబును విమర్శించే స్థాయి మంత్రులు పెద్దిరెడ్డి, అంబటి నాగార్జునలకు లేదని చంద్రబాబును అనవసరంగా విమర్శిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. విజయవాడలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు సవాల్ విసిరి మూడు రోజులైనా స్పందించే ధైర్యం జగన్‌కు లేదన్నారు, చంద్రబాబు రాష్ట్రంలో ఏమి అభివృద్ధి చేశారో ప్రజలందరికీ తెలుసు అన్నారు. రాష్ట్రంలో జగన్ ఏమి అభివృద్ధి చేశాడో ? జగన్ చెప్పాలని ఆయన సవాల్ విసిరారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే నాటకాలు ఆడుతున్నారని రమేష్ విమర్శించారు.

### వైసీపీ గూండాలను అరెస్ట్ చేయాలి

కర్నూలులో ఈనాడు పత్రిక కార్యాలయంపై వైసీపీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అనుచరులు దాడి చేయడాన్ని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్రంగా ఖండించారు. విజయవాడ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా వైసిపి ఎమ్మెల్యే అనుచరులు ఈనాడు పత్రిక కార్యాలయంపై దాడి చేసి తాళాలను పగలకొట్టి సామాగ్రిని పగలకొట్టడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈనాడు కార్యాలయం పై దాడి చేసిన వైసిపి గుండాలపై కేసు నమోదు చేసి వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఓటమి ఖాయమని తేలడంతోనే దాడులు

- కర్నూలు ఈనాడు కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండించిన చంద్రబాబు
- కేంద్ర హోంమంత్రి, గవర్నర్‌లను ట్యాగ్ చేస్తూ చంద్రబాబు ట్వీట్

కర్నూలు ఈనాడు కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీడీపీ అధినేత చంద్రబాబు తెలిపారు. చంద్రబాబు తన స్పందనను ఎక్స్ ద్వారా తెలియజేశారు.

తన ట్వీట్‌కు కేంద్ర హోంమంత్రిని, రాష్ట్ర గవర్నర్ ను ట్యాగ్ చేశారు. ఈనాడు కార్యాలయంపై అధికార పార్టీ ఎమ్మెల్యే అనుచరుల దాడి గర్హనీయమని చంద్రబాబు పేర్కొన్నారు. కొన్నిరోజుల కిందటే ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్‌పై ఆటవిక దాడి జరిగిందని, అతడు తీవ్ర గాయాలపాలయ్యాడని... ఆ కోవలోనే నేడు కర్నూలు ఈనాడు కార్యాలయంపై దాడికి తెగబడ్డారని మండిపడ్డారు.

వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోవడం ఖాయమని తేలడంతో జగన్ తన అనుచరులను రెచ్చగొట్టి మీడియాపైనా, విపక్ష పార్టీల కార్యకర్తలపైనా దాడులకు పురిగొల్పుతున్నారు.

వీటిని హింసాత్మక చర్యలు అనండి, లేక ప్రభుత్వ ప్రాయోజిత ఉగ్రవాదం అనండి... రాష్ట్రంలో మరో 50 రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో... ప్రజల్లో భయోత్పాతాన్ని సృష్టించేందుకు చివరి ప్రయత్నంగానే ఈ దాడులు చేస్తున్నారు. ఏపీలో శాంతిభద్రతలు పూర్తి గా క్షీణించాయి. గతంలో ఇలా ఎన్నడూ లేదంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు.

# ఎస్జీటీ పోస్టులకు బీఈడీ అభ్యర్థులను ఎలా అనుమతిస్తారు?

- నిబంధనలకు విరుద్ధంగా డీఎస్సీ నోటిఫికేషన్
- రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుబట్టిన హైకోర్టు
- ఏజీ అభ్యర్థన మేరకు విచారణ నేటికి వాయిదా



అమరావతి: ఎస్జీటీ పోస్టులకు బీఈడీ అభ్యర్థులను అనుమతించడాన్ని హైకోర్టు ప్రాథమికంగా తప్పుబట్టింది. అద్దంకి వాసి బొల్లా సురేష్, మరికొందరు దాఖలు చేసిన పిటిషన్లపై మంగళవారం హైకోర్టు విచారణ జరిపింది. ఎస్జీటీ పోస్టులకు బీఎడ్ అభ్యర్థులను అనుమతించటం సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధమని పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల డీఎడ్ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారని కోర్టుకు తెలిపారు. ఎన్సీఈటీ నిబంధనలకు పూర్తి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఖాళీల భర్తీ ప్రక్రియ చేపట్టిందన్నారు.

ఎస్జీటీ అభ్యర్థులు తక్కువగా ఉన్న కారణంగానే బీఎడ్ అభ్యర్థులను అనుమతించాల్సి వస్తోందని ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ వాదనలు వినిపించారు. అర్హత సాధించిన బీఎడ్ అభ్యర్థులు రెండేళ్ల బ్రిడ్జి కోర్స్ చేసిన తర్వాతే.. బోధనకు అనుమతిస్తామన్నారు. సుప్రీంకోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా నోటిఫికేషన్ ఎలా ఇస్తారు? బ్రిడ్జి కోర్సుకి చట్టబద్ధత ఏముందని ఏజీని న్యాయస్థానం ప్రశ్నించింది. తక్షణమే నోటిఫికేషన్ నిలుపుదల చేస్తామంటూ ఉత్తర్వులిచ్చేందుకు ధర్మాసనం సిద్ధపడింది. ప్రభుత్వ వివరణ తీసుకొనేందుకు ఒక్కరోజు సమయం కావాలని ఏజీ కోర్టును అభ్యర్థించారు. ఫిబ్రవరి 23 నుంచి హాల్ టికెట్లు ఇచ్చే ప్రక్రియ కొనసాగనుందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. హాల్ టికెట్లు జారీ చేయకుండా ఉత్తర్వులు ఇస్తామని ధర్మాసనం తెలిపింది. అడ్వకేట్ జనరల్ అభ్యర్థన మేరకు తదుపరి విచారణను న్యాయస్థానం బుధవారానికి వాయిదా వేసింది.

# జగన్‌రెడ్డి నిర్లక్షంతోనే గిరిజన విద్యార్థులకు అస్వస్థత

- జగన్ రెడ్డి పాలనలో ఆశ్రమ పాఠశాలలు నిర్వీర్యం
- నాసిరకం ఆహారంతో విద్యార్థుల ఆరోగ్యంతో ఆటలు
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి నరహరి వరప్రసాద్

అమరావతి: జీలుగుమిల్లి గిరిజన సంక్షేమ హాస్టల్లో 42 మంది గిరిజన విద్యార్థుల అస్వస్థతకు గురవ్వడం గిరిజనుల పట్ల జగన్ రెడ్డి నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డాక్టర్ కొండారెడ్డి నరహరి ప్రసాద్ విరుచుకుపడ్డారు. 'జగన్ రెడ్డి పాలనలో గిరిజన సంక్షేమ హాస్టల్లో గిరిజన పిల్లలు అస్వస్థతకు గురి కావడం ఒక సాధారణ అంశంగా మారిపోయిందని ఒక ప్రకటనలో నరహరి వరప్రసాద్ విమర్శించారు. వైకాపా ప్రభుత్వంలో గిరిజనుల ఆరోగ్యానికి భరోసా లేదు. వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అనేక ఆశ్రమ పాఠశాలల్లో గిరిజన విద్యార్థులు మృత్యువాత పడిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. మన్యంలో ఇటీవల వివిధ కారణాలతో ఐదుగురు గిరిజన విద్యార్థులు మృత్యువాత పడ్డారు. విశాఖపట్నంలో గిరిజన బాలిక అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చేరితే సరైన వైద్యం అందించలేదు. చనిపోయిన శవాన్ని తీసుకుపోవడానికి అంబులెన్సు కూడా ఏర్పాటు చేయకపోతే ఆ తండ్రి బిడ్డ శవాన్ని సైకిల్‌పై తీసుకెళ్లాల్సి వచ్చింది. గుంటూరులో డయేరియా సోకి పద్మ అనే గిరిజన యువతి మరణించినా ప్రభుత్వంలో చలనం రావడం లేదు. ఆశ్రమ పాఠశాల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు వైకాపా ప్రభుత్వం మంచి పౌష్టికాహారం అందించడం లేదు. నాసిరకం ఆహారం పెడుతూ గిరిజన విద్యార్థుల ఆరోగ్యాలతో ఆటలాడుకుంటోంది. హాస్టళ్లలో ఫుడ్ మెనూ పాటించడం లేదు. చంద్రన్న ప్రభుత్వంలో గిరిజనులకు ఫుడ్ బాస్కెట్, గిరిగోరుముద్ద లాంటి పథకాలతో మంచి పౌష్టికాహారం అందించి వ్యాధి నిరోధక శక్తి పెంచితే..నేడు జగన్ రెడ్డి గిరిజనులను వ్యాధులకు బలిపెడుతున్నాడు. నాడు చంద్రన్న పాలనలో ఆశ్రమ పాఠశాలల పిల్లలు ఎవరెస్టు శిఖరం అధిరోహించేటంత ఆత్మస్థైర్యంతో చదువులు కొనసాగిస్తే..నేడు జగన్ రెడ్డి వారిని గంజాయికి బానిసలుగా మార్చాడు. నాడు చంద్రన్న గిరిజన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించి కన్నబిడ్డలా చూసుకుంటే..నేడు జగన్ రెడ్డి వారిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారు. ఐదేళ్లలో మోసపు మాటలు, హామీలు తప్ప జగన్ రెడ్డి గిరిజనులకు చేసింది ఏమీ లేదు. ఆశ్రమ పాఠశాలల్లో ఇన్ని ఘటనలు చోటుచేసుకుంటుంటే విద్యాశాఖ మంత్రిగా ఉన్న బొత్స సత్యనారాయణకు బాధ్యత లేదా? ఆశ్రమ పాఠశాలల్లో ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు అధికారులు తూతూమంత్రంగా సమీక్షలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. గిరిజనుల ఆరోగ్యం పట్ల వైకాపా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. రాష్ట్రంలో గిరిజనులు అనారోగ్యం పాలై ప్రాణాలు కోల్పోతుంటే ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ ఏం చేస్తున్నారు? వైకాపా ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా ఉన్న రాజన్నదొరకు జగన్ రెడ్డిని ప్రశ్నించే ధైర్యం లేదని నరహరి వరప్రసాద్ మండిపడ్డారు.

**కర్నూలు ఈనాడు కార్యాలయంపై**

## పాణ్యం ఎమ్మెల్యే కాటసాని అనుచరుల దాడి





కర్నూలు: కర్నూలు నగరంలోని 'ఈనాడు' ప్రాంతీయ కార్యాలయంపై పాణ్యం వైసీపీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అనుచరులు మంగళవారం మూకదాడి చేశారు. కాటసాని అనుచరులు భారీగా అక్కడకు చేరుకుని రాళ్లదాడికి పాల్పడి, కార్యాలయం తాళాలు బద్దలు కొట్టేందుకు యత్నించారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా 'ఈనాడు'లో వార్తలు ప్రచురిస్తున్నారంటూ కార్యాలయం బోర్డును ధ్వంసం చేశారు. వైకాపా జెండాలు పట్టుకొని జగన్, కాటసానికి అనుకూలంగా నినాదాలు చేశారు..

# సంక్షేమం ముసుగులో మోసాలు

## ఇవి బయటపడతాయనే చంద్రబాబు సవాల్‌పై తోకముడిచిన జగన్: జవహర్

- ఊరూరా రాజభవంతులు, లండన్‌లోనూ ప్యాలెస్ ఉన్న జగన్ పేదవాడా?
- దోపిడీ, విధ్వంసం, మోసకారి సంక్షేమం తప్ప, రాష్ట్రానికి ఏం సాధించాడని జగన్‌రెడ్డి చర్చకు వస్తాడు?
- తండ్రి ముఖ్యమంత్రి కాకముందు రూ.లక్షా 60 వేలున్న జగన్‌రెడ్డి... నేడు లక్షల కోట్లు ఎలా సంపాదించాడు
- నవరత్నాల పేరుతో ప్రజల్ని వంచించి నవమోసాలకు పాల్పడిన తీరుపై చర్చకు వచ్చినా సరే
- హామీల అమల్లో మాట తప్పడంపై అయినా చర్చకు రావాలి
- టీడీపీ ప్రభుత్వంలో సంక్షేమంపై చర్చకు నేను సిద్ధం. మంత్రులు ఎవరు వచ్చినా సరే
- టీడీపీపై విమర్శలు, చంద్రబాబుపై నిందలకే సజ్జల సలహాదారుగా ఉన్నాడా?
- తన సలహాలతో సజ్జలే జగన్‌ను చెడగొడుతున్నాడా?
- పార్టీలో ఎవరికి సీట్లు ఇవ్వాలో కూడా సజ్జలే చెబుతున్నాడా?
- సజ్జలే షాడో ముఖ్యమంత్రా.. ఆయనే రాష్ట్రాన్ని నడిపిస్తున్నాడా?

అమరావతి: టీడీపీ విసిరే ఏ సవాల్‌ను స్వీకరించే పరిస్థితిలో జగన్‌రెడ్డి లేడని, అసత్యాలతో రాష్ట్రప్రజల్ని మరోసారి మోసగించే ప్రయత్నాల్లో తీరికలేకుండా ఉన్నాడని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కేఎస్ జవహర్ ఎద్దేవాచేశారు.మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బలహీనవర్గాలకు చెందిన 120 పథకాలు.. 27 దళితుల పథకాలు రద్దుచేసిన జగన్‌రెడ్డి నిస్సిగ్గుగా పేదలకు పెత్తందార్లకు మధ్య యుద్ధం అంటున్నాడని ధ్వజమెత్తారు.

మద్యపాన నిషేధం.. సీపీఎస్ రద్దు సహా పలు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్, ముఖ్యమంత్రి అయ్యాక కుంటిసాకులు చెప్పి ప్రజల్ని ఏమార్చే పనిలో పడ్డాడు. చంద్రబాబు హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువతులకు వివాహం సందర్భంగా పెళ్లికానుక కింద ఆర్థికసాయం అందింది. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో ఆ పథకం పూర్తిగా అటకెక్కింది. టీడీపీ పలుమార్లు పెళ్లికానుక పథకంపై నిలదీయడంతో చివరకు మొక్కుబడిగా అమలు చేస్తున్నాడు. టీడీపీ ప్రభుత్వంలో వివిధ వర్గాలకు అమలైన అనేక సంక్షేమ పథకాల్ని రద్దుచేసిన ఘనుడు ఈ ముఖ్యమంత్రి అని జవహర్ విమర్శించారు.

### భారీప్యాలెస్‌లు నిర్మించుకున్న జగన్‌రెడ్డి పేదవాడా?

ఎవరు పెత్తందారు జగన్‌రెడ్డి? నీ తండ్రి ముఖ్యమంత్రి కాకముందు నీ ఆస్తి ఎంత? ఇప్పుడు నీకున్న అస్తులెన్ని? అప్పుడు రూ.1,60,000లు ఉన్న జగన్ ఆస్తి, నేడు లక్షల కోట్లు ఎలా అయ్యింది? తన ఇద్దరు పిల్లలు, భార్యతో నివాసం ఉండటానికి బెంగుళూరులో 23 ఎకరాల్లో 60గదులతో రాజమహల్ నిర్మించుకున్న జగన్‌రెడ్డి పేదవాడా? జూబ్లీహిల్స్‌లోని లోటస్ పాండ్, తాడేపల్లి ప్యాలెస్, ఇడుపుల పాయలోని రాజభవనాలు నీవి కావా జగన్‌రెడ్డి? జగన్‌రెడ్డి పేదవాడు అనడానికి ఇవే ఉదాహరణలు.ఇవేకాక తనకు అడ్డం తిరిగేవారిని, తనను ఎదిరించేవారిని అంతం చేయడానికి పులివెందులలో జగన్‌కు మరో నేరాల నిలయం ఉంది. ఇడుపుల పాయలో 650 ఎకరాల్లో ఫామ్ హౌస్ ఉంది. వీటన్నింటితో పాటు కడపలో మరో విలాసవంతమైన భవనం ఉంది. ఇవన్నీ జగన్‌రెడ్డి పేదరికానికి నిలువెత్తు నిదర్శనాలు. ఉన్న ఆస్తులు..భవనాలు చాలవన్నట్టు విశాఖపట్నంలో రూ.500 కోట్ల ప్రజల సొమ్ముతో ఏకంగా రుషికొండపైనే మరో భారీ ప్యాలెస్ నిర్మించుకుంటున్నాడు. ఇన్ని పెద్ద భవనాలున్నా... ఏదైనా తేడా వచ్చి దేశం విడిచి పారిపోవాల్సి వస్తే లండన్లో తలదాచుకోవడానికి అక్కడ ముందే ఒక భారీభవనం కొని పెట్టుకున్నాడని జవహర్ దుయ్యబట్టారు

### ముఖ్యమంత్రి అయ్యాక చేసిన దోపిడీకి అంతే లేదు..

ఈ 5 ఏళ్లలో ప్రజలిచ్చిన అధికారంతో గతంలో తనకున్న ఆస్తుల కంటే జగన్ అనేక రెట్లు ఎక్కువగా సంపాదించాడు. సెంటు పట్టాల పేరుతో నివాసానికి పనికిరాని స్థలాలను పేదలకు ఇచ్చి, ఆ ముసుగులో వేల కోట్ల రూపాయలు దోచేశాడు. అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూముల్ని కొల్లగొట్టాడు. రాష్ట్రంలోని ఖనిజ సంపదను లూటీ చేశాడు. ఇసుక అమ్మకాలతో రూ.50 వేల కోట్లు దోచేశాడు. కల్తీ మద్యం అమ్మి రూ.2లక్షల కోట్లు కొల్లగొట్టాడు. ఇలాంటి ఎన్నో దోపిడీ కథలు... జగన్‌రెడ్డి నిజంగా పేదవాడు అనడా నికి నిదర్శనాలు. లక్షా 60వేల రూపాయల నుంచి లక్షల కోట్లు ఎలా సంపాదించాడనే అంశంపై జగన్‌రెడ్డి చర్చకు రావాలి జవహర్ సవాల్ విసిరారు.



### జగన్ సంక్షేమం ఆవగింజంతే

చంద్రబాబు గతంలో ప్రజలకు అందించిన సంక్షేమం ఆకాశమంత అయితే, ఈ 5ఏళ్లలో జగన్‌రెడ్డి అందించింది ఆవగింజంతే. ఈ ఆవగింజంత సంక్షేమానికి అనకొండంత ప్రచారం చేసుకొని, తానే పేదల్ని ఉద్ధరించినట్టు జగన్ గొప్పలు చెప్పుకుంటు న్నాడు. చేసింది చెప్పుకోనందువల్ల చంద్రబాబు ప్రజలకు అందించిన సంక్షేమం ప్రాచుర్యంలోకి రాలేదు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండగా చంద్రబాబు మలుపు, ముందడుగు అనే పథకాలు తీసుకొచ్చారు.వాటి ద్వారా భూమి కొనుగోలు చేయడం, గేదెలు కొని ఇవ్వడం, కోబ్లర్ కిట్స్, చర్మకారులకు లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం వంటి సంక్షేమాన్ని మాదిగలకు అందించారు. నేడు జగన్‌రెడ్డి ఆ విధంగా మాదిగ యువతకు ప్రత్యేకంగా ఒక్క పథకమైనా అమలు చేశాడని అని జవహర్ ప్రశ్నించారు.

### అన్ని వర్గాలకూ వంచనే

వాహనమిత్ర పేరుతో రాష్ట్రంలో ఉన్న వాహనదారుల్లో కేవలం 10, 15శాతం మందికి రూ10వేలు అందించి, పెట్రోల్.. డీజిల్ ధరల పెంపు, ఇతర ట్యాక్సుల రూపంలో సంవత్సరానికి రూ.లక్ష రాబడుతున్నాడు. అమ్మఒడిని నాన్నబుడ్డిగా మార్చి, రూ.15వేలు ఇస్తానని చివరకు రూ.13వేలకు పరిమితం చేశాడు. రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల్లో సగం మందికే అమ్మఒడి సాయం అందిస్తున్నాడు. ఇలా నవరత్నాల పేరుతో అన్ని వర్గాల ప్రజల్ని అన్నిరకాలుగా వంచించాడు. నాడు-నేడు పేరుతో దేశంలో ఏరాష్ట్రం అమలుచేయని నూతన విద్యావిధానం తీసుకొచ్చిన జగన్‌రెడ్డి, పాఠశాలల విలీనం పేరుతో పేదపిల్లల్ని విద్యకు దూరం చేశాడు. 3వ తరగతి నుంచి ఆపై తరగతుల్ని ఉన్నత పాఠశాల ల్లో విలీనం చేసిన జగన్‌రెడ్డి.. ఆ స్థాయిలోవారికి ఉపాధ్యాయుల్ని నియమించలేకపోయాడు. ఎందరు విద్యార్థులకు ఎంతమంది ఉపాధ్యాయులుండాలో కూడా తెలియని స్థితిలో జగన్ ఉన్నాడు. బై లింగ్వల్.. డిజిటల్ క్లాస్ రూమ్స్.. వర్చువల్ క్లాస్ రూమ్స్..ఉత్తీర్ణతాశాతం లాంటివి కూడా తెలియని జగన్‌రెడ్డి.. రాష్ట్ర విద్యారంగాన్ని ప్రయోగశాలగా మార్చాడు. పేద, మధ్యతరగతివర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో విఫలమయ్యాడని జవహర్ దుయ్యబట్టారు.

### చంద్రబాబుది ఆత్మగౌరవంతో బతికేలా చేసిన సంక్షేమం.

జగన్‌రెడ్డికి తెలిసిన సంక్షేమం ఏమిటంటే.. బాబాయ్‌ను చంపి బాత్రూమ్‌లో పడుకోబెట్టడం.. తమ్ముడు అవినాశ్‌రెడ్డి జైలుకెళ్లకుండా కాపాడటం.. దళితుల్ని చంపినవారికి పదవులు కట్టబెట్టడం.. వారికి ఊరేగింపులు, సన్మానాలు చేయడం.. కోర్టుకు వెళ్లకుండా 5 ఏళ్లపాటు కోడికత్తి కేసులో దళిత యువకుడు శ్రీనివాస్ జైల్లో మగ్గేలా చేయడం... బలహీనవర్గాలవారిపై వైసీపీ నేతలతో దాడులు చేయించడం... వారి రిజర్వేషన్లలో కోతపెట్టి, స్థానికసంస్థల్లో వారికి దక్కాల్సిన పదవులు దక్కకుండా చేయడం.ఇవీ జగన్‌రెడ్డికి తెలిసిన సంక్షేమ పథకాలు. దళితుల ఆత్మగౌరవం నిలబెట్టడం కోసం చంద్రబాబు అమలుచేసిన భూమి కొనుగోలు పథకం నిజమైన సంక్షేమం. దళిత బిడ్డలు ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడకుండా వారి బతుకు వారు బతికేలా చేయడానికి స్వయం ఉపాధి రుణాలు అందించడం నిజమైన సంక్షేమం. దళిత విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు, దళిత యువత విదేశాల్లో చదువుకోవడానికి విదేశీవిద్య పథకం కింద ఆర్థిక సాయం అందించడం అసలైన సంక్షేమం.డప్పు కళాకారులు.. చర్మకారులు.. చెప్పులు కుట్టేవారికి ఆర్థికసాయంతో పాటు పింఛన్లు అందించడం నిఖార్సైన సంక్షేమం అని జవహర్ స్పష్టం చేశారు.

### ప్రజల్ని రక్షిస్తున్నట్టు జగన్ అబద్ధాలు

జగన్‌రెడ్డి చెబుతున్న ఆరోగ్య శ్రీరాష్ట్రంలో ఎక్కడైనా అమలవుతోందా? ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి, రాజకీయాలు చేయడమేనా జగన్‌రెడ్డి హయాంలో అమలవుతున్న ఆరోగ్యశ్రీ? డయేరియాతో ప్రజలు చనిపోతున్నా స్పందించని ముఖ్యమంత్రి, నిస్సిగ్గుగా ఆరోగ్యశ్రీతో పేదల ఆరోగ్యాన్ని రక్షిస్తున్నట్టు అబద్ధాలు చెప్పుకుంటున్నాడు. ఆరోగ్య శ్రీ సహా.. తాను గొప్పలు చెబుతున్న పథకాలపై జగన్‌రెడ్డి ఇప్పటికైనా ఆత్మవిమర్శ చేసుకొని బహిరంగ చర్చకువస్తే స్వాగతిస్తాం. ఆయనతో చర్చకు చంద్రబాబు అవసరం లేదు.. నేను సరిపోతాను. సంక్షేమ పథకాలకు బీజం వేసింది తెలుగుదేశం పార్టీయే అని, సంక్షేమం అనేమాటకు కొత్త నిర్వచనం అందించి పేదల్ని అన్నివిధాల ఆదుకుంది చంద్రబాబునాయుడేనని ఆధారాలతోసహా నిరూపిస్తామని జవహర్ అన్నారు.

### సజ్జలతో మేం చర్చించేదేమిటి?

సంక్షేమం ముసుగులో ఐదేళ్లుగా తాను చేసిన మోసాలు బయటపడతాయని, ఎన్నికల్లో వైసీపీ గెలవదని తెలిసే చంద్రబాబు విసిరిన సవాల్‌కు స్పందించకుండా జగన్ పారిపోయాడు. టీడీపీ సవాల్‌పై మాట్లాడటానికి సజ్జల ఎవరు? తెలుగుదేశంపై విమర్శలు చేయడానికి...చంద్రబాబుపై నిందలు వేయడానికే సజ్జల సలహాదారుగా ఉన్నాడా? ఆవ భూములు సహానివాసానికి పనికిరాని భూముల్ని పేదలకు ఇళ్లస్థలాలుగా ఇవ్వమనే మంచి సలహా సజ్జలే ఇచ్చాడా? తన సలహాలతో సజ్జలే జగన్ ను చెడగొడుతున్నాడా? పార్టీలో ఎవరికి సీట్లు ఇవ్వాలో కూడా సజ్జలే చెబుతున్నాడా? సజ్జలే షాడో ముఖ్యమంత్రా.. ఆయనే రాష్ట్రాన్ని నడిపిస్తున్నాడా? ఆయనతో మేము చర్చలు జరపటం ఏమిటని జవహర్ ప్రశ్నించారు.

### భారతి సిమెంట్స్.. సండూర్ పవర్.. సాక్షి మీడియా ఎవరివి?

జగన్‌రెడ్డికి భారీనివాస సముదాయాలతో పాటు భారీస్థాయిలో పరిశ్రమలు, వ్యాపారాలు కూడా ఉన్నాయి. వాటిలో ప్రధానమైంది భారతి సిమెంట్స్. దానికి తోడు సాక్షి దినపత్రిక.. సాక్షి ఛానల్.. బెంగుళూరులోని మంత్రి డెవలపర్స్ పేరుతో ఉన్న భారీషాపింగ్ కాంప్లె క్స్,బంజారాహిల్స్‌లోని రూ.100కోట్ల భవనం,సరస్వతి పవర్,సండూర్ పవర్ పరిశ్రమలు. ఇవన్నీచాలవన్నట్టు జింకా వెంకటనర్సయ్య అనే బీసీని చంపి ఆక్రమించుకున్న గనులు, పెనగలూరులో ఉన్న 600ఎకరాల టేకు తోట ఇలా పైకి తెలిసిన ఆస్తులు కొన్నే. తెలియకుండా జగన్ పేరుతో.. ఆయన కుటుంబ సభ్యులు.. బినామీ పేర్లతో ఉన్నవి ఎన్నో లెక్కేలేదని జవహర్ తెలిపారు.

# పెళ్లికానుక పేరుతో జగన్‌రెడ్డి ఎన్నికల స్టంట్

## ప్రచారార్భాటం తప్ప.. పేదింటి ఆడబిడ్డలకు భరోసా కరువు

- తెలుగుమహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత ధ్వజం

అమరావతి: జగన్మోహన్‌రెడ్డి చెప్పేది కొండంత-చేసేది గోరంత..ఐదేళ్లుగా పెళ్లి కానుక పథకానికి తిలోదకాలు ఇచ్చి ఎన్నికల వేళ బటన్ నొక్కుడుతో హడావుడి చేయడం మహిళలను మోసం చేయడమే అని తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత విమర్శించారు. మహిళా సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన 22పథకాలను రద్దుచేసి పెళ్లికానుక అవదం సిగ్గుచేటని ఒక ప్రకటనలో అనిత మండిపడ్డారు. తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని జగన్‌రెడ్డి రాష్ట్రంలోని ఆడబిడ్డలకు న్యాయం చేస్తాడా? నిరుపేద కుటుంబాలలోని ఆడపిల్లల పెళ్లి... ఆ కుటుంబానికి భారం కాకూడదని చంద్రబాబు పెళ్లికానుక పథకం తెస్తే దానికి జగన్‌రెడ్డి తూట్లు పొడిచాడు. తెలుగుదేశం ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే సుమారు 80వేలమందికి పెళ్లి కానుకలు ఇస్తే జగన్‌రెడ్డి ఇచ్చానని చెబుతోంది కేవలం 35 వేలమందికే. మాటలు కోటలు దాటించి చేతలు గడప దాటక పోవడాన్ని మోసకారి సంక్షేమం అనకఏమంటారు జగన్‌రెడ్డీ? తెలుగుదేశం ప్రభుత్వం విద్యార్హత నిబంధన లేకుండా పెళ్లికానుక అమలుచేస్తే జగన్‌రెడ్డి నిబంధన పెట్టి పేదలకు పథకం దూరం చేయడం దుర్మార్గం కాదా? పైగా తన ఫోటోపిచ్చి,ప్రకటనల పిచ్చికి కోట్లకు కోట్లు ప్రజాధనం మంచినీళ్ల ప్రాయంగా దుర్వినియోగం చేసే హక్కు మీకు ఎవరిచ్చారు? ప్రజల సొమ్ముతో ప్రకటనలు ఇస్తూ.. గత ప్రభుత్వంపై విమర్శలు చేయడం దుర్మార్గం. పైగా గతంలో బటన్ నొక్కిన డబ్బులే ఇంకా పూర్తిగా జమకాలేదు. ఇప్పుడు వేస్తున్న డబ్బులు ఎప్పటికి జమ అవుతాయో కూడా తెలియని స్థితి అని అనిత దుయ్యబట్టారు.

### కళ్యాణమిత్రలను రోడ్డున పడేశాడు.

టీడీపీ హయాంలో దాదాపు 2,500 మంది స్థానిక యువతులను కళ్యాణమిత్రలుగా నియమిస్తే, జగన్‌రెడ్డి వచ్చాక వారికి వేతనాలు కూడా ఇవ్వకుండా వారిని రోడ్డున పడేశారు. ఇలాంటి జగన్‌రెడ్డి.. ఇప్పుడు కళ్యాణమస్తు, షాదీ తోఫా అంటూ బటన్లు నొక్కడం సిగ్గుచేటు. చదువులకు దూరంచేసి చదువుంటేనే పథకాలనడం మోసంచేయడం కాదా? టీడీపీ ప్రభుత్వం కులాంతర వివాహం చేసుకున్నవారందరికీ పథకం అమలు చేస్తే జగన్ రెడ్డి ఒక్క రూపాయి ఇవ్వకపోవడం ద్రోహం కాదా? జగన్‌రెడ్డి ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఉపయోగం లేదు. కేవలం ప్రచారార్భాటం చేస్తూ ఐదేళ్లుగా ప్రజలను మోసం చేస్తున్న జగన్‌రెడ్డిని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అనిత స్పష్టం చేశారు.



# ఆంధ్రలో తాలిబన్ పాలన

## మీడియా గొంతు నొక్కుతున్న జగన్

అమరావతి (చైతన్యరథం): గతంలో ఏ రాష్ట్రంలోనైనా అరాచకాలు చోటుచేసుకుంటే బీహార్ పాలనతో పోల్చేవారు. కానీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిస్థితి చూస్తే తాలిబన్ పాలనను తలపిస్తోందని తెదేపా మీడియా కోఆర్డినేటర్ బోళ్ల సతీష్‌బాబు వ్యాఖ్యానించారు. తన భజనపరులను అందలాలు ఎక్కిస్తూ కూలి మీడియా, నీలి మీడియాలను ప్రోత్సహిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నిజం గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నాడని దుయ్యబట్టారు. అరాచకాలు, అక్రమాలను వెలికితీస్తున్న మీడియా సంస్థలు, ప్రతినిధులపై జరుగుతున్న వరుస దాడులను చూస్తుంటే రాష్ట్రంలో ప్రజాస్వా మ్యానికి అంతిమ ఘడియలు సమీపించాయా? అన్న అనుమానం కలుగుతోందన్నారు. రెండు రోజుల కిందట అనంతపురం జిల్లా రాప్తాడులో జగన్మోహన రెడ్డి నిర్వహించిన 'సిద్ధం' సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ మూకల పైశాచిక దాడిపై ఒకపక్క ఆందోళనలు సాగుతుంటే ప్రభుత్వం నుంచి స్పందన లేకపోగా.. నేడు కర్నూలులో ఈనాడు ఎడిషన్ భవనంపై వైసీపీ గూండాలు రాళ్ల దాడికి దిగడం చూస్తుంటే.. రాష్ట్రంలో



భయానక వాతావరణం సృష్టించడానికేనని అర్థమవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవలే రాజధాని అమరావతి సమీపంలో అమరావతి ఇసుక రీచ్ వద్ద ఫోటోలు తీస్తున్నారని అక్కడి ఈనాడు కంట్రిబ్యూటర్‌పై వైసీపీ నాయకులు దాడికి పాల్పడ్డారు. ఏలూరు సమీపంలోని దెందులూరు వద్ద జరిగిన 'సిద్ధం' సభలోనూ వైసీపీ కార్యకర్తలు దాడులకు పాల్పడ్డారు. ప్రజాస్వామ్య మూలస్తంభాలలో ఒకటైన మీడియా -రాష్ట్రంలో ఆంక్షల గుప్పిట్లో విలవిలలాడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నిజం గొంతు నొక్కి అబద్ధాలను ప్రజల ముందుకు తీసుకెళ్ళేందుకు కూలి మీడియా, నీలి మీడియాలను ఏర్పాటు చేసుకున్న జగన్మోహన రెడ్డి.. వాస్తవాలను వెలుగులోకి తెస్తున్న మీడియా సంస్థలపై ప్రతీకార దాడులకు దిగడం దారుణమని ఖండించారు. ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో తన వైఫల్యాలు, అరాచకాలు, అవినీతి, దోపిడీ గురించి ప్రజలకు తెలియజెప్పే మీడియా సంస్థలపైన, మీడియా ప్రతినిధుల పైనా దాడులు చేయడం ద్వారా భయభ్రాంతులకు గురి చేయడానికి జగన్ రెడ్డి చేస్తున్న ప్రయత్నంలో భాగమే ఈ అరాచకాలని దుయ్యబట్టారు. మీడియా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, ప్రతిపక్షాలు ఏకత్రాటిపైకి వచ్చి ఆంధ్ర తాలిబన్ జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా పోరాడాలని, లేకుంటే రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ కూడా సజావుగా సాగకుండా వైసీపీ కిరాతక మూకలు విశృంఖల చర్యలకు పాల్పడే ప్రమాదం పొంచివుందని సతీష్‌బాబు వ్యాఖ్యానించారు.

# ఓటమి భయంతోనే మీడియాపై వైసీపీ మూకల దాడులు

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ**



విజయవాడ (చైతన్యరథం): కర్నూలు ఈనాడు కార్యాలయంపై వైసీపీ కార్యకర్తలు గూండాలు దాడికి తెగబడటం దుర్మార్గమని, పత్రికా ప్రతినిధుల పై వరుస దాడులు చేస్తున్న వైసీపీ ఏకంగా ఇప్పుడు పత్రిక కార్యాలయాలపై దాడులకు పాల్పటం దారుణమని టీడీపీ రాష్ట్ర అధికారప్రతినిధి సయ్యద్ రఫీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో రాష్ట్ర గవర్నర్ స్పందించి దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ అసమర్థ పాలనను, అవినీతిని వెలికి తీస్తున్న మీడియాపై తరచూ సీఎం జగన్‌రెడ్డి చేస్తున్న విమర్శల నేపథ్యంలోనే ఈ దాడులు జరుగుతున్నాయని, జగన్ హాయంలో మీడియా స్వేచ్ఛకు భంగం వాటిల్లిందన్నారు. సాక్షి మీడియా ఎన్ని అబద్ధాలు చెప్పినా, వ్రాసినా... టీడీపీ ఎప్పుడూ ఇలాంటి నీచమైన పద్దతులకు పాల్పడలేదని, జగన్ రెడ్డి ఇప్పటికైనా తన వైఖరి మార్చుకోవాలన్నారు. ఈ సంఘటనలు చూస్తుంటే వైసీపీకి ఓటమి భయం పట్టుకుందని అర్థమవుతుందన్నారు.

# ఈనాడు కార్యాలయంపై దాడి హేయమైన చర్య

**మండిపడ్డ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రయాదవ్**



నెల్లూరు (చైతన్యరథం): పత్రికా కార్యాలయంపై దాడి చేయడమంటే ప్రజాస్వామ్యంపై దాడికి పాల్పడినట్టేనని, నిజాలు జీర్ణించుకోలేక ప్రశ్నించిన వారిపై దాడులకు దిగడం సిగ్గుచేటు అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్నూలు ఈనాడు కార్యాలయంపై దాడిని ఖండించిన ఆయన... తప్పులు సరిదిద్దుకోకుండా వైసీపీ నేతలు దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పోలీసుల వైఫల్యంతోనే పత్రికా కార్యాలయాలపై వరుస దాడులు జరుగుతున్నాయని, వైసీపీ మనుగడ కొద్ది రోజులేనని ఆ పార్టీ నేతలు గుర్తించాలన్నారు. ఈనాడు కార్యాలయంపై దాడి హేయమైన చర్య అని వైసీపీ నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని బీద రవిచంద్ర యాదవ్ వ్యాఖ్యానించారు.

# గ్రామాలభివృద్ధి చెందాలంటే సైకిల్ రావాలి

**- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి**



ఎమ్మిగనూరు (చైతన్యరథం): గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సైకిల్ రావాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగే శ్వరరెడ్డి అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయంత్రం నందవరం మండలం హెడ్ క్వాటర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామం టీడీపి నాయకులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం తెలుగుదేశం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో గ్రామాలలో ప్రజలు సమస్యలతో సతమతం అవుతున్నారని అన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు సమస్యలతో స్వాగతం పలుకుతున్నారని, వైసీపీ గ్రామీణ ప్రాంతాల్లో చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. సంక్షేమ పథకాల పేరుతో సంక్షోభం సృష్టించారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నందవరం గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పథకం పేదప్రజల అభివృద్ధి కోసమే

**- గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్**



గుంతకల్లు (చైతన్యరథం): ప్రతి పథకం పేద ప్రజల అభివృద్ధి కోసమేనని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ వ్యాఖ్యానించారు. మంగళవారం గుంతకల్లు పట్టణంలోని 13వ వార్డులో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ మేనిఫెస్టోలోని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం పాలన వలన ప్రజలు పడిన ఇబ్బందులు, అరాచక పాలన గురించి వివరించారు. గత టీడీపీ హయాం లో ప్రతి గ్రామం, వార్డులలో సిమెంట్ రోడ్ల నిర్మాణం, వార్డుల నందు తాగునీటి సరఫరా, రైతులకు సబ్సిడీ ధరకే పనిముట్లు, ఎరువులు, ట్రాక్టర్లు, డ్రిప్పు అందజేశామని, ఆ రోజు కేంద్రం పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచిన బాబు ప్రజలను దృష్టిలో ఉంచుకొని ధరలు తగ్గించరని, వైసీపీ పాలనలో ప్రతిఒక్కటి ధరలు పెంచేశారని పేదవాన్ని నడ్డివిరిచే విధంగా ఆకాశానంటాయన్నారు. రాష్ట్రంలో సంపదతో కూడిన అభివృద్ధి జరగాలంటే టీడీపీ, జనసేనపార్టీ అధికారం చేపట్టాలని, ప్రతి పథకం పేద ప్రజల అభివృద్ధి కోసమే చంద్రబాబు మేనిఫెస్టోలో పొందుపరిచారాని, ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటేసి చంద్రబాబు ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న జగన్ రెడ్డి.. మూల్యం చెల్లించుకోక తప్పదు

**- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం. ధారు నాయక్**



అమరావతి (చైతన్యరథం): పత్రికా స్వేచ్ఛను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హరిస్తున్నారని, భవిష్యత్తులో అందుకు తగ్గన మూల్యం చెల్లించుకోక తప్పదని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం. ధారునాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కర్నూలులోని ఈనాడు కార్యాలయంపై జరిగిన దాడిని ఆయన ఖండించారు. మొన్న రాప్తాడులో, ఈరోజు కర్నూలులో మీడియాపై వైసీపీ మూకలు దాడులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. నిజాలు నిర్భయంగా చెబుతున్న మీడియాపై జగన్ రెడ్డి దాడికి పాల్పడుతున్నారని, సాక్షిలో నిత్యం అసత్య ప్రచారం చేసిన ఏనాడు టీడీపీ నాయకులు, కార్యకర్తలు సాక్షి కార్యాలయాలపై దాడులకు పాల్పడలేద న్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని, అటువంటి మీడియాపై దాడులు జరగడమంటే ప్రజాస్వామ్యంపై దాడి జరిగినట్లేనని అన్నారు. వైసీపీ మూకలు ఈనాడు కార్యాలయంపై దాడులకు పాల్పడుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారు? తనకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్న మీడియాను అణిచివేయాలని జగన్ చూడటం భావ్యం కాదన్నారు. ఈనాడు కార్యాలయంపై జరిగిన దాడిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ధారు నాయక్ డిమాండ్ చేశారు.

# ఈనాడు కార్యాలయంపై దాడి అప్రజాస్వామికం

**ఖండించిన బి.టి. నాయుడు**



రాప్తాడు (చైతన్యరథం): ఈనాడు కార్యాలయంపై దాడి అప్రజాస్వామికమని కర్నూల పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బి.టి నాయుడు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్య వ్యవస్థలన్ని నిర్వీర్యం చేసి పత్రికా స్వేచ్ఛను హరిచాడని అన్నారు. తన అవినీతి అక్రమాలను పత్రికలు బయట ఎండగడుతున్నందున తన చేతకానితనాన్ని కప్పి పుచ్చుకునేందుకు జగన్‌రెడ్డి పత్రికా స్వేచ్ఛ హరించే విధంగా వారి అనున్యాయులతో, వైసీపీ గూండాలతో దాడులకు పూనుకోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రజాస్వామ్యానికి మూల స్థంబాలైనా న్యాయ, ఎక్సిక్యూటివ్, లెజిస్లేటివ్ వ్యవస్థలను ఇప్పటికే నిర్వీర్యం చేసి పత్రికా స్వేచ్ఛను హరిచే విధంగా జి.వోలను తీసుకురావడం దుర్మార్గం. ఈనాడు కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాని అన్నారు. మొన్న అనంతపురం జిల్లాలో, నేడు కర్నూలు లో దాడులకు వైసీపీ గూండాలు దాడులకు పూనుకోవడం జగన్ అరాచకత్వానికి సైకో విధానానికి నిదర్శనమని, ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పత్రికలపై దాడులను దృష్టిలో ఉంచుకొని గవర్నర్ స్పందించి వ్యవస్థలను కాపాడవలసిన బాధ్యత ఆయనపై ఉందన్నారు. ఈ అరాచక పాలన నుండి విధ్వంసకర సంఘటనల నుండి రాష్ట్రాని కాపాడాల్సిన అవసరం ఉన్నందున రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనకు కేంద్ర ప్రభుత్వాన్ని సూచన చేయాలని అన్నారు.

## అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా

**- శ్రీకాళహస్తి టీడీపీ ఇన్‌ఛార్జ్ బొజ్జల సుధీర్‌రెడ్డి**



శ్రీకాళహస్తి (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో టీడీపీని ఆదరించాలని, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బొజ్జల సుధీర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం ఏర్పేడు మండలం, మోదుగులపల్లెం నందు నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీడీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి తప్ప ఈ ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి సాధించింది శూన్యమన్నారు. దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందని వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించి ఇంటికి పరిమితం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం

**ఇంటింటి ప్రచారంలో భూమా అఖిల ప్రియ**



ఆళ్లగడ్డ (చైతన్యరథం): రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించేందుకు చంద్రబాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం దోహదం చేస్తుందని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ వ్యాఖ్యానించారు. మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... వైసీపీ పాలనలో ప్రజలు విసిగిపోయారని, రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. టీడీపీ మేనిఫెస్టోతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని అఖిలప్రియ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు నెలకు రూ.3000 భృతి

**టీడీపీ నేత ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి**



డోన్ (చైతన్యరథం): టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతకు నెలకు రూ.3000 భృతి అందిస్తామని నియోజకవర్గ టీడీపీ నేత ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం డోన్ మండలం, కొచ్చెరువు గ్రామంలో టీడీపీ అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. టీడీపీ విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అంటేనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయనే ఒక నమ్మకం ప్రజల్లో ఉందని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోడానికి నారా చంద్రబాబునాయుడు యువతకు ఐదేళ్ళలో 20 లక్షల ఉద్యోగాలకు హామీ ఇచ్చారని, గత తెలుగుదేశంపార్టీ ప్రభుత్వంలో ఇదివరకే యువతకు నిరుద్యోగ భృతి ఇచ్చిన ప్రభుత్వం మాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

**కోటి రూపాయల ఖర్చుతో మసీదుల మరమ్మత్తులు - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి**

అనంతపురం అర్బన్ (చైతన్యరథం): ముస్లిం మైనారిటీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం 18వ డివిజన్ గుల్జార్ పేటలో చౌదరి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ, ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ, కరపత్రాలు అందించి ప్రచారం నిర్వహించారు. ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ- జనసేన బలపరిచిన అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా రూపొందిద్దుతామని, ఎన్నికలు ఇక 45 రోజుల్లో రానున్నాయని, గెలిపించాలని పేర్కొన్నారు. నగరంలో కోటి రూపాయల ఖర్చుతో మసీదుల నిర్మాణం మరమ్మత్తులు చేపట్టామని, మైనారిటీల అభివృద్ధికి గత టీడీపీ ప్రభుత్వం అనేక పథకాలు చేపట్టిందని గుర్తు చేశారు.

తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని, వచ్చే రెండు నెలల్లో తెలుగుదేశం ప్రభుత్వం రానుందని నగరంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో పాటు, డంపింగ్‌యార్డ్‌ను దూరంగా తరలిస్తామన్నారు. గత మా ప్రభుత్వంలోనే నగర అభివృద్ధి సాధ్యమైందని, వైసీపీ నాలుగు సంవత్సరాల 11 నెలల కాలంలో చేసింది ఏమీ లేదన్నారు. రూ.91 కోట్ల రూపాయలతో పైపులైన్ల నిర్మాణంతో పాటు 11 రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టి రాబోయే రెండు దశాబ్దాల వరకు నగరానికి నీటి సమస్య లేకుండా చేశామని, చిన్నపాటి సమస్యతో మోటర్లు రిపేరుకొస్తే అవి రిపేరు చేసుకోలేని దద్దమ్మ ప్రభుత్వమని, గత 20 రోజులుగా ప్రజలు నీటి సమస్యతో సతమతమవుతున్నారని, వైసీపీ ప్రభుత్వ నాలుగు సంవత్సరాల 11 నెలలలో నగరాభివృద్ధికి చేసింది శూన్యమని, కార్పొరేషన్ నిధులతో నగరంలో ఏవో నాలుగు రోడ్లు వేశారని, నగరంలో 120 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణంతోపాటు, ఎన్టీఆర్ మ్యూజియం, 100 ఎకరాల్లో శిల్పారామం, హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియం తరహాలో రెండు కోట్లతో పిటిసి స్టేడియం ఆధునీకరణ, కల్లూరి సుబ్బారావు మ్యూజియం, నగరమంతా ఓపెన్ జిమ్ములు, నగరంలో విద్యుత్ నగర్ సర్కిల్ నుండి జేఎన్టీయూ రోడ్డు వరకు స్మార్ట్ సిటీ పథకం ద్వారా రూ .10.82 కోట్ల గ్రాండ్ పనులు మంజూరు చేయించామని, నగరంలో అదనంగా నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ నిర్మాణం చేసి శాంతిభద్రతల సమస్యలు లేకుండా చేశామని, నగరంలో వేలాది చెట్లు, విద్యుత్ సబ్ స్టేషన్ లు, డ్వాక్రా మహిళలకు కమ్యూనిటీ భవనాలు, 13 వేల రేషన్ కార్డులు, మూడు కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజలకు అందించిన ఘనత గత మా ప్రభుత్వానిదే అన్నారు. అలాగే ఎన్టీఆర్ మార్క్ రోడ్డు, సూర్య నగర్ రోడ్డు, హౌసింగ్ బోర్డ్ రోడ్డు, జన్మభూమి రోడ్డు, సుభాష్ రోడ్డు విస్తరణ, గుత్తి రోడ్డు విస్తరణ మా ప్రభుత్వం సాధించిన అభివృద్ధి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హద్దులు లేని కాటసాని భూ కబ్జాలు

**సాగు భూమిలో ఇంటి పట్టాలు ఇస్తామనడం దుర్మార్గం - మండిపడ్డ పాణ్యం నియోజకవర్గ టీడీపీ నేత గౌరు చరిత రెడ్డి**



పాణ్యం (చైతన్యరథం): వైసీపీ నేత కాటసాని రాంభూపాల్ రెడ్డి కబ్జాలకు హద్దేలేకుండా పోయిందని, సాగు భూమిలో ఇంటి పట్టాలు ఇస్తామనడం దుర్మార్గమని పాణ్యం నియోజకవర్గ టీడీపీ నేత గౌరు చరితరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం పాలకొలను గ్రామంలో సర్వే నెంబర్ 151లో దాదాపు 60 ఎకరాల ప్రభుత్వ భూమి దని అందులో గతంలో గ్రామ ప్రజల అవసరానికి దాదాపు 350 ఇళ్ల పట్టాలు మంజూరు చేయడం జరిగిందని, ఇక్కడ పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తే టీడీపీకి మంచిపేరు వస్తోందనే రాజకీయ కక్షతో మరోచోట రైతులు పంటలు సాగు చేసుకుంటున్న భూమిలో ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు అనుమతులు ఇవ్వడం దుర్మార్గమన్నారు. దీనిపై అనేక రోజులుగా రైతులు పోరాటం చేస్తున్నా అధికారులు గానీ, ప్రభుత్వం గానీ ఏమాత్రం స్పందించకపోవడం బాధాకరమన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు తాము అండగా ఉంటామని, న్యాయ పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోవిందరెడ్డి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, మైనారిటీ టీడీపీ నాయకులు మహబూబ్ బాషా టీడీపీ పాలకొల్లు నాయకులు సుధాకర్ రెడ్డి, చింతలపల్లి సర్పంచ్ వెంకటరమణ, రైతులు గ్రామంలోని నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైంది: బీటెక్ రవి

పులివెందుల (చైతన్యరథం): వేంపల్లి అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని, వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని టీడీపీ నేత బీటెక్ రవి వ్యాఖ్యానించారు. మంగళవారం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో బీటెక్ రవి పాల్గొన్నారు. మహానాడులో రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈకార్యక్రమంలో అ కాలనీ లోని నాయకులు కార్యకర్తలు, వేంపల్లి టౌన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# మైనారిటీల ద్రోహి జగన్‌రెడ్డి

**మండిపడ్డ టీడీపీ నేత కందికుంట వెంకట ప్రసాద్**



కదిరి (చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్ మైనారిటీల ద్రోహి అని నియోజకవర్గ టీడీపీ నేత కందికుంట వెంకట ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలోని 10వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ ముంతాజ్, ఆమె భర్త తజ్మూల్ ఆధ్వర్యంలో పలువురు వైసీపీ కార్యకర్తలతో కలిసి టీడీపీలో చేరారు. వారికి కందికుంట వెంకటప్రసాద్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకట ప్రసాద్ మాట్లాడుతూ... చంద్రబాబు ప్రభుత్వం ముస్లిం పిల్లల చదువుల కోసం రూ.50 వేలు ఆర్థిక సాయం చేసిందన్నారు. రంజాన్ తోఫా ఇవ్వడంతో పాటు ముస్లిం ప్రార్థనాల మందిరాల మరమ్మ తులు, నూతన భవన నిర్మాణాల కోసం ఒక్కో జిల్లాకు ఏకంగా రూ.2.5 కోట్లు మంజూరు చేసిందని గుర్తుచేశారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో మైనారిటీలకు చేసింది వీసమెత్తు లేకపోగా రాష్ట్రంలో వారిపై దాడులు, దౌర్జన్యాలు పెరిగి పోతున్నాయని తెలియజేశారు. వైసీపీ కార్యకర్తలు దాడులు చేస్తుంటే పోలీసులు, అధికారులు బాధితులైన మైనారిటీలనే బెదిరింపులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. వేల ఎకరాల వక్ఫ్ భూములను కబ్జా చేశారని, మైనారిటీ కార్పొ రేషన్‌ను నిర్వీర్యం చేశారని, చంద్రబాబు అమలు చేసిన ముస్లిం విద్యార్థులకు విదేశీ విద్య పథకాన్ని రద్దు చేశారని విమర్శించారు. జగన్‌రెడ్డి దృష్టిలో ముస్లింలు ఓటు బ్యాంకు తప్ప మరేదీ కాదని అన్నారు. ముస్లింలందరూ ప్రభుత్వంపై సమైక్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ముస్లిం మైనార్టీలతోపాటు బడుగు,బలహీన వర్గాల పట్ల జగన్ తన తీరు మార్చుకోవాలని కోరారు. అలాగే వారి రక్షణకు, ఆస్తుల సంరక్షణకు, అభివృద్ధికి చర్యలు చేపట్టాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అహంకారంతో విదేశీ విద్యకు

# అంబేద్కర్ పేరును తొలగించారు



- మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు

రాజోలు (చైతన్యరథం): అహంకార పూరితంగా విదేశీ విద్య పథకానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరును తొలగించారని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. గుడిమెల్లంక గ్రామంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాపాక నవరత్నం ఇంటి వద్ద దళిత నాయకుల సమావేశంలో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ.. దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించి భారత దేశ దశ దిశను మార్చినటువంటి మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అటువంటి గొప్ప వ్యక్తి పేరును విదేశీ విద్య పథకానికి తొలగించడం జగన్మోహన్ రెడ్డి అహంకారానికి నిదర్శనం అని గొల్లపల్లి అన్నారు. నిన్న జూపూడి ప్రభాకర్ రావు మాట్లాడుతూ అంబేద్కర్ పేరు ను తొలగించి జగన్మోహన్ రెడ్డి పేరు పెట్టడం తప్పు కాదని సమర్థించడం చాలా దుర్మార్గం అని గొల్లపల్లి అన్నారు. దేశంలో దళితులు గాని, దళిత ఇతర కులాలు గాని సుభిక్షంగా ఉన్నారు అంటే అది బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పెట్టిన భిక్ష మాత్రమే అని ప్రభాకర్ రావు తెలియజేశారు. ఒక దళితుడిగా జూపూడి ప్రభాకర్ కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ, తెలుగుదేశం ప్రభుత్వం లోను, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లోను పదవులు అనుభవించినావు అంటే అది అంబేద్కర్ పెట్టిన భిక్ష అని తెలుసుకోవాలి అన్నారు.

ఈరోజు దళితుల్ని ఆరాధ్య దైవమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని అవమానించిన వైయస్సార్ సీపీ ప్రభుత్వాన్ని సమర్థించడం చాలా దుర్మార్గమైన చర్య అని చెప్పి గొల్లపల్లి అన్నారు. ఇటువంటి అవకాశం వాద రాజకీయాలు మానుకోవాలని అంబేద్కర్ వాదులకు ప్రభాకర్ వెంటనే క్షమాపణ చెప్పాలని, విదేశీ విద్యకు జగన్మోహన్ రెడ్డి పేరు తొలగించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరును వెంటనే పెట్టాలని గొల్లపల్లి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోనిపాటి రాజు, రాపాక ఆనంద్ కుమార్, రాపాక సత్యనారాయణ, కట్ట వెంకట రమణ, కట్ట నాగరాజు, నాగిరెడ్డి గోపి, పితాని నాగరాజు, ముత్యాల నాగరాజు, తాడి సురేష్ తదితరులు ఉన్నారు.

## ఏపీలో వైఎస్ రాజారెడ్డి రాజ్యాంగం అమలు

- జగన్‌పై దేవినేని ఉమా ఫైర్

మైలవరం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమ ఫైర్ అయ్యారు. ఏపీలో ఓ మీడియా సంస్థకు చెందిన జర్నలిస్ట్‌పై కొందరు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమా స్పందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని, రాష్ట్రంలో రాసే పెన్ను, చూపించే కెమెరాలపై దాడులు ఒకప్పటి బీహార్‌ను తలపిస్తున్నాయని ధ్వజమెత్తారు. విలేకరులపై దాడులు చేసే హీనస్థితికి దిగజారిన జగన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధాన పత్రికలపై దాడులు చేస్తున్నారంటే రాష్ట్రాన్ని ఎటు వైపు తీసుకెళ్తున్నారని ప్రశ్నించారు. పరదాలు కట్టుకుని, చెట్లు కొట్టేసి వేలాది వాహనాలతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ సభలు పెడుతున్నారని విమర్శించారు. వలంటీర్లను, వైసీపీ కార్యకర్తలను అడ్డం పెట్టుకుని సిద్ధం సభలు పెట్టుకుని తొడలు కొట్టుకుంటే ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చానని నువ్వు చెప్పే రూ. లక్షల కోట్లు ఎవరి ఖాతాల్లోకి వెళ్లాయని ప్రశ్నించారు. ఇలాంటివి ప్రజలు దృష్టిలోకి వెళ్యాయని వారు చూస్తూ ఊరుకోరని.. తగిన బుద్ధి చెప్పే సమయం దగ్గర పడిందని ఆయన అన్నారు.



## రాష్ట్ర భవిష్యత్తు మార్చే శక్తి యువత చేతిలోనే ఉంది

- నియోజవర్గ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం): రాష్ట్ర భవిష్యత్తు మార్చే శక్తి యువత చేతిలోనే ఉందని, మీ తొలి ఓటే అతి కీలకమని టీడీపీ జాతీయ కోశాధికారి, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. పట్టణంలో ఎస్‌వివిఎస్ కళ్యాణ మండపంలో తెలుగు యువత, టి.ఎన్.ఎస్.ఎఫ్ వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్' కార్యక్రమంలో స్థానిక తెదేపా నేతలతో కలిసి మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్క యువతి,యువకులు తమ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి. ఓటు హక్కు వచ్చిన ప్రతి ఒక్క యువత కూడా తమ భవిష్యత్ నీ కాపాడే నాయకుడు నీ ఎన్నుకోవలసిన బాధ్యత మీపైనే ఉంది.. ఈ ఐదేళ్ల కాలంలో యువత ఉపాధి లేక రాష్ట్రంలో నిరుద్యోగం తాండవం ఆడుతుంది. నారా చంద్రబాబు నాయుడు మాత్రమే ఈ రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దగలరు. కాబట్టి యువత మొత్తం కూడా తమ బాధ్యతను గుర్తు పెట్టుకొని తమ తల రాతను తామే మార్చుకోవాలి. పరిశ్రమలు కంపెనీలు రావాలన్న మన యువత జీవితాలలో వెలుగులు కావాలన్నా మన చంద్రన్న రావాలి. మీ తొలి ఓటుతో వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ జనసేన సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనేని రాధాకృష్ణ, సజ్జా అజయ్, కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, పేరం సైదేశ్వర రావు, వేదులపురి సైదా, గెల్ల వైకుంఠేశ్వర రావు, చరణ్, నాయిని రజిని, పల్లెబోయిన బ్రహ్మం, చిలుకూరి కార్తీక్, పితాని శ్రీనాథ్, షేక్ ఇంతియాజ్, లోకల్ సాయి, తాళ్లూరి వెంకటేష్, గొట్టే మహేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సాగర సంగమ క్షేత్రాన్ని నిర్లక్ష్యం చేసిన వైసీపీ ప్రభుత్వం

- టీడీపీ ఇంచార్జి మండలి బుద్ధప్రసాద్
- మాఘ పౌర్ణమి అంటేనే సంగమ స్నానమని ఈ ప్రభుత్వానికి తెలియదా?
- ఆది శంకరాచార్యులు స్నానం ఆచరించిన సంగమ క్షేత్రం
- ఈ ప్రభుత్వం దేవుళ్ళ విగ్రహాల నిర్వహణ పట్టించుకోలేదని బుద్ధప్రసాద్ ఆవేదన



అవనిగడ్డ (చైతన్యరథం): సాగర సంగమ క్షేత్రాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. కోడూరు మండలం సాగర సంగమ క్షేత్రాన్ని మండలి బుద్ధప్రసాద్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, టీడీపీ నాయకులు పరిశీలించారు. దెబ్బతిన్న భవనాలు, విగ్రహాలు, రోడ్డు పరిశీలించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ మాఘ పౌర్ణమి అంటేనే సంగమ స్నానం అని ఈ ప్రభుత్వానికి తెలియదా? అని ప్రశ్నించారు. ఈ నెల 24న మాఘ పౌర్ణమి స్నానాలు ఖచ్చితంగా సాగర సంగమంలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ పాలనలో ఒక్కసారి కూడా భక్తులకు సాగర సంగమానికి అనుమతి ఇవ్వలేదన్నారు. సాగర సంగమ ప్రాశస్త్యం తెలిసి ఆది శంకరాచార్యులు ఇక్కడ స్నానం చేశారని, గంగానది కాకి రూపంలో వచ్చి స్నానం చేసి హంస రూపం పొందిందన్నారు. శతాబ్దాలుగా దేశవ్యాప్తంగా భక్తులు మాఘ పౌర్ణమికి సాగర సంగమానికి వస్తారని, గత కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు మాఘ పౌర్ణమి స్నానాలు సంగమ క్షేత్రంలోనే నిర్వహించాయని గుర్తు చేశారు. గత కృష్ణా పుష్కరాలకు వేలాది మంది ప్రతి రోజు సంగమ క్షేత్రంలో స్నానాలు చేశారని, ఒక్క అవాంఛనీయ ఘటన లేకుండా బాధ్యతగా నిర్వహించామన్నారు. సంగమ క్షేత్రంలో చంద్రబాబు పుష్కర స్నానం చేసి అభివృద్ధికి సహకరించారన్నారు. ఈ క్షేత్రంలో భక్తుల కోసం రెండు భవనాలు నిర్మించి దేవతల విగ్రహాలు ఏర్పాటు చేశామన్నారు. అటవీ శాఖ అధికారులు ఈ భవనాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. ఈ ప్రభుత్వం దేవుళ్ళ విగ్రహాల నిర్వహణ పట్టించుకోలేదని బుద్ధప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వైసీపీ ప్రభుత్వానికి హిందూ మనోభావాలపై విశ్వాసం ఉంటే ఖచ్చితంగా సంగమ క్షేత్రంలో నిర్వహించాలన్నారు. జగన్మోహనరెడ్డికి హిందూ మనోభావాలపై విశ్వాసం ఉంటే తక్షణమే ఏర్పాట్లు చేయాలన్నారు. లేకపోతే భక్తుల శాపాలతో వైసీపీ ప్రభుత్వం కొట్టుకుపోతుందన్నారు.

# టీడీపీతోనే సంక్షేమ పాలన సాధ్యం !

- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం (చైతన్యరథం):** రాష్ట్రంలో చంద్రబాబునాయుడుతోనే సంక్షేమ పాలన సాధ్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. తెలుగుదేశం - జనసేన కూటమి నేతృత్వంలో స్థానిక 49వ డివిజన్లో స్థానిక టీడీపీ నాయకులు దుత్తరపు గంగాధర్, నేమాలి శ్రీను ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ స్థానిక టీడీపీ నాయకులతో కలిసి డివిజన్లోని ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే కరపత్రాలను పంపిణీ చేసి జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఆరోపించారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో అవకాశం ఇస్తే మన బతుకులన్నీ భారమవుతాయన్నారు. ప్రస్తుతం మనం పడుతున్న కష్టాలన్నీ తొలగి



ఆనందంగా జీవించాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిందేనని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు ఉపయుక్తంగా ఉందన్నారు. ఇక రాజమహేంద్రవరం సిటీ విషయానికి వస్తే అధికార పార్టీ ప్రజాప్రతినిధి మసిపూసి మారేడు కాయ చేసే విధంగా నగరంలో పనులు చేపట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని మండిపడ్డారు. రోడ్లు ఇరుకు చేసి... రంగులు వేసి అభివృద్ధి అంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రస్తుతం అధికార పార్టీ ప్రజాప్రతినిధి ఆదేశాల మేరకు నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ నాణ్యతా లోపంతో చేపదుతున్నందున అప్పుడే పెచ్చులూడుతున్నాయని విమర్శించారు.

ప్రజా ధనాన్ని కొల్లగొడుతున్నాడని, నగరంలో చేపడుతున్న ప్రతి పనికీ 25 శాతం కమీషన్ తీసుకుంటున్న అవినీతి పరుడని ఆరోపించారు. ఈ విషయాలన్నీ ప్రజలు గుర్తించి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని - జనసేన పార్టీ కూటమి అధికారంలోకి తీసుకువచ్చి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి అంటే ఏం చేయాలో... ఎలా చేయాలో కావాలంటే తమని అడిగి తెలుసుకోవాలని, గతంలో తాము చేసిన అభివృద్ధి పనులు ఇంకా చెక్కుచెదరకుండా అలానే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీల రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ నాయకులు, నగర కమిటీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ కమిటీల సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బలిజ సంఘం ఆత్మీయ సమ్మేళనం మహాసభ

**- ముఖ్యఅతిధులుగా బొండా ఉమామహేశ్వరరావు, కేశినేని శివనాథ్ చిన్ని**



**విజయవాడ సెంట్రల్ (చైతన్యరథం):** సింగినగర్ లోని షాదీ ఖానా నందు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ కృష్ణాజిల్లా బలిజ సంఘం ఆత్మీయ సమ్మేళనం మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి కేశినేని శివనాథ్ చిన్ని పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ.. ఈ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నిత్యావసర ధరలు పప్పు, ఉప్పు, సరుకులు అన్ని ఆకాశాన్ని అంటుతున్నాయని, తెలుగుదేశం ప్రభుత్వంలో 500 రూపాయలు వచ్చే కరెంటు చార్జీలు ఉంటే.. ఈరోజున రు.1500 వరకు వస్తుందని, కూలి పనులు చేసుకునే వారు ఎలా కడతారని ఆయన ప్రశ్నించారు..

దీనికి తోడు ఎప్పుడు కూడా గత ప్రభుత్వాలు ఏవి కనీవినీ ఎరుగని రీతిలో కరెంటు చార్జీలు, ఇంటి పన్ను ,నీటి పన్ను, అలాగే ఎప్పుడు కలలో కూడా ఊహించలేనటువంటి చెత్త మీద పన్నేసినటువంటి ఈ ప్రభుత్వం ప్రజలపై మరింత భారాన్ని మోపి పసి పిల్లలు తాగే పాల మీద లీటరుకు 20 రూపాయలు పైనే పెంచారని ఆయన మండిపడ్డారు.

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో కృష్ణ బలిజ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషమని అత్యధికంగా చేతివృత్తులు కూలి పనులు చేసుకునే వారే అధికంగా ఉన్నారని మన కృష్ణ బలిజ సంఘీయుల చిరకాల వాంఛ విజయవాడ నగర పరిధిలో కళ్యాణ మండపం ఏర్పాటు చేసుకోవాలని కోరుకుంటున్నట్టు తన దృష్టికి తీసుకొని వచ్చారని తప్పకుండా రానున్న రోజులలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడగానే కళ్యాణ మండపానికి కమ్యూనిటీ హాలును తాను ఏర్పాటు చేస్తానని తెలియజేశారు...

అలాగే తెలుగుదేశం ప్రభుత్వం రాగానే బలిజ సామాజిక వర్గానికి చెందిన వారు రాజకీయాల్లో రాణించటానికి ప్రాధాన్యతను కల్పిస్తామని, అలాగే బీసీలు ఉన్నత చదువులు చదువుకోవడానికి గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన విదేశీ విద్య ఈ జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత రద్దు చేశారని తిరిగి మన తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడంగానే బీసీలకు ఉన్నత స్థానాన్ని కల్పించి వారి అభివృద్ధికి తోడ్పడుతామని బోండా ఉమా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు,రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి, రాష్ట్ర కృష్ణ బలిజ సంఘం అధ్యక్షులు కోలా అశోక్ కుమార్, రాష్ట్ర కృష్ణ బలిజ సంఘం ప్రధాన కార్యదర్శి పాశం వెంకటేశ్వరరావు, రాష్ట్ర కృష్ణ బలిజ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి గద్దం రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వరుపుల ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరిన 100 కుటుంబాలు

**ప్రత్తిపాడు (చైతన్యరథం):** రౌతులపూడి మండలం, జల్దాం పంచాయతీ కి చెందిన 100 కుటుంబాలు వైసీపీని వీడి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా సమక్షంలో టీడీపీలో చేరారు... రౌతులపూడి మండలం, జల్దాం గ్రామ టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం మాజీ సర్పంచ్ కోకూరు ధారపల్లి, బచ్చల వెంకటరమణ, బచ్చల ప్రసాద్, తల్లేపల్లి కృష్ణ, మనుగుల పొట్టియ్య, కోనా లోవరాజు మరియు సుమారు 100 కుటుంబాలను సత్య ప్రభ రాజా టీడీపీ కండువాలు వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్య ప్రభ రాజా మాట్లాడుతూ.. త్వరలో రాష్ట్రంలో జనసేన,టీడీపీల ఆధ్వర్యంలో నూతన ప్రభుత్వం ఏర్పడబోతుందని ఆమె అన్నారు. నియోజకవర్గంలో ప్రతీ గ్రామం నుండి పెద్ద సంఖ్యలో టీడీపీలో చేరుతున్నారని అన్నారు. టీడీపీలో చేరిన ప్రతీ ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందన్నారు. ఎవరి గౌరవం కు ఇబ్బంది కలగకుండా అందర్నీ గౌరవించడం జరుగుతుందన్నారు. పార్టీలో చేరిన ప్రతీ ఒక్కరికి అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన శ్రేణులు పాల్గొన్నారు..



## భారతదేశంలో అభివృద్ధి లేని ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ : గోనుగుంట్ల



**నరసరావుపేట (చైతన్యరథం):** ఒక ఆర్థిక నేరస్తుడికి రాష్ట్రాన్ని అప్పగించారని, భారతదేశంలో అభివృద్ధి లేని ఏకైక రాష్ట్రం ఏపీ అని, పక్కన ఉన్న అన్ని రాష్ట్రాలు అభివృద్ధిలో ముందుకు పోతుంటే, ఏపీ మాత్రం అరాచకంలో ముందుకు పోతుందని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మంగళవారం విలేకరుల సమావేశంలో గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ .. రాష్ట్రంలో అసలు న్యాయం అనేది బ్రతికే ఉందా. సాక్షాత్తు సీఎం జగన్ బహిరంగ సభలో ఒక విలేకరిని వైసీపీ అల్లరి మూకలు చంపబోతే అది డీజీపీకి కనపడటం లేదా అని ప్రశ్నించారు. దళితుల పేరు చెప్పి వారిని నిలువునా మోసం చేస్తున్నారని, వైసీపీ ప్రభుత్వం ఐదు ఏళ్ళ పాలనలో రాష్ట్ర చరిత్రలో ప్రజాస్వామ్యం లేదని, మరో సారి సీఎం జగన్మోహన్ రెడ్డికి అధికారంలోకి వస్తే మన ఇల్లు, పొలాలు కూడా ఉండవన్నారు. నరసరావుపేటలో అనేక ఆస్తులను స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆయన అనుచరులు దోచుకున్నారని, రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత యువత పై ఉందని అన్నారు. రాప్తాడు వైసీపీ సభలో విలేఖరిపై జరిగిన దాడిలో నిందితులకు కఠిన శిక్ష పడాలన్నారు. వచ్చే ఎన్నికలు నిజమైన పెత్తందారు జగన్ కు 5 కోట్ల ప్రజలకు మధ్య యుద్ధం అని అన్నారు. టీడీపీ తెచ్చిన 120 సంక్షేమ పథకాలు రద్దు చేసిన జగన్ ప్రభుత్వాన్ని రద్దు చేయడానికి జనం కసితో ఉన్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్లించిన జగన్ పై పేదలు యుద్ధానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి రఫీ పాల్గొన్నారు.

## వ్యవస్థలను గౌరవించలేని వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండటం తెలుగు ప్రజల దౌర్భాగ్యం

**- మీడియా సంస్థలపై కొడాలి నాని చేసిన అనుచిత వ్యాఖ్యలు**

**- ఖండించిన టీడీపీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము**

**గుడివాడ (చైతన్యరథం):** వ్యవస్థలను గౌరవించలేని వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండటం తెలుగు ప్రజల దౌర్భాగ్యం టీడీపీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము మండిపడ్డారు.ఆయన మాట్లాడుతూ.. సిద్ధం సభలో తీవ్రంగా గాయపడిన ఆంధ్రజ్యోతి ప్రతినిధి కుటుంబానికి ఆయన సంఘీభావం తెలియచేశారు. ఏబిఎన్ ఆంధ్రజ్యోతి ప్రతినిధిపై జరిగిన దాడిని సభ్య సమాజంలో ప్రతి ఒక్కరు ఖండిస్తున్నామన్నారు. మీరు చేసే తప్పులు,అరాచకాలను ఎత్తి చూపడమేనా మీడియా చేసిన పాపం.. తమ సభలకు వస్తే జర్నలిస్టులను కొడతాం.... యజమాన్యాలను చంపేస్తామనడం నియంతల పాలనలో కూడా జరగ లేదని ఆయన అన్నారు. ఎమ్మెల్యేగా ఎలాగో పనికిరాని కొడాలి నాని కనీసం, మనిషిగా అయిన ప్రవర్తించాలని హెచ్చరించారు. కొడాలి నాని వ్యాఖ్యలు చూస్తుంటే ప్లాన్ ప్రకారం గానే దాడి జరిగినట్లుగా అర్థమవుతుంది. స్థానిక సమస్యలను పట్టించుకోని సన్నాసికి, దేశంలో జరిగేవన్నీ కావాలని ఎద్దేవా చేశారు. సమాజంలో రుగ్మతలు ఎత్తిచూపే పాత్రికేయుడిని కొట్టిన వారికి.... ఎమ్మెల్యేగా ఉండి మద్దతు తెలపడం దారుణమన్నారు. కొడాలి నానికు సత్తా ఉంటే సెక్యూరిటీ లేకుండా గుడివాడ రోడ్లపై ఒంటరిగా తిరగాలని, సమస్యలు పరిష్కరించలేదని ప్రజలే కొడతారని ఆయన తెలిపారు. శత్రువుకైన దెబ్బలు తగిలితే అయ్యో పాపం అంటాం... మానవత్వమనేది లేకుండా గాయపడిన వ్యక్తిని కించపరచడం వైసీపీ సైకోలకే చెల్లిందన్నారు. వైసీపీ సైకోల దాడిలో గాయపడిన ఆంధ్రజ్యోతి ప్రతినిధికు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు సానుభూతి తెలియచేశారు. మీడియా సంస్థల యాజమాన్యాలు, గాయపడిన పాత్రికేయుడిని కించపరిచేలా కొడాలి నాని చేసిన వ్యాఖ్యలను రావి,శ్రీకాంత్, యలవర్తి ఖండించారు.



## వైసీపీని సాగనంపడమే బీసీల లక్ష్యం.. టీడీపీతోనే బీసీల అభివృద్ధి

**- మంగళగిరి పట్టణంలో జయహో బీసీ సదస్సు**

**- పెద్ద ఎత్తున హాజరైన బీసీ నాయకులు, కార్యకర్తలు**

**మంగళగిరి (చైతన్యరథం):** బీసీల అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడేది ఒక్క తెలుగుదేశం పార్టీనే అని టీడీపీ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి పేర్కొన్నారు. మంగళగిరి పట్టణంలోని ఈద్గాహ్ ఫంక్షన్ హాలులో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, మంగళగిరి పట్టణం బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, మంగళగిరి రూరల్ బీసీ సెల్ అధ్యక్షులు కఠారి అప్పారావు ఆధ్వర్యంలో మంగళవారం జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. జయహో బీసీ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కార్యచరణ, వైసీపీ ప్రభుత్వంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలు, బీసీలపై జరుగుతున్న దాడులపై ఈ కార్యక్రమంలో చర్చించారు. ఈ సందర్భంగా వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నెముక అన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలకు తగిన గుర్తింపు టీడీపీనే ఇచ్చిందన్నారు. టీడీపీ హయాంలో బీసీలకు జరిగిన మేలుతో పాటు ప్రస్తుతం బీసీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు స్వయం ఉపాధిరుణాలు, చేతివృత్తులకు ఆదరణ పథకం కింద రాయితీపై పరికరాలు అందించినట్లు గుర్తు చేశారు. బీసీలు బలహీనులు కాదని, బలవంతులన్నదే తమ పార్టీ సిద్ధాంతమని అన్నారు. వైసీపీ హయాంలో 74 మంది బీసీలను హత్య చేయగా, 5 వేల మంది బీసీలపై దాడులు, అక్రమ జైలు నిర్బంధాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. వైసీపీ ప్రభుత్వం రాగానే 34 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించారని మండిపడ్డారు. జగన్‌ను ఇంటికి సాగనంపడానికి బీసీలందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. గుంటూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ... రూ.75 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని జగన్ రెడ్డి దారి మళ్లించారని ఆరోపించారు. బీసీలు ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూములను స్థానిక వైసీపీ నేతలు దౌర్జన్యంగా ఆక్రమిస్తున్నారని చెప్పారు. గతంలో తెలుగుదేశం ఇచ్చిన అనేక సంక్షేమ కార్యక్రమాలను, 30కి పైగా పథకాలను రద్దుచేసి బీసీలను ఆర్థికంగా ఎదగకుండా అణగదొక్కారని విమర్శించారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ... టీడీపీ హయాంలో బీసీలకు స్వయం ఉపాధి రుణాలు, చేతి వృత్తులవారికి ఆదరణ పథకం కింద 90 శాతం రాయితీపై పరికరాలు అందించిందని గుర్తుచేశారు. బీసీలకు ఇచ్చిన నామినేటెడ్ పదవులు కేవలం అలంకారప్రాయంగానే ఉన్నాయన్నారు.



రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ... ఆళ్ల రామకృష్ణారెడ్డి మరల బయటకు ఎందుకు వచ్చారో ప్రజలందరూ ఆలోచించాలన్నారు. అప్పుడేమో జగనన్న నిధులు ఇవ్వకపోవడంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయానని మీడియా ముఖంగానే చెప్పిన వ్యక్తి మరల జగన్ చెంతకు చేరడంలో మర్మమేమిటో ప్రజలు తెలుసుకోవాలన్నారు.నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ మాట్లాడుతూ... బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం బీసీలపై అక్రమ కేసులు పెట్టి అణచివేస్తుందని విమర్శించారు. 99 శాతం హామీలు అమలు చేశామని చెబుతున్న జగన్ ప్రత్యేక హోదా, రాజధానిపై ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. బీసీలను గుర్తించి ఆర్థికంగా బలోపేతం చేసి రాజకీయ ప్రోత్సాహాన్ని చంద్రబాబు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణం, రూరల్ పరిధిలోని అన్ని గ్రామాలు, వార్డుల బీసీ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై దాడి సిగ్గుచేటు




## - నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజయవాడలో టీడీపీ బీసీ నేతల డిమాండ్

**విజయవాడ (చైతన్యరథం):** రాప్తాడులో ఫోటో జర్నలిస్ట్ శ్రీకృష్ణపై వైసీపీ మూకల దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజలకు వాస్తవాలను చూపించే మీడియాపై దాడి చేయడం దుర్మార్గమని విజయవాడలో టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభకు సంబంధించిన దృశ్యాలను చిత్రీకరిస్తున్న ఫోటోగ్రాఫర్‌పై విచక్షణ రహితంగా దాడి చేసి కొట్టడం అన్యాయం అన్నారు. దాడి చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని, ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా కఠినచర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేవారు ఎలాంటి వారైనా ప్రజాకోర్టులో నిలబడాల్సిందేనని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాపాడి పత్రికాస్వేచ్ఛకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ దాడికి కారణమైన వారిపై ఈ ప్రభుత్వం ఇంతవరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. గాయపడిన వారు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని, చావు - బతుకుల మధ్యన ఉన్నారని తక్షణమే నిందితులపై కేసు నమోదు చేసి గాయపడిన వారికి క్షమాపణలు చెప్పాలని టీడీపీ బీసీసెల్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరామ్ గౌడ్, టీడీపీ రాష్ట్ర నాగవంశ కన్వీనర్ ఎరుబోతు రమణరావు, ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మరక శ్రీనివాసరావు, సింగం వెంకన్న, బెజవాడ తిరుపతి గౌడ్,వళ్ళూరి మధు, కత్తులు మణికంఠ, ఇప్పిలి రామ్మోహన్, పిరియ సోమేశ్వరరావు, దాసరి ఉదయశ్రీ, కర్ణం వెంకటరమణ, నమ్మి భానుప్రసాద్, పామర్తి కిషోర్, లబ్బా వైకుంఠం, సూరవరపు నాగరాజు, నాగలింగం, కొండెపు సోమయ్య, ఎర్రనాగులు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పోయినవాళ్లను రమ్మని బతిమాలుకుంటున్న జగన్: ప్రత్తిపాటి



**చిలకలూరిపేట (చైతన్యరథం):** పార్టీ వదిలిపోయిన వాళ్లను బతిమాలి వెనక్కు తెచ్చుకునే దయనీయ పరిస్థితికి వైకాపా, ముఖ్యమంత్రి జగన్ చేరారని ఎద్దేవా చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. రెండు నెలల క్రితం వైకాపాకు గుడ్ బై చెప్పిన మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కేను బతిమాలి, బామాలి తిరిగి తెచ్చుకోవడమే అందుకు నిదర్శమన్నారు. కానీ ఇలా ఎన్ని తిప్పలు పడినా మంగళగిరిలో లోకేష్ విజయాన్ని, రాష్ట్రంలో తెలుగుదేశం - జనసేన కూటమి ప్రభంజనాన్ని అడ్డుకోవడం జగన్ తరం కాదన్నారు ప్రత్తిపాటి. అదే సమయంలో జగన్‌తో చేతులు కలిపి అమరావతి విధ్వంసంలో పావుగా పనిచేసిన కరకట్ట కమలహాసన్ వేషాల్ని కూడా ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. షర్మిల పీసీసీ అధ్యక్షురాలు అయిన దగ్గర నుంచి జగన్‌లో భయం పట్టుకుంది, ఆమె ఏ నిర్ణయం తీసుకున్నా తానూ అదే బాటలో నడుస్తానని, మోసపూరిత వైకాపాను ఓడిద్దామన్న వ్యక్తి అసలు ఇంతలోనే ఎలా మారారో కూడా సమాధానం చెప్పాలన్నారు. జగన్ ప్రభుత్వం అవినీతిని బయటపెడతా, కోర్టుల్లో కేసులు వేస్తా అని ఫీంకారించిన వ్యక్తి ఇప్పుడు మళ్లీ లోకేష్‌ను ఓడిస్తా, వైకాపాను గెలిపిస్తా అంటుంటే చూస్తున్న జనం నవ్వుకుంటున్నారని చురకలు వేశారు ప్రత్తిపాటి. తెలుగుదేశం - జనసేన పొత్తులో ఇప్పటికీ చిచ్చు పెట్టడానికి వైకాపా ప్రయత్నం చేస్తోందంటూ మంగళవారం ఓ ప్రకటనలో ప్రత్తిపాటి పేర్కొన్నారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే వైకాపాలో తిరిగి చేరడంపైనా స్పందించారు. 77మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను బదిలీ చేశానని బీరాలు పోయిన జగన్‌కు మరో 50 రోజుల్లో ప్రజలను తనను మడతపెడతారని అర్థమయ్యే ఇలా కాళ్లబేరానికి వచ్చినట్లు కనిపిస్తోందన్నారు.

## జగన్ రెడ్డి దురాహంకారానికి పరాకాష్ట జర్నలిస్టులపై దాడులు : లుక్కా



**విజయవాడ (చైతన్యరథం):** జగన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటినుండి తుని, ఒంగోలు, గుంటూరు, అమరావతి ఇప్పుడు అనంతపురం రాప్తాడులో విలేకరులపై వైసీపీ గుండాల చేత దాడులు చేయించడం జగన్ రెడ్డి దురాహంకారానికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ అన్నారు.

జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పత్రికా స్వేచ్ఛని హరిస్తున్నారని, ఇది రాక్షస పాలనకు అర్థం పదుతుందన్నారు. తాను అధికారం చేపట్టిన నాటినుండి తుని, ఒంగోలు, గుంటూరు, అమరావతి ఇప్పుడు అనంతపురం రాప్తాడులో విలేకరులపై వైసీపీ గుండాల చేత దాడులు చేయించడం జగన్ రెడ్డి దురాహంకారానికి నిదర్శనం అన్నారు. పత్రికా విలేకరులు ప్రభుత్వం చేస్తున్న తప్పు, ఒప్పులను ప్రజలకు తెలియజేస్తారు. తద్వారా ప్రభుత్వం తప్పులను సరిదిద్దుకోవాలి. అంతేగాని అహంకారంతో విలేకరులపై దాడులు చేయించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. నెల్లూరులో మహిళా పోలీసుల సెలక్షన్లో బాడీ కొలతలకి మగ పోలీసులు పర్యవేక్షించడానికి విలేకరులు ఫోటోలు తీసి బయటపెట్టినందుకు ఆ విలేకరులను పోలీసులే గుండాల మారి విలేకరులను చితక బాదిన వైనం ప్రజలందరూ గమనించారని,జగన్ రెడ్డి చేస్తున్న దురాగాలను బయటపెదుతున్న ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ 5 లాంటి దమ్మున్న పత్రికలు, చానల్స్ పై కక్ష కట్టి, వారికి సంబంధించిన విలేకరులను శత్రువులుగా చూస్తూ, వారిపై ప్రత్యక్షంగా దాడులు చేయించడాన్ని ఖండించారు.6 నెలల క్రితం ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో జర్నలిస్టుల రక్షణ చట్టం రూపొందించారని, జగన్ రెడ్డి లాంటి వ్యక్తులు జర్నలిస్టులపై చేస్తున్న దాడులను అరికట్టాలంటే కేంద్ర స్థాయిలో చట్టం రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. తమ రక్షణ చట్టాల కోసం జర్నలిస్టులు బహిరంగంగా ఆందోళన చేయాలని, న్యాయమైన మీ ఆశయాలకు తెలుగుదేశం పార్టీ మద్దతు, తోడు ఉంటుందని తెలిపారు. జగన్ రెడ్డి నిర్వహిస్తున్న సిద్ధం సభల్లో ఇచ్చిన హామీల 99 శాతం పూర్తి చేశానని అబద్ధాలు చెబుతూ, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పై అవాకులు, చవాకులు పేలడాన్ని తీవ్రంగా ఖండిం చారు.జగన్ రెడ్డి సభలకు బలవంతంగా ప్రజలను తరలిస్తున్నారని, ప్రభుత్వంలో పని చేసే వాలంటీర్లు, ఆశా వర్కర్లను, డ్వాక్రా మహిళలను, స్కూల్ విద్యార్థులను నిరంకుశంగా ఆర్టిసి, ప్రైవేట్ స్కూల్ బస్సుల్లో తరలిస్తున్న విషయం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. జగన్ రెడ్డి అబద్ధపు, బూటకపు మాటలపై మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు విసిరిన సవాలుకు నువ్వు సిద్ధమా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డికి దమ్ము ధైర్యం ఉంటే రాష్ట్ర అభివృద్ధిపై చంద్రబాబుతో ప్రత్యక్ష చర్చకు సిద్ధం కావాలని, లేకుంటే అబద్ధాలు మానుకొని తాడేపల్లి కొంపలో తలుపులు మూసుకొని పడుకోమని హితవు పలికారు.

## పల్లె అభివృద్ధితోనే ప్రగతి సాకారం

- ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనంతా విధ్వంసం, వినాశనమే
- వచ్చే ఐదేళ్లు గ్రామాలను అభివృద్ధికి చిరునామాగా నిలుపుతా
- కన్న తల్లిని చూసుకున్నట్లుగా గ్రామాలను చూసుకుంటానని వర్ల కుమార్ రాజా హామీ



**పామర్రు (చైతన్యరథం):** గ్రామాలను, పంచాయతీలను నిర్వీర్యం చేసిన జగన్ రెడ్డిని ఓడించినపుడే గ్రామాభివృద్ధి సాధ్యమని పామర్రు టీడీపీ ఇంఛార్జి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. జగన్ రెడ్డి పల్లెల్ని ఏ స్థాయిలో నిర్వీర్యం చేశాడో.. గత 17 రోజులుగా చూస్తున్నానని ధ్వజమెత్తారు. 17వ రోజు పల్లెబాట కార్యక్రమంలో భాగంగా పమిడిముక్కల మండలం హనుమంతపురంలో పర్యటించారు. ఒకప్పుడు అభివృద్ధికి, పచ్చదనానికి నెలవుగా ఉండే గ్రామాలు జగన్ పాలనలో బీడుబారి పోయాయి. పొలాలకు సాగునీరు కూడా అందించలేని దుస్థితిలో గ్రామాలున్నాయి. ఎమ్మెల్యే కైలే ఇసుక మాఫియా కారణంగా రోడ్లన్నీ నాశనమయ్యాయి. ఎమ్మెల్యేకి దోపిడీపై ఉన్న శ్రద్ధ కనీసం ప్రజలపై లేకపోవడం బాధాకరం అన్నారు.

మరో 60 రోజుల్లో అధికారంలోకి రాబోతున్నాం. ఈ రోజు చూసిన ప్రతి సమస్యనీ అధికారంలోకి వచ్చాక పరిష్కరించి తీరుతాను. నా కన్న తల్లితో సమానంగా.. ప్రతి గ్రామాన్ని చూసుకుంటానని వర్ల కుమార్ రాజా భరోసా ఇచ్చారు.

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి, గ్రామాభివృద్ధి సాకారమవుతుందని ప్రజలు హోరెత్తారు. ఈ సందర్భంగా పమిడిముక్కల మండలం ఐనంపూడికి చెందిన వైసీపీ నేత, మాజీ సర్పంచి గోపరాజు నాగమల్లేశ్వరరావు వర్ల కుమార్ రాజా సమక్షంలో పార్టీలో చేరారు. గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి నిధులు ఇవ్వకుండా అవస్థలపాలు జగన్ రెడ్డి చేశారు. దశాబ్దాలుగా గ్రామాలు అభివృద్ధికి చిరునామాగా నిలిచాయి. కానీ, జగన్ రెడ్డి వచ్చాక గ్రామాభివృద్ధి నాశనమైపో యిందని పలువురు నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, పార్లమెంటు నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్ష కార్యదర్శులు, జనసేన మండల అధ్యక్ష కార్యదర్శులు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, తెలుగుయువత, తెలుగు మహిళలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి ఎవరిదో.. విధ్వంసం ఎవరిదో... చర్చకు సిద్ధం : బడేటి చంటి



**ఏలూరు (చైతన్యరథం) :** అభివృద్ధితో కూడిన పాలన ఎవరిదో, విధ్వంసం ఎవరిదో చర్చించేందుకు చర్చకు సిద్ధమని మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు చేసిన సవాల్‌ను స్వీకరించే ధైర్యం సైకో సీఎం జగన్‌కు లేదని తేటతెల్లమైందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి బడేటి చంటి పేర్కొన్నారు. గాలిమాటలు, గాలివార్తలతో గజిబిజి సృష్టించాలని సీఎం చేస్తున్న పన్నాగాలను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ రెక్కలు విరవడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. ఏలూరు 4వ డివిజన్ నాగేంద్ర కాలనీలో మంగళవారం సాయంత్రం ప్రజా సంకల్ప యాత్ర నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్ళిన టిడిపి ఇన్‌ఛార్జ్ బడేటి చంటి పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సారి రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని టీడీపీ - జనసేన కూటమికి మద్దతు తెలపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం బడేటి చంటి మాట్లాడుతూ సైకిల్, గాజు గ్లాస్ గుర్తుకొస్తేనే సైకో సీఎం జగన్ వణికిపోతున్నారని వ్యాఖ్యానిం చారు. చంద్రబాబు పేరు చెబితే పండు గ కానుకలు, నిరుద్యోగ భృతి, టీచర్ పోస్టుల భర్తీ, అన్నదాత సుఖీభవ, పసుపు కుంకుమ, చంద్రన్న భీమా, అమరావతి రాజధాని, దళితులకు సబ్‌ప్లాన్ నిధులు, లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు గుర్తుకొస్తాయన్నారు. అదే జగన్ పాలన చూస్తే బాబాయ్‌పై గొడ్డలి వేటు, కోడికత్తి శ్రీను, ఐదేళ్ళలో ప్రభుత్వ అరాచకత్వం, ఇసుక, మద్యపానం, మైనింగ్ మాఫియా, అధిక ధరలు, ఛార్జీల పెంపు, కక్ష్యసాధింపు రాజకీయాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలపై దాడులు గుర్తుకు వస్తాయని ఆయన ఎద్దేవా చేశారు. సీఎం జగన్‌తో పాటూ వైసిపి నేతల్లో ఓటమి భయంతో కూడిన ఆక్రోశం తారాస్థాయికి చేరిందని బడేటి చంటి పేర్కొన్నారు. ఎమ్మెల్యేలను మార్చి ఎన్ని పిల్లిమొగ్గలు వేసినా వైఎస్ జగన్, వైసిపికి పతనం తప్పదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో వైసీపీ గేమ్ ఓవర్, టీడీపీ - జనసేనదే పవర్ అంటూ ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఓడిపోవడం మన చరిత్రలోనే లేదు..



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కథానాయకుడిగా నటిస్తున్న బిగ్గెస్ట్ ఏరియల్ వార్ డ్రామా 'ఆపరేషన్ వాలెంటైన్'. ఈ చిత్రం హిందీ ట్రైలర్‌ను సల్మాన్‌ఖాన్, తెలుగు ట్రైలర్‌ను రామ్‌చరణ్ విడుదల చేశారు. ఇందులో ఐఎఎఫ్ అధికారి అయిన అర్జున్ దేవ్ (వరుణ్) గతంలో జరిగిన ఒక సంఘటన కారణంగా పీడకలలు వస్తుంటాయి. కానీ అది అతని వైఖరి, విధానాన్ని మార్చలేదు. అతను మొండి పట్టుదల గలవాడు. రాడార్ ఆఫీసర్ సోనాల్ (మానుషి చిల్లర్)తో ప్రేమలో ఉన్న అడ్వంచర్ పవర్. మరోవైపు పుల్వామా దాడిలో 42 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణిస్తారు. ఇంతకుముందు ఓటమిని ఎదుర్కోని భారత వైమానిక దళం శత్రువులపై వైమానిక దాడిని ప్రకటిస్తుంది. టీంకు నాయకత్వం వహిస్తున్న అర్జున్ తన యుద్ధ విమానానికి గ్రెనేడ్ తగలడంతో ప్రమాదంలో పడతాడు. అయితే, అతనికి మార్గనిర్దేశం చేసేందుకు రాడార్ ఆఫీసర్ సోనాల్ వుంటుంది. వరుణ్ తేజ్ అడ్వంచరస్ స్క్వాడ్రన్ లీడర్‌గా అద్భుతంగా ఆకట్టుకున్నాడు. యాక్షన్, ఎమోషనల్ సీన్స్ రెండింటిలోనూ అదరగొట్టారు. ప్రస్తుతం ఈ ట్రైలర్ నెట్టింట వైరల్ అవుతుంది.

# హల్దీ వేడుకల్లో పాల్గొన్న రకుల్ ప్రీత్..



గోవాలో తన ప్రియుడు జాకీ భగ్నానీతో బుధవారం ఏడడుగులు నడిచేందుకు హీరోయిన్ రకుల్ ప్రీత్ రెడీ అవ్వగా.. మరో హీరోయిన్ మాత్రం కజిన్ హల్దీ వేడుకల్లో హడావిడి చేస్తుంది. ఆమే రాశి ఖన్నా. కొద్దిరోజులుగా హిందీలో హల్చల్ చేస్తున్న రాశి ఖన్నా ప్రస్తుతం షూటింగ్స్‌కి చిన్న బ్రేక్ఇచ్చి కజిన్ పెళ్ళిలో హంగామా మొదలు పెట్టింది. హల్దీ వేడుకల్లో భాగంగా రాశి ఖన్నా ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేస్తూ ఫొటోలకి ఫోజులిచ్చింది. గడిచిన రెండు రోజులు చాలా సరదాగా గడిచిపోయాయని అంటున్న రాశి ఖన్నా.. చాలారోజుల తర్వాత తెలిసిన వాళ్ళని చుట్టాలని కలవడం హ్యాపీ గా ఉంది అని చెప్పుకొచ్చింది. నేను ఎంతో ఇష్టపడే చిన్ననాటి జ్ఞాపకాలని గుర్తుకు తెచ్చుకున్నట్టుగా అనిపించింది.. అంటూ ఫ్యామిలీతో కలిసి సరదాగా దిగిన పిక్స్‌ని ఇన్‌స్టాలో షేర్ చేసింది. రాశి ఖన్నా ఈమధ్యన హిందీలో ఎక్కువగా కనిపిస్తుంది. తాజాగా విడుదలైన యోధా టీజర్ ఆడియన్స్ నుండి సూపర్ రెస్పాన్స్ తెచ్చుకుంది.

# ఆ సమయం చాలా కష్టంగా సాగింది: సమంత



టాలీవుడ్ క్యూట్ కపుల్‌గా పేరు పొందిన సమంత, అక్కినేని నాగచైతన్య తమ వైవాహిక బంధానికి ముగింపు పలుకుతూ తమ సోషల్ మీడియా వేదికగా తెలిపిన విషయం మనకి తెలిసిందే. ప్రస్తుతం ఎవరి పనుల్లో వారు బిజీగా గడుపుతున్నారు. సామ్.. గత కొన్ని రోజులుగా మయోసైటిస్‌తో బాధపడుతున్న విషయం తెలిసిందే.

ఆ వ్యాధి నుంచి పూర్తిగా కోలుకునేందుకు సినిమాల నుంచి బ్రేక్ తీసుకొని ఆరోగ్యంపై పూర్తిగా దృష్టి సారించింది. అనారోగ్య సమస్యల గురించి అందరికీ అవగాహన కల్పించేందుకు తన యూట్యూబ్ ఛానల్‌లో టేక్ 20 అనే ఒక పాడ్ కాస్ట్ కూడా ప్రారంభించింది.

అందులో తన పర్సనల్ లైఫ్ విషయాలను కూడా షేర్ చేసుకుంటోంది. అందులో భాగంగానే నాగ చైతన్యతో విడాకుల గురించి కూడా పరోక్షంగా గుర్తు చేసుకుంది. మయోసైటిస్‌కు సరిగ్గా ఏడాది ముందు తనకు ఎంతో కష్టంగా గడిచిందని తెలిపింది. 'ఈ సమస్య రావడానికి సరిగ్గా ఏడాది ముందు నాకు ఎంతో కష్టంగా గడిచింది. అప్పుడు నాకు బాగా గుర్తుంది. నేను నా మేనేజర్ హిమాంక్‌తో కలిసి ముంబై నుంచి ప్రయాణిస్తున్నా. ఆ సమయంలో నాకు చాలా ప్రశాంతంగా, రిలాక్స్‌డ్‌గా అనిపిస్తోందని తనతో చెప్పాను.

మయోసైటిస్ రావడానికి సరిగ్గా ఏడాది ముందు సమంత.. చైతన్యతో విడాకులు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో దాన్ని ఉద్దేశించే సామ్ ఆ సమయం చాలా కష్టంగా సాగిందని తెలిపింది.

# పూనమ్ లీగల్ నోటీసులపై అవగాహన కల్పిస్తున్నారా?:

## నెటిజన్ల సూటి ప్రశ్నలు



బాలీవుడ్ నటి పూనమ్ పాండే కొన్ని రోజుల క్రితం ఫేక్ డెత్ స్టంట్ చేసిన సంగతి తెలిసిందే. సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన కలిగించేందుకే తాను అలా చేసినట్లు చెప్పడంపై పలువురు ప్రముఖులు, నెటిజన్లు మండిపడ్డారు. ఇలాంటి ప్రచారం సరికాదంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. పూనమ్ ప్రజల ఎమోషన్స్ ఆడుకుందంటూ ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈమేరకు కాన్పూర్ కోర్టులో రూ.100 కోట్లకు దావా కూడా దాఖలైంది. మరోవైపు, తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి 'అవగాహన కోసం ఇలా చేశాను' అని చెప్పిన వీడియోను పూనమ్ తొలగించడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ పరిణామం తర్వాత ఆమె పెట్టే పోస్ట్‌పై నెటిజన్లలో ఆసక్తి నెలకొంది.

'నిజం త్వరలోనే బయటకొస్తుంది' అని కొన్ని రోజుల క్రితం పోస్ట్ పెట్టిన ఆమె. తాజాగా మరో అప్డేట్ షేర్ చేయడం చర్చనీయాంశమైంది. 'నిజం బయటకొస్తుందని నేను చెప్పడం వల్ల స్టేక్ హోల్డర్స్ (వాటాదారులు) ఒణికిపోతున్నారు. లీగల్ నోటీసులు పంపారు' అంటూ మరోసారి అందరి దృష్టిని తనపై ఉండేలా చేశారు. అంతకుమించి మరే వివరాలు పంచుకోకపోవడంతో 'ఇదో రకమైన పబ్లిసిటీనా?', 'మీరు నిజంగా ఉన్నారా? ఈ ఖాతాను మీ టీమ్ వినియోగిస్తుందా?', 'ఇప్పుడు లీగల్ నోటీసులపై అవగాహన కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారా?' అంటూ నెటిజన్లు ఆమెను ప్రశ్నిస్తున్నారు.

# యశస్విని చూసి నేర్చుకో.. డక్కెట్: ఇంగ్లండ్ మాజీ క్రికెటర్



టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్.. తమ బజ్‌బాల్ అప్రోచ్‌ను చూసి దూకుడుగా ఆడుతున్నాడని బెన్ డక్కెట్ చేసిన వ్యాఖ్యలపై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ నాజర్ హుస్సేన్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. యశస్వి జైస్వాల్ ఇంగ్లండ్ ఆటను చూసి నేర్చుకోలేదని చురకలంటించాడు. పేదరికం జయించి ఒక్కో అడుగు ముందుకేస్తూ అంతర్జాతీయ క్రికెటర్‌గా ఎదిగిన యశస్వి జైస్వాల్‌ను చూసి ఇంగ్లండ్ ఆటగాళ్లు నేర్చుకోవాలని హితవు పలికాడు.

రాజ్‌కోట్ టెస్ట్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్ డబుల్ సెంచరీతో సత్తా చాటాడు. అయితే ఈ మ్యాచ్‌లో యశస్వి శతకం పూర్తి చేసిన తర్వాత డకెట్ మాట్లాడుతూ.. తమ బజ్‌బాల్ బ్యాటింగ్ అప్రోచ్‌ను ఇతర జట్లు కాపీ కొడుతున్నాయని, యశస్వి మా ఆట తీరుతోనే దూకుడుగా ఆడుతున్నాడని వ్యాఖ్యానించాడు. ఇది తమకు గర్వంగా ఉందని చెప్పాడు.

ఈ వ్యాఖ్యలపై ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ హుస్సేన్ స్పందిస్తూ డకెట్ వ్యాఖ్యలను తప్పుబట్టాడు. "యశస్విపై డకెట్ చేసిన వ్యాఖ్యలను చూస్తుంటే.. అతడు ఇంగ్లాండ్ నుంచే నేర్చుకున్నాడనే అర్థం వస్తోంది. అతడికి మీరేం నేర్పలేదు. జీవితంలో ఎదురైన సవాళ్లు, కష్టనష్టాల నుంచి, ఐపీఎల్ నుంచే యశస్వి ఎంతో నేర్చుకున్నాడు. కాబట్టి మీరు ఆత్మపరిశీలన చేసుకుంటే మంచిదని అనుకుంటున్నా. ఈ బజ్బాల్ యుగంలో ఇంగ్లాండ్ మరింత మెరుగుపడాలంటే విమర్శలకు దూరంగా ఉండాలి. వీలైతే అతడి నుంచి మీరు ఏమైనా నేర్చుకోండి" అని సొంత జట్టుపై ఘాటు వ్యాఖ్యలు చేశాడు.

# డీప్ ఫేక్ వలలో విరాట్ కోహ్లీ..

టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి డీప్‌ఫేక్ బారిన పడ్డారు. ఇటీవలే సచిన్ టెండూల్కర్‌కు సంబంధించిన ఓ గేమింగ్ ఫేక్ వీడియో వైరల్ అయిన విషయం తెలిసిందే. కాగా తాజాగా విరాట్ సైతం ఓ బెట్టింగ్ యాప్‌ను ప్రచారం చేస్తున్నట్లు ఓ డీప్‌ఫేక్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

ప్రముఖ టీవీ ఛానల్ లైవ్ న్యూస్ కార్యక్రమంలో కోహ్లి యాడ్‌ను ప్రసారం చేసినట్లు సైబర్ కేటుగాళ్లు ఈ వీడియోను సృష్టించారు. గతంలో కోహ్లి ఇచ్చిన ఓ ఇంటర్వ్యూకు సంబంధించిన వీడియో క్లిప్పు మార్ఫింగ్ చేసి.. బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేస్తున్నట్లు రూపొందించారు. తక్కువ పెట్టుబడితో సులువుగా ఎక్కువ డబ్బులు ఎలా సంపాదించవచ్చో క్రికెటర్ చెబుతున్నట్లుగా అందులో ఉంది. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుండగా.. అది నకిలీదని పలువురు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. దీనిపై కోహ్లి ఇంకా స్పందించలేదు.

ఈ మధ్యకాలంలో సెలబ్రిటీల డీప్ ఫేక్ వీడియోలు తీవ్ర కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. ఇటీవల క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ కూడా ఓ గేమింగ్ యాప్ను ప్రమోట్ చేస్తున్నట్లు నకిలీ వీడియో వైరల్ అవగా, దాన్ని ఆయన ఖండించారు. వీడియోలో ఉన్నది తాను కాదంటూ స్పష్టతనిచ్చారు. "టెక్నాలజీని ఇలా విచ్చలవిడిగా దుర్వినియోగం చేయడం ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి వీడియోలు, ప్రకటనలు, యాప్ల ఎక్కడ కన్పించినా వెంటనే సంబంధిత అధికారులకు రిపోర్ట్ చేయండి. సామాజిక మాధ్యమాలు అప్రమత్తంగా ఉంటూ ఈ ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి. నకిలీ సమాచారం, డీప్ ఫేక్ వీడియోల వ్యాప్తిని అరికట్టేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవడం అత్యవసరం" అని సచిన్



పోస్ట్ చేశారు.

అంతకుముందు సచిన్ కుమార్తె సారా తెందూల్కర్ డీప్ఫేక్ ఫొటోలు కూడా వైరల్ అయ్యాయి. ఇక సినీ తారలు రష్మిక, కత్రినాకైఫ్ మార్ఫింగ్ వీడియోలు కలకలం సృష్టించాయి. దీన్ని కేంద్రం తీవ్రంగా పరిగణించింది. అవసరమైతే ఇందుకోసం కొత్త చట్టం తీసుకొస్తామని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ వెల్లడించారు.

# క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్

## - మార్చి 22 నుంచి ఐపీఎల్ 2024 -




భారత క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. అప్‌కమింగ్ ఐపీఎల్ 2024 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభంకానున్నట్టు వెల్లడించారు. ఈ విషయాన్ని ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ సింగ్ కీలక ప్రకటన చేశారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ కోసం వేచిచూస్తున్నామని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత ఐపీఎల్ షెడ్యూల్‌పై తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

తాజాగా జాతీయ మీడియాతో అరుణ్ మాట్లాడుతూ.. మార్చి 22 నుంచి టోర్నీని ప్రారంభించాలనుకుంటున్నట్టు చెప్పారు. ప్రభుత్వ సంస్థలతో మేము పనిచేస్తున్నామని, త్వరలోనే మేము ప్రారంభ షెడ్యూల్ను రిలీజ్ చేస్తామని తెలిపారు. అలాగే, టోర్నీ ఎక్కడికీ తరలించడం లేదని, భారత్‌లోనే జరుగుతుందని స్పష్టం చేశారు. అయితే, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఐపీఎల్ పూర్తి షెడ్యూల్‌ను ఇంకా ప్రకటించలేదు. ఎన్నికల షెడ్యూల్ ఆధారంగా లీగ్ షెడ్యూల్‌ను రూపొందించాలని బీసీసీఐ భావిస్తున్నది. అయితే, ఎన్నికల నేపథ్యంలో ఈ సారి టోర్నీని రెండు దశల్లో నిర్వహించనున్నట్టు తెలుస్తోంది. ఇదే విషయంపై అరుణ్ స్పందిస్తూ.. మొదట 15 రోజుల షెడ్యూల్‌ను విడుదల చేయనున్నట్టు తెలిపారు. ఎన్నికల తేదీలు ప్రకటన తర్వాత మిగతా మ్యాచ్ షెడ్యూల్‌పై నిర్ణయం తీసుకోనున్నారు. మార్చిలో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ తర్వాతే వేదికలపై కూడా బీసీసీఐ నిర్ణయం తీసుకోనుంది. ఏకకాలంలో లోక్‌సభతోపాటు అసెంబ్లీకి ఎన్నికలు జరిగే రాష్ట్రాలు, ఎన్నికల తేదీలను బట్టి వేదికలను ఖరారు చేయనున్నారు.

# ఏడాదికి రెండు సార్లు పదో తరగతి, ఇంటర్ బోర్డు పరీక్షలు

**- 2025-26 విద్యా సంవత్సరం నుండి అమలు**
**- ప్రకటించిన కేంద్ర విద్యాశాఖా మంత్రి**



**రాయ్‌పూర్:** పదో తరగతి, ఇంటర్ బోర్డు పరీక్షలకు విద్యార్థులు రెండుసార్లు హాజరయ్యేందుకు అవకాశం ఇవ్వనున్నట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రకటించారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌లో పీఎం శ్రీ (ప్రైమ్ మినిస్టర్ స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బోర్డు పరీక్షలపై కీలక వ్యాఖ్యలు చేశారు. 2020లో తీసుకొచ్చిన కొత్త జాతీయ విద్యా విధానంలో విద్యార్థులపై ఒత్తిడిని తగ్గించడం ఒకటని, ఈ క్రమంలో విద్యార్థులు రెండుసార్లు బోర్డు పరీక్షలకు హాజరయ్యే అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరం నుంచి రెండుసార్లు 10, ఇంటర్ విద్యార్థులు బోర్డు పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. గత ఏడాది ఆగస్టులో విద్యా మంత్రిత్వ శాఖ ప్రకటించిన కొత్త కరికులం ఫ్రేమ్‌వర్క్ ప్రకారం.. విద్యార్థులు మంచి పనితీరు కనబరిచేందుకు తగినంత సమయం ఇవ్వడానికి బోర్డు పరీక్షలు సంవత్సరానికి కనీసం రెండుసార్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులపై ఒత్తిడి లేకుండా ఉంచడం, నాణ్యమైన విద్యతో వారిని సంపన్నం చేయడం, విద్యార్థులను సంస్కృతితో అనుసంధానం చేయడం, భవిష్యత్తు కోసం వారిని సిద్ధం చేయడం జాతీయ విద్యా విధానం ఉద్దేశమన్నారు.

ఇదిలా ఉండగా.. దేశవ్యాప్తంగా విద్యార్థులు తమ మాతృభాషలో చదుకునేందుకు అవకాశం కల్పించాలని నిర్ణయించిన కేంద్రం రాబోయే మూడేళ్లలో అన్ని తరగతుల పాఠ్య పుస్తకాలను ప్రాంతీయ భాషల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించింది. ఈ మేరకు ట్రాన్స్‌లేషన్ చేయాలని ఎన్‌సీఈఆర్‌టీ, యూజీసీ, ఏఐసీటీఈ, ఇగ్నో, జాతీయ సార్వత్రిక విద్యా పీఠం (ఎన్ఐఓఎస్) తోపాటు కేంద్రీయ విద్యాసంస్థలైన ఐఐటీలు, ఎన్ఐటీలు, సెంట్రల్ వర్సిటీలను విద్యాశాఖ ఆదేశించింది. మాతృభాషలో చదువుకోవడాన్ని ప్రోత్సహించాలని జాతీయ నూతన విద్యా విధానం-2020 సిఫారసు చేసిన విషయం తెలిసిందే. బీటెక్ కోర్సులనూ ప్రాంతీయ భాషల్లో బోధనకు ఏఐసీటీఈ దేశవ్యాప్తంగా అనుమతి ఇస్తుండగా.. మధ్యప్రదేశ్‌లో ఎంబీబీఎస్ కోర్సు హిందీ మాధ్యమంలో ఇప్పటికే ప్రారంభమైంది.

# మరాఠాల రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీ ఆమోదం



**ముంబయి:** మరాఠా సామాజిక వర్గానికి విద్య, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించేలా రూపొందించిన మరాఠా రిజర్వేషన్ బిల్లుకు మంగళవారం మహారాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ బిల్లు చట్టంగా మారగానే మహారాష్ట్రలో మరాఠా సామాజికవర్గ ప్రజలకు విద్య, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ సదుపాయం అందుబాటులోకి రానుంది. ఏక్‌నాథ్ షిండే సర్కారు మరాఠాల అభివృద్ధి కోసం వారికి విద్య, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ సదుపాయం కల్పించాలని నిర్ణయించింది. ఆ మేరకు ఓ బిల్లును రూపొందించింది. ఆ బిల్లుకు మంగళవారం ఉదయం కేంద్ర క్యాబినెట్ ఆమోదించింది. వెంటనే అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి క్యాబినెట్ ఆమోదం పడిన ఆ బిల్లుకు అసెంబ్లీ కూడా ఆమోదముద్ర వేసింది.

కాగా, మరాఠా రిజర్వేషన్ బిల్లును మహా అసెంబ్లీలో ప్రవేశపెట్టడం గత దశాబ్ద కాలంలో ఇది మూడోసారి. గతంలో రెండు సార్లు బిల్లు అసెంబ్లీ ముందుకు వెళ్లినా సభ ఆమోదం లభించలేదు. ఈ నేపథ్యంలో ఇవాళ బిల్లుకు అమోదం తెలిపేందుకే ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అసెంబ్లీలో ఏకగ్రీవంగా బిల్లు ఆమోదం పొందింది.

# పరువునష్టం కేసులో రాహుల్‌కు ఊరట..

**- బెయిల్ మంజూరు చేసిన యూపీ కోర్టు**



**ఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీకి యూపీ కోర్టులో భారీ ఊరట లభించింది. 2018లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై చేసిన అభ్యంతర వ్యాఖ్యలకు గానూ పరువు నష్టం కేసు లో సుల్తాన్ పూర్ కోర్టు రాహుల్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. 2018 లో బెంగళూరు లో జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పై రాహుల్ గాంధీ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ నాయకుడు విజయ్ మిశ్రా పరువు నష్టం కేసు దాఖలు చేశారు. ఓ హత్య కేసులో అమిత్ షా హయాంలో బీజేపీ ప్రమేయం ఉందంటూ రాహుల్ చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుపట్టారు. ఈ కేసుపై సుల్తాన్ పూర్ కోర్టు మంగళవారం విచారణ జరిపింది. కేసు విచారణకు నేడు రాహుల్ కూడా హాజరయ్యారు. ఈ మేరకు ఇరుపక్ష వాదనలు విన్న న్యాయస్థానం.. రాహుల్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

# చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థే విజేత

**- సుప్రీంకోర్టు సంచలన తీర్పు**



**ఢిల్లీ:** చండీగఢ్ మేయర్ ఎన్నిక ఫలితాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఆప్ అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది. రిటర్నింగ్ అధికారి బ్యాలెట్ పత్రాలను తారు మారు చేసేందుకు ఉద్దేశపూర్వంగా వ్యవహరించారని స్పష్టంగా తెలుస్తోందని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఆ ఎన్నికలో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన కోర్టు... ఆ ఎన్నిక చెల్లుబాటు కాదని వ్యాఖ్యానించింది. రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్ వ్యవహరించిన తీరుపై తీవ్రంగా స్పందించింది. జనవరి 30వ నిర్వహించిన చండీగఢ్ మేయర్ ఎన్నికలో తగినంత సంఖ్యా బలం(18) లేకపోయినా భాజపా మేయర్ అభ్యర్థి మనోజ్ సోంకర్ అనూహ్య విజయం సాధించారు. మెజారిటీకి అవసరమైన కౌన్సిలర్ల బలం(20) ఉన్నప్పటికీ ఆప్- కాంగ్రెస్ కూటమి అభ్యర్థి కుల్దీప్ కుమార్ ఓటమి పాలయ్యారు. ఎన్నికల్లో పట్టపగలే మోసం జరిగిందని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. ఎన్నికల అధికారి బ్యాలెట్ పత్రాలపై పెన్నుతో ఏదో రాసి... వాటిలో కొన్నింటిని చెల్లకుండా చేశారని కాంగ్రెస్, ఆప్‌లు ఆరోపించాయి. ఆప్ కౌన్సిలర్ వేసిన పిటిషన్‌ను విచారించిన భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ డీ.వై. చంద్రచూడ్, జస్టిస్ జెబి. పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి కొట్టివేత గుర్తు పెట్టిన బ్యాలెట్ పేపర్లను పరిశీలించింది. 'ఈ బ్యాలెట్ పత్రాలు పాడైపోయినవని మీరు చెప్పారు. అది ఎక్కడో చూపించగలరా...?' అంటూ మసీహ్‌ను ప్రశ్నించింది. "అవి ఆప్ అభ్యర్థి పేరిట వచ్చాయి. వీడియోలో కనిపిస్తున్నట్లు వాటిపై ఈ అధికారి గీత గీశారు ' అని వెల్లడించిన సీజేఐ... ఆ పేపర్లను కోర్టులోని ఇరుపక్షాల న్యాయవాదులకు చూపించారు.

# ఆభరణాల కోసం ఆరు ట్రంకు పెట్టెలు తెచ్చుకోండి

**- 27 కేజీల బంగారు, వజ్రాభరణాలు, 700 కేజీల వెండి**
**- జయలలిత ఆభరణాలు తమిళనాడు ప్రభుత్వానికి అప్పగింత**
**- బెంగళూరు కోర్టు కీలక తీర్పు**





**బెంగళూర్:** కర్ణాటకలోని బెంగళూరు కోర్టు కీలక తీర్పు వెలువరించింది. తమిళనాడు దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలితకు సంబంధించిన బంగారు ఆభరణాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆభరణాల అప్పగింతకు మార్చి 6, 7 తేదీలను ఖరారు చేసింది. ఆ రెండు రోజుల్లో ఆభరణాలను తీసుకెళ్లేందుకు ఆరు ట్రంకు పెట్టెలతో రావాలని తమిళనాడు ప్రభుత్వాన్ని బెంగళూరులోని ప్రత్యేక కోర్టు ఆదేశించింది. మొత్తం 27 కేజీల బంగారు, వజ్రా భరణాలతో పాటు, 700 కేజీలకుపైనే వెండిని ప్రభుత్వానికి అప్పగించనుంది. బంగారు ఆభరణాలు తీసుకోవడానికి ఒక అధికారిని నియమించినట్లు న్యాయస్థానం తెలిపింది. తమిళనాడు హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐజీపీ ఆ అధికారితో సమన్వయం చేసుకోవాలని సూచించింది. కోర్టు నుంచి ఆభరణాలను స్వాధీనం చేసుకునే సమయంలో ఫొటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్, ఆరు పెద్ద ట్రంకు పెట్టెలు, అవసరమై భద్రత సిబ్బందితో రావాలని ఆదేశించింది. నగలను తమిళనాడు రాష్ట్రానికి అప్పగించేందుకు ఆ రెండు రోజుల్లో స్థానిక పోలీసులతో అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించింది. అదేవిధంగా.. ఈ కేసులో తమిళనాడు ప్రభుత్వం.. కర్ణాటకకు లిటిగేషన్ ఫీజుగా రూ.5 కోట్లు చెల్లించాలని ఆదేశించింది.

తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత అటు రాజకీయాల్లోనూ, ఇటు సినిమాల్లో తనదైన ముద్ర వేసింది. తమిళనాడు ముఖ్యమంత్రిగా పని చేసిన ఈమెకు లెక్కకు మించి ఆస్తులున్నాయనే విషయం అందరికీ తెలిసిందే. రాష్ట్ర సీఎంగా ఉన్న సమయంలో అక్రమార్జన కేసులో 1996లో చెన్నైలోని జయ నివాసం నుంచి అధికారులు పలు వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత అక్రమ కేసులో జయ దోషిగా తేలడంతో 2014లో బెంగళూరు కోర్టు నాలుగేళ్లు జైలు శిక్ష, రూ.100 కోట్లు జరిమానా విధించింది. అలాగే స్వాధీనం చేసుకున్న వస్తువులను ఆర్బీఐ, ఎస్బీఐ లేదా బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని స్పష్టం చేసింది. అయితే ఇంతలోనే జయలలిత మరణించారు. ఈ క్రమంలోనే దీనిపై మరోసారి విచారణ జరిపిన ప్రత్యేక కోర్టు ఆ ఆభరణాలను తమిళనాడు ప్రభుత్వానికి బదిలీ చేయాలని నిర్ణయించింది. జయలలిత చరాస్తులు, స్థిరాస్తులను వేలం వేయడమే ప్రత్యేక కోర్టు ప్రస్తుత విచారణలో ఉంది. ఆభరణాలను వేలం వేసిన తర్వాత కోర్టు ఆమె స్థిరాస్తులను వేలానికి తీసుకురానుంది.

అక్రమార్జన కేసులో 1996లో చెన్నైలోని జయ నివాసం నుంచి స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలతోపాటు పలు వస్తువులన్నీ కర్ణాటక ప్రభుత్వం ఆధీనంలోనే ఉన్నాయి. అందులో 7 కిలోల బంగారు, వజ్రా భరణాలు, 700 కిలోల వెండి వస్తువులు ఉన్నాయి. వీటితోపాటు ఖరీదైన చెప్పులు, పట్టుచీరలు, వీడియో క్యాసెట్లు, లాకర్లతోపాటు పలు వస్తువులు కూడా ఉన్నాయి. అదేవిధంగా అమ్మకు సంబంధించిన రూ,1.93 లక్షల నగదు కూడా ఉంది. వీటన్నింటినీ తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించాలని కర్ణాటకలోని బెంగళూరు కోర్టు తాజాగా నిర్ణయించింది.

# ఎర్ర సముద్రంలో నౌకను వదిలేసి వెళ్లిన సిబ్బంది

### హౌతీల దాడులే కారణం




ఎర్రసముద్రం: ఎర్ర సముద్రంలో అలజడులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారులు నౌకలను లక్ష్యంగా చేసుకుంటూనే ఉన్నారు. తాజాగా ఆదివారం ఓ భారీ నౌకపై దాడి చేశారు. దీంతో అందులో ఉన్న సిబ్బంది దాన్ని అక్కడే వదిలి వెళ్లిపోయారు. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు ప్రారంభమైన తర్వాత ఇలా జరగడం ఇదే తొలిసారి. ఆదివారం సాయంత్రం బెలిజ్ జెండా ఉన్న రూబీమార్ నౌకపై హౌతీలు రెండు బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేశారని అమెరికా సెంట్రల్ కమాండ్ ఎక్స్ వేదికగా సోమవారం వెల్లడించింది. దీంతో అందులోని సిబ్బంది నుంచి వచ్చిన ప్రమాద హెచ్చరికలకు ఒక యుద్ధనౌక, మరొక వ్యాపార నౌక స్పందించాయని తెలిపింది. రూబీమార్ సిబ్బందిని వెంటనే స్థానిక ఓడరేవుకు తీసుకెళ్లినట్లు వెల్లడించింది. రూబీమార్ ఒక చిన్న రవాణ నౌక. దీని రిజిస్ట్రేషన్ ఇంగ్లాండ్‌లో నమోదై ఉంది. మరోవైపు ఆదివారం నాటి తమ దాడిలో ఇంగ్లాండ్‌కు చెందిన నౌక పూర్తిగా మునిగి పోయిందని హౌతీ అధికార ప్రతినిధి ఓ ప్రకటనలో తెలిపారు. కానీ, దీంట్లో ఎంత వరకు వాస్తవం ఉందనే అధికారిక ధ్రువీకరణ వెలువడలేదు. అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటనలో దీని ప్రస్తావన లేదు. తాజా దాడుల నేపథ్యంలో ఐరోపా సమాఖ్య తమ నౌకల రక్షణ కోసం ఓ నేవీ ఆపరేషన్‌ను చేపట్టాయి. దీనికి గ్రీస్ నేతృత్వం వహిస్తోంది. 2028 నవంబర్ నుంచి హౌతీలు ఎర్ర సముద్రంలో నౌకలపై దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. గాజాపై ఇజ్రాయెల్ సైనిక చర్యలకు ప్రతీకారంగానే ఇవి చేపడుతున్నామని చెబుతున్నారు. వాటిని నిలిపివేసే వరకు ఈ దాడులు కొనసాగుతాయని ప్రకటించారు. ప్రపంచ వాణిజ్యంలో 12 శాతానికి సమానమైన 30 శాతం కంటెయినర్ నౌకల రవాణా ఎర్ర సముద్రం మీదుగా జరుగుతోంది. వరుస దాడుల నేపథ్యంలో కొన్ని మార్గం మార్చుకోవాల్సిన పరిస్థితులు తలెత్తాయి.

# నావల్నీ మృతదేహానికి రెండు వారాల పాటు రసాయనిక పరీక్షలు

### ఆ తర్వాతే కుటుంబసభ్యులకు అప్పగింత



మాస్కో: రష్యా ప్రతిపక్ష నేత అలెక్సీ నావల్నీ .. సైబీరియన్ పీనల్ కాలనీ జైలులో కొన్ని రోజుల క్రితం అనుమానాస్పద రీతిలో మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే ఆయన పార్థీవదేహాన్ని అప్పగించేందుకు రెండు వారాల సమయం పడుతుందని అధికారులు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. రెండు వారాల తర్వాతే నావల్నీ మృతదేహాన్ని అప్పగించనున్నట్లు అధికారులు చెప్పారు. నావల్నీ శరీరానికి రసాయనిక విశ్లేషణ చేపడుతున్నామని ఆయన తల్లికి అధికారులు చెప్పినట్లు తెలుస్తోంది. నావల్నీ పార్థీవదేహం ఎక్కడ ఉందన్న దానిపై మాత్రం రష్యా అధికారులు ప్రకటన ఏమీ చేయలేదు. ఆ ప్రయత్నాలను కూడా రష్యా అధికారులు కొట్టిపారేశారు. నావల్నీ మృతదేహాన్ని దాచిపెట్టారని ఆయన భార్య ఆరోపిస్తున్నారు. తన భర్తను అధ్యక్షుడు పుతిన్ హత్య చేశారని యులియా నవల్నయా తెలిపారు. ఫ్రీ రష్యా ఉద్యమంపై ఆమె ఓ వీడియోను రిలీజ్‌చేశారు. నరాలను దెబ్బతీసే నోవిచోక్ అనే విషపూరిత ఏజెంట్ ను తన భర్తపై ప్రయోగించారని, శరీరం నుంచి ఆ విషం వెళ్లే వరకు నావల్నీ పార్థీవదేహాన్ని అప్పగించబోరని యులియా ఆరోపించారు. సైబీరియన్ పీనల్ కాలనీలో ఉన్న నావాల్నీ, కొన్ని రోజుల నుంచి అస్వస్థత ఉన్నారు. అయితే ఆయన గత శుక్రవారం మరణించినట్లు అధికారులు చెప్పారు. జైలులో వాకింగ్‌కు వెళ్లిన నావల్నీ కింద కూలిపడ్డారు. ఆ తర్వాత ఆయన మళ్లీ లేవలేదట. నావల్నీ మరణవార్త విన్న తర్వాత .. ఆ జైలుకు ఆయన తల్లి, లాయర్ వెళ్లారు. కానీ ఇప్పటి వరకు నావల్నీ మృతదేహాన్ని చూపించేందుకు జైలు మార్చురీ అధికారులు నిరాకరించారు. నావల్నీ మృతి పట్ల ఇంకా దర్యాప్తు జరుగుతోందని, ఇప్పటి వరకు ఎటువంటి ఫలితాలు రాలేదని రష్యా అధికారులు చెప్పారు.

# చైనాలో విరుచుకుపడిన ఇసుక తుఫాన్

**చీకటి మయమైన రహదారులు**



చైనా: చైనా లోని షింజియాంగ్ రాష్ట్రంలో ఇసుక తుపాను విరుచుకుపడింది. కనీసం 100 మీటర్ల దూరంలోని వాహనాలు కూడా కనిపించనంత తీవ్రంగా ఇది నగరాలను కమ్మేసింది. ఆకాశం, వాతావరణం పూర్తిగా ఆరెంజ్ రంగులోకి మారిపోయాయి. దీంతో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు అధికారులు అత్యవసర చర్యలు చేపట్టారు. ఇప్పటికే బలమైన గాలులతో కూడిన ఇసుక తుపాను వస్తుందని చైనా వాతావరణ శాఖ అత్యంత తీవ్రమైన హెచ్చరికలు జారీ చేసింది. ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఉష్ణోగ్రతలు కూడా భారీగా పడిపోతాయని పేర్కొంది. షింజియాంగ్ ప్రావిన్స్‌లోని టుర్పాన్ నగరంలో ఈ ఇసుక తుపాన్ దెబ్బకు రహదారులపై చీకటి అలముకొంది. దీంతో వాహనాల రాకపో కలు నిలిచిపోయాయి. వేలమంది వీటిల్లో చిక్కుకుపోయారు. వీరిని పోలీసులు, ఫైర్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది సురక్షిత ప్రాంతాలకు తరలిం చారు. ఇక షింజియాంగ్ పొరుగున ఉన్న షాక్సీ ప్రావిన్స్‌లో చాలా నగరా లు దుమ్ముతో కమ్ముకుపోయాయి. గుంసు ప్రావిన్స్‌లోని జ్యూకాన్ నగ రం వద్ద జాతీయ రహదారిని మూసివేశారు. దాదాపు 40,000 మంది ప్రయాణికులు రోడ్డు పక్కనే ఉండిపోవాల్సి వచ్చింది. ఇసుక తుపానుకు పొగమంచు తోడు కావడంతో పరిస్థితి దారుణంగా మారిపోయింది. పలు చోట్ల ఉష్ణోగ్రత భారీగా పడిపోయింది. ఈ తుపాను దెబ్బకు వాతావరణంలో వ్యాపించిన దుమ్ము కారణంగా చాలా మంది ప్రజలకు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చన్న భయాలు నెలకొన్నాయి.

# ఆమెతో సన్నిహితంగా పుతిన్

### - కోడై కూస్తున్న సోషల్ మీడియా



మాస్కో: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తన కంటే వయసులో చాలా చిన్నదైన ఓ మహిళతో సన్నిహితంగా ఉన్నారంటూ ప్రచారం జరుగుతోంది. 39 ఏళ్ల ఎకాథరీనా మిజులినాతో ఆయన కొంతకాలంగా ప్రేమాయణం సాగిస్తున్నట్లు రష్యాలోని సోషల్ మీడియా కోడై కూస్తోంది. పుతిన్‌కు అనుకూల వ్యక్తిగా పేరున్న మాజీ సెనెటర్ ఎలెనా మిజులినా కుమార్తెనే ఎకాథరీనా. ఈమె ప్రస్తుతం క్రెమ్లిన్‌కు మద్దతుగా ఉండే సేఫ్ ఇంటర్నెట్ లీగ్‌కు హెడ్‌గా వ్యవహరిస్తున్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో రష్యాతో పాటు పుతిన్‌పై వచ్చే విమర్శలను తొలగించడమే ఈ సంస్థ ముఖ్యమైన పని. అచ్చం బార్బీ బొమ్మలా కనిపించే ఈమెతో పుతిన్ ఈ మధ్యకాలంలో సన్నిహితంగా ఉంటున్నారంటూ వార్తలు వస్తున్నాయి. 71 ఏళ్ల పుతిన్ కంటే ఎకాథరీనా 32 ఏళ్లు చిన్నది. 2011లో ఆమె ఈ లీగ్‌లో చేరారు. అంతకుముందు చైనాను సందర్శించే రష్యన్ ప్రతినిధులకు అనువాదకురాలిగా పనిచేశారు. ఈమెతో పుతిన్ ప్రేమాయణం నిజమేనంటూ ఉక్రెయిన్ మీడియా కథనాలు ప్రచురిస్తోంది. అటు టెలిగ్రామ్ ఛానళ్లలోనూ జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే, ఇప్పటివరకు వీరి బంధం గురించి ఎలాంటి కచ్చితమైన సమాచారం లేదు. కాగా... 30 ఏళ్ల వైవాహిక బంధానికి స్వస్తి పలుకుతూ 2014లో పుతిన్ తన భార్య లియుడ్మిలాకు విడాకులు ఇచ్చారు. ఆ తరువాత జిమ్నాస్ట్, ఒలిపింక్స్ గోల్డ్ మెడలిస్ట్ అయిన అలీనా కబయేవాతో ఆయన ప్రేమలో ఉన్నారని, వీరికి ముగ్గురు సంతానం కూడా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఆమె కోసం ఎంతో డబ్బు ఖర్చు చేశారని... ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో ప్రియురాలితో సహా తన సంతానాన్ని స్విట్జర్లాండ్‌లో ఓ లగ్జరీ విల్లాలో సెక్యూరిటీ మధ్య ఉంచినట్లు కథనాలు వెలువడ్డాయి.

# అమెరికా ఎన్నికల్లో మరో 'రామస్వామి'



అమెరికాలో జరుగనున్న ఎన్నికల్లో మరో 'రామస్వామి' అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. భారత సంతతికి చెందిన అశ్విన్ రామస్వామి (24) జార్జియా సెనేట్ స్థానానికి పోటీ చేస్తున్నారు. తద్వారా ఆ స్థానానికి పోటీ చేస్తున్న తొలి జనరేషన్-జడ్ (1997–2012 మధ్య జన్మించినవారు) ఇండో-అమెరికన్‌గా నిలిచారు. అశ్విన్ రామస్వామి తల్లిదండ్రులు 1990లో తమిళనాడు నుంచి అమెరికాకు వలస వెళ్లారు. జార్జియా రాష్ట్రానికి సేవ చేయాలన్న ఉద్దేశంతో అధికార డెమోక్రటిక్ పార్టీ తరఫున ఆ రాష్ట్రంలోని డిస్ట్రిక్ట్ 48 స్టేట్ సెనేట్ కోసం పోటీ చేస్తున్నట్లు అశ్విన్ రామస్వామి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.

# ఇంగ్లండ్ పాఠశాలల్లో మొబైల్ నిషేధం



విద్యార్థుల ప్రవర్తన, శ్రద్ధను మెరుగుపరిచేందుకు పాఠశాలల్లో మొబైల్ ఫోన్ల వినియోగాన్ని నిషేధించాలని యూకే ప్రభుత్వం నిర్ణయించింది. క్లాస్ రూములలో అంతరాయాలను తగ్గించడంతోపాటు విద్యార్థుల ప్రవర్తనను మెరుగుపరిచే ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పాఠశాలలు పిల్లలు నేర్చుకునే ప్రదేశాలని, మొబైల్ ఫోన్లు తరగతి గదిలో అవాంఛనీయమైన పరధ్యానాన్ని కలిగిస్తాయని బ్రిటన్ విద్యాశాఖ మంత్రి గిలియన్ కీగన్ పేర్కొన్నారు. బ్రేక్, లంచ్ సమయంలో కూడా మొబైల్ ఫోన్ల వినియోగాన్ని నిషేధిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన విద్యార్థులు నిర్బంధం ఎదుర్కోవాల్సి వస్తుంది.

# రష్యా నుండి పారిపోయిన పైలట్ హత్య



కీవ్: రష్యా నుంచి హెలికాప్టర్‌తో సహా ఉక్రెయిన్‌కు పారిపోయిన ఓ పైలట్ స్పెయిన్‌లో హత్యకు గురయ్యాడు. ఈ విషయాన్ని ఆ దేశ ప్రభుత్వరంగ మీడియా ఈఎఫ్‌ఈ వెల్లడించింది. అతడి మృతదేహాన్ని ఫిబ్రవరి 18న దక్షిణ స్పెయిన్‌లోని విల్లాజాయిసా వద్ద గుర్తించినట్లు పేర్కొంది. అది రష్యా పైలట్ మ్యాక్సిమ్ కుజ్‌మినోవ్‌దిగా ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి.

గతేడాది ఆగస్టులో అతడు ఎంఐ-8 హెలికాప్టర్‌తో సహా పారిపోయి కీవ్ పంచన చేరాడు. ఈ విషయం రష్యాకు అవమానకరంగా మారింది. ఆ తర్వాత ఉక్రెయిన్ పాస్‌పోర్టు లభించింది. దీంతో స్పెయిన్ వెళ్లి జీవిస్తున్నాడు. మ్యాక్సిమ్‌పై గత వారం కాల్పులు జరిగాయి. ఇద్దరు దుండగులు ఒక వాహనంలో వచ్చి దాడి చేశారు. పోలీసులు గాలింపు చేపట్టగా... దగ్ధమైన వాహనం దొరికింది. ఆ కాల్పుల్లో మరణించిన వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. మృతుడు నకిలీ గుర్తింపు పత్రాలతో దేశంలో నివసిస్తున్నట్లు వెల్లడించారు.

అతడు రష్యా పైలట్ మ్యాక్సిమ్ అని ఉక్రెయిన్ నిఘా సంస్థ జీయూఆర్ అధికారులు వెల్లడించారు. గతంలో కూడా దేశాన్ని మోసం చేసి ఇతర దేశాల్లో స్థిరపడిన రష్యా సైనిక గూఢచారులపై ప్రాణాంతక దాడులు జరిగాయి. 2018లో రష్యా గూఢ చారి సెర్గీ స్క్రిపాల్, అతడి కుమార్తె యూలియాపై నొవిచోక్ అనే విషపదార్థంతో దాడి జరిగింది. అతడు రష్యా నుంచి పారిపోయి యూకే లో ఉండగా ఈ హత్యాయత్నం చోటు చేసుకొంది. రష్యా అధ్య క్షుడు పుతిన్‌ను విమర్శించిన మాజీ సైనికాధికారి అలెగ్జాండర్ లుత్వింకో పై కూడా పొలోనియం అనే విషపదార్థంతో దాడి చేశారు. అతడు చాలా రోజులు ఆసుపత్రిలో చికిత్స పొంది చివరికి ప్రాణాలు విడిచాడు.


50 రోజుల్లో మేం వస్తున్నాం
జగన్ తిన్నదంతా కక్కిస్తాం
నారా లోకేష్
శంఖారావం
కదలిరండి.. తెలుగుదేశం కార్యకర్తలారా